23-8Pg1exHMNWJQE:23-8Pg1exHMNWJQE.qxd 22/Aug/26 11:55 PM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital


మరో రెండు వారాల్లో జిన్‌పింగ్ అమెరికా పర్యటన

అన్ని ఎయిర్‌పోర్టుల్లో ఇ-బోర్డింగ్ పాస్


Published from Guntur, Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-8-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 204 పేజీలు: 12 వెల: 8.00


# 10 వేల పోస్టులకు గ్రీన్ సిగ్నల్





## నిరుద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు

### గ్రూప్-1లో 149, గ్రూప్-2లో 673 ఉద్యోగుల భర్తీ

### డిఎస్సీ ద్వారా 2991 ఉపాధ్యాయ నియామకాలు

### సెప్టెంబరు, అక్టోబరులో నోటిఫికేషన్లు: జాబ్ కేలండర్ విడుదల

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. 10,060 పోస్టుల వివరాలతోకూడిన జాబ్ కేలెండర్ 2026ను విడుదల చేసింది. నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఈ నోటిఫికేషన్లు రానున్నాయి. గ్రూప్1లో 149 పోస్టులు, గ్రూప్2లో 673 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. అలాగే పోలీసు, ఫైర్, జైళ్లు, అటవీ, పశు సంవర్ధకశాఖ, ఎక్సైజ్, ఇంజినీరింగ్, విద్యుత్ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. డిఎస్సీ ద్వారా 2,991 ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో చూడాలని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఆర్థికశాఖ అధికారులు జీవో విడుదల చేశారు. శాసనసభలో ప్రకటించినట్లుగానే జాబ్ క్యాలెండర్2026 విడుదలకు అనువుగా ఆర్థికశాఖ 10,060 పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. విద్య, వైద్యం, శాంతి భద్రతల విభాగాలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చింది. జాబ్ క్యాలెండర్ 2026 విడుదలకు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ జీవో నంబర్ 81 జారీ చేశారు. ఎపిపిఎస్సి, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, డిఎస్సీ ద్వారా ఈ పోస్టులు భర్తీ చేసేందుకు ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. నాలుగు దశల్లో ఈ నియామకాలు జరగనున్నాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మొదటి దశలో ఉన్నత విద్యాశాఖకు చెందిన 1,523 పోస్టులకు ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యాశాఖ ద్వారా మే 15నే నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ ప్రక్రియ ప్రారంభించారు. మిగిలిన మూడు దశల నోటిఫికేషన్ల కోసం ఆర్థిక శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రెండో దశ నోటిఫికేషన్ సెప్టెంబర్ 15 విడుదలకానుంది. ఈదశలో మొత్తం 3,231 పోస్టులకు నోటిఫికేషన్లు రానున్నాయి. ఇందులో 149 గ్రూప్1 పోస్టులు ఉన్నాయి. డిప్యూటీ కలెక్టర్లు 11, డిఎస్పీ సివిల్ 36, పంచాయతీ రాజ్ డిడిఒలు 35 పోస్టులతో పాటు మున్సిపల్ కమిషనర్, కమర్షియల్ >>2



శనివారం విజయవాడలో వెలిగొండ ప్రాజెక్టునిర్వాసితులకు చెక్కును అందజేసిన సిఎం చంద్రబాబు

# వారంలో వెలిగొండ సాకారం

### 31న ప్రాజెక్టు మొదటిదశ ప్రారంభించి నీరు విడుదల చేస్తా: సిఎం చంద్రబాబు

### నిర్వాసితులకు 3వ విడతలో రూ. 250 కోట్లు చెల్లింపు

**విజయవాడ.ఆగస్టు 22:, ప్రభాతవార్తప్రతినిధి:** మూడు దశాబ్దాల వెలిగొండ కల సాకారమయ్యిందని సిఎం చంద్రబాబు అన్నారు.ఈ వెలగొండ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేసానని,తానే ప్రారంభిస్తున్నానని సిఎం స్పష్టం చేసారు. మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల 30 యేళ్ల ఆకాంక్షలు నెరవేరేలా వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశను ప్రారంభించి నీళ్ల విడుదలచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. క్యాంపు కార్యాలయంలో శనివారం వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం చెక్కును సిఎం చంద్రబాబు అందించారు. దీంతో ఇప్పటి వరకూ 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. మొదటి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. శుక్రవారం మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు పరిహారాన్ని సిఎం చేతుల మీదుగా అందించారు. 48 రోజుల్లోనే నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.768 కోట్లను చెల్లించింది. నిర్వాసితులకు మరో రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశద్వారా మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లా >>2



శనివారం గుంటూరులో నిరసన చేస్తున్న వైద్యులు

## జూడాల సమ్మె ఉధృతం

### గుంటూరులో కొనసాగిన నిరసనలు

**గుంటూరు మెడికల్ , ఆగస్టు 22, ప్రభాత వార్త:** జూనియర్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మె 13వ రోజుకు, మూడో దశ ఆందోళన ఆరో రోజుకు చేరుకుంది. గుంటూరు వైద్య కళాశాలకు చెందిన రెసిడెంట్ వైద్యులు, ఇంటర్న్‌లుగుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలోని సూపరింటెండెంట్ >>2

# టైమ్, డేట్ ఫిక్స్‌చెయ్.. వస్తా

### డిఎస్సీపై జగన్‌కు ఐదోసారి సవాల్ విసిరిన మంత్రి లోకేష్

### కార్యకర్తల సంక్షేమానికి రూ. 160 కోట్లు ఖర్చు చేసామన్న మంత్రి

**విజయనగరం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం కల్పించే బాధ్యత తనదేనని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. కార్యకర్తలు తనను వెతుక్కుంటూ రావాల్సిన అవసరం లేదని, కష్టపడే కార్యకర్తలను తానే వెతుక్కుంటూ వస్తానని స్పష్టం చేశారు. విజయనగరం నియోజకవర్గంలో పర్యటించిన నారా లోకేష్ కార్యకర్తల >>2




శనివారం విజయనగరంలో కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేష్

## విశాఖ వేదికగా బ్రిక్స్ కొత్త క్రీడా బంధం ఆవిష్కరిద్దాం 2లో

### బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్వర్క్ ఏర్పాటుకు పిలుపు

బ్రిక్స్ దేశాల యువజన, క్రీడల మంత్రుల సాంస్కృతిక కార్యక్రమంలో సిఎం చంద్రబాబు




23-8pg2exHMNWJQE:23-8pg2exHMNWJQE.qxd 22/Aug/26 11:44 PM Page 1






శనివారం విశాఖలో బ్రిక్స్ దేశాల యువజన, క్రీడా మంత్రుల సమావేశంలో సిఎం చంద్రబాబు

# విశాఖ వేదికగా బ్రిక్స్ కొత్త క్రీడా బంధం ఆవిష్కరిద్దాం

**విశాఖపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త:** భాష, సంస్కృతి, భౌగోళికంగా విభిన్నమైన బ్రిక్స్ దేశాలను క్రీడలు, యువత ఒక్కటిగా కలుపుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బ్రిక్స్ దేశాల యువజన, క్రీడా మంత్రుల సమావేశాలకు విశాఖ వేదిక కావడం గర్వకారణమని సిఎం వ్యాఖ్యానించారు. క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాదని. అవి సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల జీవన విధానానికి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాల మధ్య క్రీడా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు విశాఖ కేంద్రంగా 'బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. బ్రిక్స్ యువజన, క్రీడామంత్రుల సమావేశాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం, అధికారిక విందు కార్యక్రమంలో సిఎం చంద్రబాబు మాట్లాడారు. విశాఖపట్నంనగరానికి సిటీ ఆఫ్ డెస్టినీగా పేరుందని.. భారత తూర్పు తీరానికి ఈ నగరం ఆభరణమని సిఎం అభివర్ణించారు. ఉద్యోగాలు, ప్రతిభకు సంబంధించి వరుసగా రెండో యేడాది విశాఖ దేశంలోనే నంబర్‌వన్ సిటీ ఆన్ ద రైజ్‌గా గుర్తింపు పొందిందని, మహిళలకు అత్యంత సురక్షితమైన నగరాల్లోనూ విశాఖకు స్థానం దక్కిందని తెలిపారు. వ్యూహాత్మక మారిటైమ్ గేట్‌వేగా, టెక్నాలజీఇన్నోవేషన్ హబ్‌గా ఎదుగుతోందని చెప్పారు. సుదీర్ఘ తీరప్రాంతం, నైపుణ్యం కలిగిన యువత, ఆతిథ్యంఇచ్చే ప్రజలతో విశాఖ నూతన భారతదేశ స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. వాటర్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ టూరిజానికి విశాఖలో అపార అవకాశాలున్నాయని పేర్కొన్నారు. క్రీడలతో ఆరోగ్యం, ఉపాధి, ఆర్థిక ప్రగతిసాంకేతికత ఆధారిత జీవన విధానంలో యువతలో ఒత్తిడి పెరుగుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ఒత్తిడిని అధిగమించి మానసిక దృఢత్వాన్ని పెంచుకోవడానికి క్రీడలు, యోగా, ధ్యానం దోహదపడతాయని చెప్పారు.ఆరోగ్యవంతమైన పౌరులతో ఆరోగ్యకరమైన సమాజం, ఓ బలమైన ఉత్పాదకశక్తి కలిగిన దేశం నిర్మితం అవుతుందన్నారు. క్రీడల ద్వారా అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లు, ఫిజియోథెరపిస్టులు, ఈవెంట్ మేనేజర్లు, పారిశ్రామికవేత్తలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. అపెక్స్ 2036 ద్వారా గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకూ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వ్యవస్థను రూపొందిస్తున్నట్టు తెలిపారు. ప్రతిభను గుర్తించి శాస్త్రీయ శిక్షణ ద్వారా 2036 ఒలింపిక్స్‌తో పాటు ఇతర అంతర్జాతీయ క్రీడా పోటీలకు సిద్ధం చేస్తామని అన్నారు. 28 జిల్లాల్లో 56 రెసిడెన్షియల్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ స్కూళ్లను ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయి అకాడెమీలు, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ లతో వాటిని అనుసంధానిస్తామన్నారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ.. నెల్లూరులో క్రీడా తయారీ హబ్‌అమరావతి స్పోర్ట్స్ సిటీని కేంద్రంగా పూర్తి స్థాయి స్పోర్ట్స్ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సిఎం వివరించారు. నెల్లూరులో క్రీడా ఉపకరణాల తయారీ, అపారెల్ టెక్నాలజీ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. విశాఖను అంతర్జాతీయ వాటర్ స్పోర్ట్స్ కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎపిలో శిక్షణ, ఆవిష్కరణ, తయారీ అనే విధా నంలో ఓ సమగ్ర ఎకో సిస్టమ్‌ను రూపొందిస్తామన్నారు. బ్రిక్స్ దేశాల్లో ఉన్న ప్రపంచ స్థాయి నైపుణ్యాన్ని కలసి నేర్చుకోడానికి సహకరించడానికి దీర్ఘ కాలిక భాగస్వామ్యాలకు ఏపీ సిద్ధంగా ఉందని వివరించారు. విశాఖ కేంద్రంగా బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ ద్వారా అథ్లెట్లు, కోచ్‌లు, విశ్వవిద్యా లయాలు, స్పోర్ట్స్ నిపుణులు, స్టార్టప్‌లు, పారిశ్రామిక వేత్తలను అనుసంధానించాలని అన్నారు. క్రీడా ఉపకరణాల తయారీ, హై పెర్ ఫార్మెన్స్ ట్రైనింగ్, వాటర్ స్పోర్ట్స్, అంతర్జాతీయ ఈవెంట్లు, స్పోర్ట్స్ టూరిజంలో భాగస్వామ్యాలకు ముందుకు రావాలని బ్రిక్స్ దేశాలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. భవిష్యత్ ఛాంపియన్లను తయారు చేయటమే లక్ష్యంగా బ్రిక్స్ సహకారం ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రి మన్సుక్ మాండవియా, సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే రాష్ట్ర మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, రాంప్రసాద్ రెడ్డి గాలా డిన్నర్ లో భాగస్వామ్యమయ్యారు.

# 10 వేల పోస్టులకు గ్రీన్ సిగ్నల్

>> టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు ఇందులో ఉన్నాయి. ఇక ఇదే దశలో పోలీస్, ఫైర్, జైళ్ల శాఖలో భారీగా కొలువులు భర్తీ చేయనున్నారు. 542 సివిల్ కానిస్టేబుల్స్, 205 ఏఆర్ కానిస్టేబుల్స్, 182 సివిల్ ఎస్సై, 116 ఏఆర్ ఎస్సై పోస్టులు నోటిఫై కానున్నాయి. ఫైర్ మెన్, జైలు వార్డర్ పోస్టులు, 164 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఈ ఫేజ్ లోనే భర్తీ కానున్నాయి.

మూడో దశ అక్టోబర్ 15న నోటిఫికేషన్ రానుంది. ఈ దశలో మొత్తం 2,311 పోస్టులను భర్తీ చేస్తారు. ప్రధానంగా గ్రూప్2 అభ్యర్థులకు ఇది కీలకమైన దశ. 673 గ్రూప్2 పోస్టుల్లో రెండు వందలు డిప్యూటీ తహసీల్దార్, 176 డిప్యూటీ ఎంపీడీవో, 40 జిఎస్టీ ఆఫీసర్ (ఎసిటిఒ) పోస్టులు ఉన్నాయి.ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్లు 25, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు 400 పోస్టులు భర్తీ చేయనున్నారు. అలాగే ఇంజనీరింగ్, విద్యుత్ శాఖల్లో ఎఇఇ పోస్టుల భర్తీ కూడా ఇదే దశలో ఉండబోతోంది. ఇరిగేషన్‌లో 224, పంచాయతీరాజ్‌లో 173, రోడ్లుభవనాల శాఖలో 79 ఎఇఇ పోస్టులతో పాటు ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలో ఏకంగా 629 ఎఇఇ పోస్టుల భర్తీకి అక్టోబర్ 15న ప్రకటన వెలువడనుంది. నాలుగో దశ అక్టోబర్ 15న నోటిఫికేషన్ రానుంది. ఈ దశ పూర్తిగా ఉపాధ్యాయ కొలువులకు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా డిఎస్సీ ద్వారా 2,995 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీ తదితర ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. సబ్జెక్టుల వారీగా ఖాళీల వివరాలను జిల్లాల వారీగా డిఎస్సీలు త్వరలోనే ప్రకటించనున్నాయి. ప్రెసిడెన్షియల్ ఆర్డర్2025, రిజర్వేషన్లు, రోస్టర్ విధానాలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఈ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆయా శాఖలన్నీ రిక్రూటింగ్ ఏజెన్సీలకు వెంటనే ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లను పంపాలని జీవోలో పేర్కొంది. ప్రణాళికాబద్ధంగా నోటిఫికేషన్ల తేదీలను ముందుగానే ప్రకటించడంతో సన్నద్ధతకు అభ్యర్థులకు సమయం ఉంది.

ఎపిపిఎస్సి, డిఎస్సీ వంటి ఏజెన్సీలు ఈ ప్రభుత్వ కొలువుల కోసం నియామక పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. ఈ పరీక్షలన్నింటిని ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా కంప్యూటర్ ఆధారితంగానే నిర్వహించాలన్నది ప్రభుత్వ యోచన. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎటువంటి వివక్ష లేకుండా ఈ ఎంపిక ప్రక్రియలో సమాన అవకాశాలు ఇవ్వాలన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పూర్తి వివరాలు సంబందిత వెబ్‌సైట్‌లో చూడాలని ప్రభుత్వం తెలిపింది.

# జూడాల సమ్మె ఉధృతం

>> కార్యాలయం సమీపంలో శాంతియుత నిరసన కొనసాగించారు.ఉదయం స్వచ్ఛంద రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ వైద్య సేవల రిజిస్ట్రార్ సంఘం, వైద్య పరిశోధన మరియు పరిశ్రమల సంఘం ప్రతినిధులు నిరసన ప్రదేశాన్ని సందర్శించి రెసిడెంట్ వైద్యులు, ఇంటర్న్‌లకు సంఘీభావం తెలిపారు. అలాగే ప్రజలు, ఆందోళనలో పాల్గొంటున్న వారితో 'ఈ సమ్మె గురించి ఒక్క మాటలో ఏమి చెప్పాలనుకుంటున్నారు?' వంటి ప్రశ్నల ద్వారా పరస్పర చర్చలు నిర్వహించారు. సమ్మెపై ప్రజల అవగాహన, స్పందనను తెలుసుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల సంఘం ప్రతినిధులు కూడా నిరసన ప్రదేశాన్ని సందర్శించి జూనియర్ వైద్యుల న్యాయబద్ధమైన డిమాండ్లకు మద్దతు ప్రకటించారు. అనంతరం జూనియర్ వైద్యులు నినాదాలు చేస్తూ, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు ఐక్యంగా, శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో అర్థవంతమైన చర్చలు జరిపి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని వారు కోరారు.

## 1,800 కి.మీ. ఎల్పీజీ పైప్‌లైన్లకు

# పిఎన్‌జిఆర్‌బి అనుమతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** దేశ ఇంధన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ఎల్పీజీ సరఫరా వ్యవస్థను పటిష్టం చేసేందుకు సుమారు 1,800 కిలోమీటర్ల ఎల్పీజీ పైప్‌లైన్‌ల అభివృద్ధికి పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టుల కోసం దాదాపు రూ.7,000 కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అంచనా. తెలంగాణ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల్లో ఈ పైప్‌లైన్లను నిర్మించనున్నారు. దేశ ఎల్పీజీ రవాణా నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, దీర్ఘకాలిక ఇంధన భద్రతను పెంచడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యాలు. భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో గణనీయమైన భాగాన్ని సముద్రతీర ప్రాంతాల్లో దిగుమతుల ద్వారా సమకూర్చుకుంటోంది. అక్కడి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎల్పీజీని రవాణా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న పైప్‌లైన్లు అంతర్గత మార్కెట్లకు ఎల్పీజీని మరింత సమర్థవంతంగా, విశ్వసనీయంగా తరలించేందుకు దోహదపడతాయి. మూడు కీలక పైప్‌లైన్లు పిఎన్‌జిఆర్‌బి అనుమతించిన ప్రాజెక్టుల్లో తెలంగాణలోని చెర్లపల్లి–మహారాష్ట్రలోని నాగ్‌పూర్ మధ్య 556 కి.మీ. పైప్‌లైన్, ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ–ఉత్తరాఖండ్‌లోని సితార్గంజ్ మధ్య 611 కి.మీ. పైప్‌లైన్, మహారాష్ట్రలోని శిక్రాపూర్‌నుంచి గోవా, కర్ణాటకలోని హుబ్బళ్లి వరకు 633కి.మీ. పైప్‌లైన్ ఉన్నాయి.ఈ ప్రాజెక్టులను గెయిల్ అభివృద్ధి చేయనుంది. ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత దేశంలో పిఎన్‌జిఆర్‌బి అనుమతించిన కామన్ క్యారియర్ ఎల్పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ ప్రస్తుతం ఉన్న సుమారు 7,700 కి.మీ. నుంచి 9,500 కి.మీ.కు విస్తరించనుంది.



శనివారం కొచ్చి విమానాశ్రయంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# కేరళం చేరుకున్న పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న కుడి భుజానికి తదుపరి చికిత్స నిమిత్తం కేరళం రాష్ట్రానికి చేరుకున్నారు. కొచ్చి విమానాశ్రయంలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. శనివారం సాయంత్రం కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్న పవన్ కల్యాణ్ అక్కడి నుంచి నేరుగా చికిత్స అందించనున్న ఆయుర్వేద వైద్యశాలకు కోసం త్రిస్సూర్ బయలుదేరి వెళ్లారు. అక్కడి సమీపంలోని ఓ ఆయుర్వేద వైద్యశాలలో ప్రత్యేక థెరపీ ద్వారా ఆయన చికిత్స చేయించుకోనున్నారు. పవన్ కల్యాణ్ 20 రోజుల పాటు చికిత్స తీసుకుంటునే ఇక్కడి పరిపాలనా వ్యవహారాలు పర్యవేక్షిస్తారు.

## విజయవాడ సహా 4 నగరాలు

# 59 పట్టణాల అభివృద్ధి

### రూ. 5,490 కోట్ల అంచనాతో ఫండ్‌కోసం కేంద్రానికి ప్రతిపాదన

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పట్టణాలు,నగరాల అభివృద్ధికి ప్రభుత్వం కీలక ప్రణాళికను రూపొందించింది.ఇందుకోసం అవసరమైన నిధుల కేటాయింపు కోసం కేంద్రానికి ప్రతిపాదనలను పంపించింది.పట్టణాల అభివృద్ధికి కేంద్రం ప్రకటించిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూడీఎఫ్) రెండో విడత కింద ఏకంగా రూ.5,940 కోట్ల విలువైన ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. నాలుగు ప్రధాన నగరాలతో పాటు 59 పురపాలక సంఘాల్లో మంచినీరు, డ్రైనేజీ, మురుగునీటి వ్యవస్థలు, పార్కింగ్ తదితర మౌలిక వసతులను మెరుగుపరిచేలా ప్రాజెక్టులు రూపొందించారు. రెండో విడతలో భాగంగా రూ.5,940 కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టుల ప్రతిపాదనలను కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖకు పంపింది. ఇప్పటికే దిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. డీపీఆర్‌లు సిద్ధం చేసిన తర్వాత మరోసారి కేంద్రంతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ పథకం కింద ప్రాజెక్టు అంచనా వ్యయంలో 25 శాతం నిధులను కేంద్రం గ్రాంట్‌గా అందించనుంది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక సంస్థలు సమకూర్చాల్సి ఉంటుంది. రెండో విడతలో విజయవాడకు భారీగా నిధులు ప్రతిపాదించారు. కీలక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రూ.600 కోట్లు, మంచి నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసేందుకు స్కాడా విధానం అమలుకు మరో రూ.300 కోట్లు ప్రతిపాదించారు. నెల్లూరులో మురుగునీటిని శుద్ధి చేసి పరిశ్రమలకు వినియోగించేలా రూ.120 కోట్ల ప్రాజెక్టును ప్రతిపాదించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువల నిర్మాణానికి రెండు దశల్లో 130 కోట్ల పనులు చేపట్టాలని నిర్ణయించారు. రాజమహేంద్రవరానికి కూడా పలు కీలక ప్రాజెక్టులు ప్రతిపాదించారు. 20 కోట్లతో పీపీపీ విధానంలో మల్టీలెవెల్ కారు పార్కింగ్, 120 కోట్లతో గోదావరి రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేయనున్నారు. మరో 100 కోట్లతో పీపీపీ విధానంలో కమర్షియల్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.గుంటూరులో 300 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ అభివృద్ధికి 100 కోట్లు, తాగునీటి సరఫరా విభాగంలో స్కాడా వ్యవస్థ ఏర్పాటుకు మరో 100 కోట్లు ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా నిధులను సమకూర్చడం కీలకంగా మారింది. ఇందుకోసం హడ్కో నుంచి రుణం తీసుకునే ప్రతిపాదనలను ప్రభుత్వం సిద్ధం చేసింది. నగరపాలక సంస్థల పరిధిలో మున్సిపల్ బాండ్ల ద్వారా నిధులు సమీకరించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది. విజయవాడ, నెల్లూరు, గుంటూరు, రాజమహేంద్రవరంతోపాటు మరో 59 పురపాలక సంఘాల్లో రెండో విడతలో ప్రతిపాదించిన ప్రాజెక్టులకు సమకూర్చాల్సిన వాటా నిధుల కోసం ప్రభుత్వం హడ్కో నుంచి రుణం తీసుకోనుంది. నగరపాలక సంస్థల్లో మున్సిపల్ బాండ్ల ద్వారా నిధులు సమీకరించే అవకాశం ఉంది. హడ్కో రుణం ప్రతిపాదనలు ఆర్థికశాఖ పరిశీలనలో ఉన్నాయి. అనుమతి రాగానే ప్రక్రియ మొదలు కానుంది. దీంతో రాజధాని ప్రాంతంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ నగరం రూపు రేఖలు మారతాయి.గుంటూరు పరిస్దితి కుడా అంతే, నెల్లూరు,రాజమహేంద్రవరం అభివృద్ధి చెందనున్నాయి.

# టైమ్, డేట్ ఫిక్స్‌చెయ్.. వస్తా

>> సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, ప్రజలతో మమేకం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. డిఎస్సీ, ఎపిపిఎస్‌సి మధ్య తేడాకూడా తెలియని స్థితిలో జగన్ ఉన్నాడు. డిఎస్సీ నియామకాల విషయంలో కూటమి ప్రభుత్వం పారదర్శకంగా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. డిఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ కోర్టుకు వెళ్లి పిటిషన్లు వేశారు. కోర్టు కూడా ఎక్కడా కూటమి ప్రభుత్వాన్ని తప్పుబట్టలేదు. పారదర్శకంగా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు, ఒక్క డిఎస్సీ విడుదల చేయలేదు, వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ అంటే ఏంటో కూడా జగన్‌కు అర్థం కాలేదు. అసెంబ్లీలో గొడ్డలి పార్టీ చేసే ప్రతి దుష్ప్రచారానికి సమాధానం చెప్పాను. డిఎస్సీపై చర్చిద్దామని జగన్‌కు ఛాలెంజ్ చేశాను. అయినా జగన్ రాలేదు. ఈరోజు కూడా ఐదోసారి ఛాలెంజ్ చేస్తున్నా. టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్. డిఎస్సీపై చర్చకు రా..! తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదు. బయటి రా..! ఐదేళ్లు వేచి చూసి కష్టపడి టెట్, డిఎస్సీ రాసి ఎంపికైన ఉపాధ్యాయులను జగన్ అవమానిస్తున్నారు. జగన్ చెప్పిన అబద్ధాలను కార్యకర్తలు తిప్పికొట్టాలి" అని లోకేష్ పిలుపునిచ్చారు.

**ప్రజలతో మమేకమే కార్యకర్తల ప్రధాన బాధ్యత:**

"2019లో మంగళగిరిలో ఓటమిని సవాల్‌గాతీసుకుని ప్రజల్లో నిరంతరం ఉన్నాను. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం వల్ల నాకు, మంగళగిరి ప్రజలకు మధ్య బలమైన అనుబంధం ఏర్పడింది. 2024లో మంగళగిరి ప్రజలు నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం మాత్రమే కాకుండా, ప్రతి కార్యకర్త ప్రజలతో వ్యక్తిగతంగా మమేకం కావాలి. అప్పుడే పార్టీకి, ప్రజలకు మధ్య బలమైన అనుబంధం ఏర్పడుతుంది. సమస్యలపై పోరాడండి. పరిష్కారం అయ్యే వరకు వదలకండి. ప్రజలకు, మనకు మధ్య ఉన్న బంధాన్ని మరింత బలోపేతం చేయండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి :**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని పూర్తి చేసి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి. పంచాయతీ నుంచి ఢిల్లీ వరకు కూటమి ప్రభుత్వం ఉంటే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది. కూటమి పార్టీల మధ్య చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ సమన్వయంతో ముందుకు సాగాలి. కూటమి ఐక్యతను దెబ్బతీసేలా గొడ్డలి పార్టీ చేస్తున్న ప్రలోభాలకు ఎవ్వరూ లొంగవద్దు. రాబోయే ఎన్నికల్లో గత విజయాల కంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలి" అని కోరారు.

**ప్రజా శ్రేయస్సే అదితి గజపతి రాజు నిరంతర ఆలోచన :**

విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అసెంబ్లీలో అదితి ప్రతిరోజూ మూడు సార్లు నా వద్దకు వచ్చి నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి గురించే చెప్తుంటుంది. నాకు ఇదిచేయండని స్వార్థప్రయోజనాల కోసం ఎప్పుడూ ఎవర్నీఅడగలేదు. జిఎంఆర్- మాన్సాస్ ఎడ్యూసిటీ నిర్మాణానికి ఎదురైన అడ్డంకులను అధిగమిస్తూ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఆమె పట్టుదలతో పనిచేస్తున్నారు. మన పిల్లలకు ఏవియేషన్ విద్యను అందుబాటులోకి తీసుకు రావాలనే లక్ష్యంతో ఎడ్యూసిటీకి 150ఎకరాలభూమిని ఉచితంగా గజపతిరాజు కుటుంబం ఇవ్వడం గర్వకారణం" అని అన్నారు.

**అశోక్ గజపతి రాజు సేవలు స్ఫూర్తిదాయకం:**

పార్టీ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి అశోక్ గజపతి రాజు. ఆయన నానో కారులో తిరిగినా రాజసం మాత్రం రోల్స్ రాయిస్ లాగా ఉంటుంది. అశోక్ గజపతి రాజుని చాలా ఇబ్బందులు పెట్టారు. అర్ధరాత్రి అరెస్ట్ చేయాలని చూశారు. సింహాచలం ట్రస్ట్ నుండి తీసేయాలని చూశారు. రాముడి శిరస్సును తొలగించినప్పుడు చంద్రబాబు, అశోక్ గజపతి రాజు వస్తుంటే లారీ అడ్డంపెట్టి అడ్డుకోవాలని చూశారు. బాబుపైన, అశోక్ గజపతి రాజుపైన అక్రమ కేసులు పెట్టారు. ఎన్ని కేసులు పెడితే మన నాయకులకు అంత బలం. నాపైనే 24 కేసులు పెట్టారు. మర్డర్ కేసు మాత్రమే నాపై పెట్టలేదు. అది కూడా పెట్టివుంటే నాలో మరింత కసి పెరిగేది.. గొడ్డలి పార్టీకి 11 కూడా వచ్చేవి కాదు" అని పేర్కొన్నారు.

# వారంలో వెలిగొండ సాకారం

>> ల్లోని 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. వెలిగొండ నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆయా జిల్లాల ప్రజల 30 యేళ్ల కలను సుసాధ్యం చేసి చూపించాం. సిఎంగా 1995లో ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు రైతులు సాగు, తాగునీరు ఇవ్వాలని కోరారు. 1996లో నేనే ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేసి... 2026లో ప్రారంభిస్తున్నాను. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేసి ఇప్పుడు ప్రారంభించేలా రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేశాం. నాడు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించటం నా అదృష్టం. ఈ యేడాది ఎల్ నినో కారణంగా 50 శాతం లోటు వర్షపాతం ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లు రాలేదు. చాలా పొదుపుగా నీటిని వినియోగించుకోవాల్సి ఉంది. ఇబ్బందులు ఉన్నా ఎట్టి పరిస్థితుల్లోనూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు ఇవ్వాలని సంకల్పించుకున్నాం. 2021లోనే దీనిని పూర్తి చేసి నీరివ్వాల్సి ఉన్నా గత పాలకులు చేసిన డ్రామాలతో అది సాధ్యం కాలేదు. పోలవరం పూర్తి చేసి కృష్ణాడెల్టాకు, శ్రీశైలంలో నీరు పొదుపు చేసి ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వొచ్చు. గంగాగోదావరి కావేరి అనుసంధానించాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించాను. ఐదు నదులను అనుసంధానిస్తే నాలుగు రాష్ట్రాల్లో సమస్యలు తీరిపోతాయి. దేశానికే నీటి సమస్య పరిష్కారమై నీటి భద్రతవస్తుంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మేలు జరిగేలా ప్రయత్నం చేస్తున్నాం. ఈ నెల 31 తేదీన వెలిగొండ ద్వారా నీళ్లు విడుదల చేస్తాం. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి నీరు ఇస్తాం. సెప్టెంబరులోనే హార్టికల్చర్ హబ్‌కు ఫౌండేషన్ వేస్తాం. రామాయపట్నం పోర్టు ద్వారా రైతులు ఉద్యాన ఉత్పత్తుల్ని ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుంది. గత పాలకులు ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ లాంటి పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధితో పాటు ప్రాజెక్టులు కూడా పూర్తి చేయాల్సి ఉంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజల్ని కోరుతున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

**పునరావాస ప్యాకేజీ పై నిర్వాసితుల సంతృప్తి..**

గత ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని.. నాటి సిఎం ప్రకాశం జిల్లాకు వచ్చినప్పుడు పరిహారం అడుగుతామని నోటీసులు ఇచ్చి బయటకు రాకుండా చేశారని.. ప్రాజెక్టు కింద పొలాలను కోల్పోయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సంతోషం కలిగించిందని వెలిగొండ నిర్వాసిత రైతు కాశిరెడ్డి అన్నారు. చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయనే ఇప్పుడు ప్రారంభిస్తున్నారని.. తాము కలగా భావించిన ప్రాజెక్టు తమ కళ్ల ముందే సాకారమైందని..తమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు రావటం సంతోషంగా ఉందని నిర్వాసిత రైతు బోగెం శ్రీనివాసులు అన్నారు. తమకు పరిహారం పూర్తిగా అందించిందని.. కాలనీల్లో వసతుల కల్పన బాగుందని నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలవటం సంతృప్తిగా ఉందని మహిళా నిర్వాసితురాలు ఉషమ్మ తెలిపారు. ఈసమావేశంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి, వెలిగొండ నిర్వాసితులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

23-08-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మఖకార్తె
తి.ఏకాదశి తె.4.18
న.మూల సా.5.43
వ1. మ.3.55–సా.5.43
వ2. తె.3.24–ఉ.6.11
దు. సా.4.42–5.32
రాహు సా.4.30–సా.6.00
శుభ ఉ.8.00–ఉ.9.00

## వార్తాఫలం

**మేషం :** నూతన కార్యక్రమాలను అనుకున్న విధంగా ప్రారంభించగలుగుతారు. వివాహాది శుభ కార్యాలు ఫలిస్తాయి.

**వృషభం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా నూతనమైన ప్రణాళికలను అమలు పరచగలుగుతారు. సాంకేతిక విద్యావకాశాలు.

**మిథునం:** ఉపయుక్తమైన ప్రయాణాలు, చర్చలు ఫలవంతంగా సాగుతాయి. ఆరోగ్యం జాగ్రత్త. సోదరుల కలయిక.

**కర్కాటకం:** వివాహాది శుభకార్యాలు ప్రయత్నం మీద సానుకూల పడతాయి. ఉపయుక్తమైన ప్రయాణాలు. వస్తువు కొనుగోలు.

**సింహం:** ప్రజా సంబంధాలను విస్తృత పరచుకోవడానికి గాను చేసే ప్రయత్నాలు, ప్రకటనలు లాభిస్తాయి. ప్రముఖుల కలయిక.

**కన్య :** సకాలంలో సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకొని లాభపడతారు. చర్చలు ఫలవంతంగా సాగుతాయి. శుభవార్తలు.

**తుల :** మీ కృషికి తగిన ఫలితాలన్నీ అందుకోగలుగుతారు. కొత్త ఋణం తీసుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృశ్చికం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. శుభవార్తా శ్రవణం చేస్తారు. పెట్టుబడులకు అనుకూలం.

**ధనుస్సు :** ఒక మంచి పనికి గాను విరాళాలను సేకరిస్తారు. సంప్రదింపులు జరిపేటప్పుడు మెళకువలు పాటించండి.

**మకరం :** సంస్థను విస్తరింప చేయడానికి గాను మీరు చేసే యత్నాలు కలిసి వస్తాయి. శుభవార్తా శ్రవణం చేస్తారు.

**కుంభం :** అనేకాంశాలు అనుకూలంగానే ఉన్నాయి. బహుమతులను ఇవ్వడం లేక బహుమతులను అందుకోవడం జరుగుతుంది.

**మీనం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. కార్యాలయంలో ఉన్నతాధికారులతో జాగ్రత్తలు అవసరం. వాహన యోగం.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# యువత రాజకీయాల్లోకి రావాలి

### క్రీడల్లో మహిళలకు మరిన్ని అవకాశాలకే 'షీప్లే' విధానం

### ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్కూళ్లుగా తీర్చిదిద్దుతున్నాం

### భీమిలిలో ఆధునీకరించిన ఉన్నత పాఠశాలను ప్రారంభించిన మంత్రి లోకేష్, విద్యార్థులతో ముఖాముఖి

**విశాఖపట్నం: ఆగస్టు 22 ప్రభాతవార్త:** విశాఖ జిల్లా మధురవాడలోని చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలను 'ప్రాజెక్ట్ చంద్రా'లో భాగంగా దివీస్ ల్యాబ్స్ సహకారంతో ఆధునీకరించిన అనంతరం రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఆధునీకరించిన తరగతి గదులు, క్రీడా మైదానాలు, ఇతర మౌలిక వసతులను మంత్రి లోకేష్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మంత్రి లోకేష్ సరదాగా కాసేపు వాలీబాల్ ఆడారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాధారణ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు భిన్నంగా ఈసారి మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో నేరుగా ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సరదాగా, స్ఫూర్తిదాయకంగా సమాధానాలు ఇచ్చారు.

**విద్యార్థి ప్రశ్న:** ఇంతకుముందు మీరు చూసిన చంద్రంపాలెం పాఠశాలకు, ఇప్పుడు చూస్తున్న పాఠశాలకు ఉన్న తేడా ఏంటి?

**సమాధానం:** చంద్రంపాలెం పాఠశాలకు నేను గతంలో రెండుసార్లు వచ్చినప్పుడూ రెండుసార్లు వర్షం పడింది. గతంలో పాఠశాల పరిసరాలు బురదమయంగా ఉండేవి. ప్రస్తుతం పూర్తి స్థాయిలో ఆధునీకరించడంతో పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల ఇదే విధంగా అభివృద్ధి చెందాలన్నదే మా లక్ష్యం" అని అన్నారు.

**ప్రశ్న:** మీకు ఇష్టమైన ఆట ఏంటి? ఇప్పటికీ ఆడుతున్నారా?

**సమాధానం:** ప్రతి భారతీయుడిలాగే నాకు క్రికెట్ అంటే ఇష్టం. ప్రతి ఆదివారం నా కుమారుడు దేవాన్ష్‌తో కనీసం రెండు గంటలైనా క్రికెట్ ఆడతాను. అంతకుమించి ముఖ్యమంత్రి నాకు అవకాశం ఇవ్వడం లేదు" అని సరదాగా వ్యాఖ్యానించారు.

**ప్రశ్న:** క్రీడల్లో మహిళలకు అవకాశాలు తక్కువగా ఉన్నాయి కదా?

**సమాధానం:** ఇది వాస్తవమే. క్రీడల్లో మహిళలు రావడానికి అనేక అడ్డంకులు వస్తున్నాయి. తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడం, పాఠశాలల్లో సరైన క్రీడా వసతులు లేకపోవడం, ఇలా ఏదైనా కావొచ్చు. మహిళలు క్రీడా రంగంలో అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. అందుకే మహిళలను క్రీడల్లో మరింతగా ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా 'షీ ప్లే' విధానాన్ని తీసుకొస్తున్నాం. చంద్రంపాలెం పాఠశాలలోనే ఇద్దరు విద్యార్థినులు బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారు. ఇలానే రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థినులు క్రీడా రంగంలోకి రావాలి" అని ఆకాంక్షించారు.

**ప్రశ్న:** రాజకీయాల్లోకి రాకపోతే ఏ వృత్తిని ఎంచుకునేవారు?

**సమాధానం:** "2005లో చంద్రబాబు ఓడిపోయిన సమయంలో ఆయనతో కలిసి ఓ వివాహ కార్యక్రమానికి నేను వెళ్లాను. అక్కడ సుమారు 5 వేల మంది చంద్రబాబు రాగానే గౌరవంగా లేచి నిలబడటం చూశాను. ఒక వ్యక్తికి ప్రజలు ఇచ్చే గౌరవాన్ని అక్కడ ప్రత్యక్షంగా చూశాను. రాజకీయాల్లోకి రావాలని అప్పుడే నిర్ణయించుకున్నాను" అని తెలిపారు.

**సమాధానం:** అది సీక్రెట్ అని సరదాగా సమాధానమిచ్చిన మంత్రి. 'పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య సమయంలో ఏర్పడే స్నేహాలను జీవితంలో ఎప్పటికీ మర్చిపోకూడదు. తల్లిదండ్రుల తర్వాత స్నేహితులతోనే మన భావాలను ఎక్కువగా పంచుకుంటాం. జీవితంలో ఏ స్థాయికి వెళ్లినా మంచి స్నేహితులను మర్చిపోవద్దు. తల్లి, తండ్రి, గురువు తర్వాత స్నేహమే ముఖ్యం" అని అన్నారు.

విద్యార్థులను సరదాగా ప్రశ్నలు అడిగిన మంత్రి లోకేష్.. డాక్టర్, ఐఏఎస్, ఐపీఎస్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, సైంటిస్ట్, టీచర్, బిజినెస్‌మెన్ వంటి వృత్తుల్లోకి వెళ్లాలని ఎంతమంది కోరుకుంటున్నారో అడిగారు. అనంతరం రాజకీయాల్లోకి రావాలని ఎంతమంది కోరుకుంటున్నారని ప్రశ్నించారు. సమాజంలో తాము కోరుకునే మార్పు తీసుకురావాలంటే విద్యావంతులు, ఆలోచించే యువత పెద్దఎత్తున రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తని, కేవలం ఉద్యోగాల కోసం కాకుండా సమాజం, రాష్ట్రం, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.



# మా కుటుంబంతో సాన్నిహిత్యం విడదీయరానిది

## సోదరభావంతో శ్రీధర్ వర్మను ఆదరించాం

## తిరుమలలో నందమూరి రామకృష్ణ భావోద్వేగం

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** నందమూరి కుటంబంతో తిరుమల రామచంద్రరాజు కుటుంబానికి సాన్నిహిత్యం ఉందని, రక్తసంబంధంతో పుట్టక పోయినా తామంతా ఒకే కుటుంబమని నందమూరి రామకృష్ణ భావోద్వేగానికి గురయ్యారు. అనురాగం, ఆప్యాయత తన తండ్రి దివంగత ఎన్టీఆర్ నుండి ఇప్పటి శ్రీధర్‌వర్మ వరకు ఆ కుటుంబంతో సోదరభావంతో మెలగుతున్నామని తెలిపారు. శనివారం మా కుటుంబంలో ఒకడైన శ్రీధర్‌వర్మ ఎస్వీబిసి ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్టీ ఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, మోహనకృష్ణ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఉదయం ఆలయంలోపలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీధర్‌వర్మతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రామ చంద్రరాజుతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని తలచుకుని నం దమూరి రామకృష్ణ మనసులోని భావోద్వేగాన్ని వెలిబుచ్చారు. తిరుమల రామచంద్రరాజు కుటుంబంతో తమకున్న దశాబ్దాల నాటి అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. తాము జీవితాంతం తమ తండ్రి ఎన్టీఆర్ చూపిన బాటలోనే నడుస్తామని రామకృష్ణ పేర్కొన్నారు. అనంతరం నందమూరి కుటుంబ సభ్యులు శ్రీధర్‌వర్మను ఆత్మీయంగా అభినందించారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రి లోకేష్ అభినందనలు

**విజయవాడ, ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, చినమ ల్లుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కౌలూరి రాజేష్‌కి హృదయ పూర్వక అభినందనలను ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ "ఎక్స్" వేదికగా తెలిపారు. ఎఐసహాయంతో నీలివి లక్ష్యాలను సాధించడంతో పాటు, వాట్సాప్ ఆటోమేషన్ ద్వారా శిక్షణనిచ్చి వేలాది విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలలో సీట్లు సాధించేలా ప్రణాళిక బద్ధంగా పనిచేసిన మాస్టారు పాఠ్య పుస్తక రచయితగా విద్యా ప్రయాణంలో భాగమయ్యారు. ప్రభుత్వ పాఠశాల లోనే చదువుకుని, టీచరై జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక కావడం రాజేష్ అంకిత భావానికి నిదర్శనం. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లా గాంధారికి చెం దిన ప్రధానోపాధ్యాయురాలు బొంపెల్లి భవాని, అండమాన్ నికోబార్ దీవుల నుంచి జెల్లి ప్రకాష్ రావుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



# ఎఇఇ నియామక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా నేడినుండి 27వ తేదీ వరకు జరగనున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎఇఇ) నియామక పరీక్ష లకు సకల ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. పరీక్షలు పటిష్టంగా నిర్వహించనున్న నేపథ్యంలో తిరుపతిలోని చదలవాడ ఇంజినీరింగ్ కళాశాల, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను శనివారం సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, కంప్యూటర్ వ్యవస్థలు, విద్యుత్ సరఫరా, తాగునీరు, భద్రతా ఏర్పాట్లను సిఎండి పరిశీలించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ఎఇఇనియామక పరీక్షలను పారదర్శకంగా, సమర్థవం తంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలి పారు. ఎస్పీడీసీఎల్ పరిధిలోని 9 జిల్లాల్లో 34 పరీక్షా కేంద్రాల్లో ఎఇఇ నియామక పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, 36,670 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని ఐదు విద్యుత్ సంస్థల్లో మొత్తం కలిపి 629 ఎఇఇ పోస్టుల భర్తీ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో మొత్తం 94 పరీక్షా కేంద్రాల్లో సుమారు 1.05 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్/హెచ్ఆర్ డి సిహెచ్ రామచంద్ర రావు, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. చంద్రశేఖరరావు, తిరుపతిటౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. గంగాధర్ రెడ్డి, చదలవాడఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ రాయుడు, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాదముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షల మూల్యాంకనంపై జగన్ అసత్యాలు

## సిట్ నివేదిక, హైకోర్టు తీర్పును మాజీ సిఎం వక్రీకరించారు: ప్రభుత్వ వివరణ

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** డిజిటల్ మూల్యాంకనాన్ని హైకోర్టు తప్పుపట్టలేదన్న జగన్ వ్యాఖ్యలపైనా ఏపీ ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గ్రూప్1పరీక్షలపై సిట్ నివేదిక, హైకోర్టు తీర్పుపై అసత్యాలను జగన్ చెబుతు న్నారంటూ ఏపీ ప్రభుత్వం సమగ్ర సమాచార పత్రాన్ని విడుదల చేసింది. మాన్యువల్ మూల్యాంకనం సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే జరిగిందన్న జగన్ వాదనను ప్రభుత్వం ఖండించింది. మూల్యాంకనం ప్రారంభమైన 17 రోజుల తర్వాతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని సిట్ నివేదికలో పేర్కొందని తెలిపింది.మొబైల్ ఫోన్ల వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ చీఫ్ ఎగ్జామినర్లు, ఎగ్జామినర్లు ఫోన్లు ఉపయోగించిన ఆధారాలు సీసీటీవీ ఫుటేజీలో లభించా యని వెల్లడించింది. డిజిటల్ మూల్యాంకనాన్ని హైకోర్టు తప్పుపట్టలేదన్న జగన్ వ్యాఖ్యలపైనా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గ్రూప్1 మాన్యువల్ మూ ల్యాంకనం సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే జరిగిందన్న జగన్ వాదనను ప్రభు త్వం ఖండించింది. మూల్యాంకనం ప్రారంభమైన 17 రోజుల తర్వాతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని సిట్ నివేదికలో పేర్కొందని తెలిపింది. మొబైల్ ఫోన్ల వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ చీఫ్ ఎగ్జామినర్లు, ఎగ్జామినర్లు ఫోన్లు ఉపయోగించిన ఆధారాలు సీసీటీవీ ఫుటేజీలో లభించాయని వెల్ల డించింది. ఈ అంశాలను జగన్ కావాలనే ప్రస్తావించలేదని విమర్శించింది. 2021అక్టోబర్ 1నజస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు డిజిటల్ మూల్యాం కనాన్ని రద్దుచేసి, మూడు నెలల్లో మాన్యువల్ మూల్యాంకనం నిర్వహిం చాలని ఏపీపీఎస్సీని ఆదేశించారని తెలిపింది.అర్హత సాధించిన వారిని ఇంట ర్వ్యూలకు పిలిచి ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని కోర్టు సూచిం చిందని పేర్కొంది.భవిష్యత్తులో అన్ని అనుమతులు, చట్టబద్ధమైన విధానా లతో డిజిటల్ మూల్యాంకనం నిర్వహించుకోవచ్చన్న కోర్టు అభిప్రాయాన్ని మాత్రమే జగన్ ప్రస్తుత కేసుకు వర్తింపజేస్తూ వక్రీకరించారని వివరించింది.

# నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలు

## 31న సిఎం చంద్రబాబుచే వెలిగొండ ప్రారంభోత్సవం: మంత్రి నిమ్మల

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** వెలిగొండ ప్రాజెక్టును ఈనెల 31న రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించ నున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. ఈ ప్రాజెక్టు ఫేజ్ 1 ప్రారంభం ద్వారా 10.7 టిఎంసిల కృష్ణమ్మ జలాలను నల్లమల సాగర్ కు ప్రవహింపజేయబోతున్నామని ఆయన వివరించారు.వెలిగొండ నిర్వాసితులకు సం బంధించి మూడవ విడతగా శనివారం ఉదయం 250కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద రామానాయుడు మీడి యాతో మాట్లాడారు.ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు ఉద్దేశించిన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో ఈ జిల్లాల ప్రజల దశ, దిశ మారబోతోందని ఆయన అన్నారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వెలిగొండకు శ్రీకారం చుట్టారని, మళ్లీ ఆయనే, నేడు ముఖ్యమంత్రిగా వెలిగొండను ప్రారంభిం చబోతుండటం ఒక చరిత్రగా రామానాయుడు అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు వల్ల 4.47 లక్షల ఎకరాలకు సాగు, 23 లక్షల మందికి త్రాగు నీరందుతుందని ఆయన చెప్పారు.వెలిగొండ నిర్వాసితులకు మూడు దశల్లో కేవలం 40 రోజుల వ్యవధిలో 760 కోట్ల రూపాయలను అందజేయటం, నిర్వాసితుల పట్ల ముఖ్య మంత్రికి ఉన్న బాధ్యతకు, ఆదరాభిమానాలకు నిదర్శనం అన్నారు. వెలిగొండ కు భూములు ఇచ్చిన త్యాగాధనులకు పరిహారం ఇచ్చాకే, నీళ్ళు వదలాలని చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.2250 కోట్లు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ రెండేళ్లలో ఇచ్చిన సంగతి కూడా ఆయన తెలియజేశారు.నిర్వాసితులకు ప్రతీ పైసా చెల్లించేలా నేను బాధ్యత తీసుకుంటాను.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31న ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ టన్నెళ్ల నుంచి 10.5 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు విడుదల చేస్తారని చెప్పారు. వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతలో భాగంగా 2,027 కుటుంబాలకు రూ. 250 కోట్ల పరిహారాన్ని క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు అం దజేశారు. అనంతరం మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. వెలి గొండ అన్ని పనులు పూర్తి చేసి, నిర్వాసితులకు పరిహారం చెల్లించిన తర్వాతే ప్రాజెక్టును ప్రారం భిస్తామని స్పష్టంచేశారు. పూర్తికాని వెలిగొండను పూర్తయినట్లు జగన్ జాతికి అంకితం చేయడం ప్రపంచంలోనే ఎనిమిదో వింత అని విమర్శిం చారు. వెలిగొండ ప్రాజెక్ట్ అందుబాటులోకి రావడంతో పాటు దీనికోసం భూములిచ్చిన, ఆస్తులు కోల్పోయిన వారికి న్యాయం చెయ్య డానికి సమ ప్రాధాన్యం ఇచ్చాం. ఈ మేరకు సీఎం చంద్రబాబు సంకల్పించారు.మొత్తం మీద కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ళలోనే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వా సితులకు 3వేల కోట్లు పరిహారం అందజేశామ న్నారు. వెలిగొండ ప్రాజెక్టులో అర్హత ఉన్న ఆఖరి నిర్వాసితుడి వరకు న్యాయం చేస్తామని రామా నాయుడు హామీ ఇచ్చారు. కాగా నాడు గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో వెలిగొండ పనులు పూర్తవ్వకుండా, జగన్ జాతికి అంకితం చేసి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేశాడన్నారు. ఎల్ నినో వంటి క్లిష్ట సమయం లో నల్లమల సాగర్ కు 10.7 టీఎంసీ ల కృష్ణా జలాలను తీసుకొస్తున్నా మంటే చంద్రబాబు ముందుచూ పుకి, దార్శనికతకు నిదర్శనం అని అన్నారు. భవిష్యత్ లో వెలిగొండ నీళ్లతో ప్రకాశం జిల్లా సస్యశ్యామలం కాబోతోంది అన్నారు.ఈ కార్యక్ర మంలో మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇంఛార్జ్ ఎరిక్షన్ బాబు, వెలిగొండ ప్రాజె క్టు నిర్వాసితులు పాల్గొన్నారు.

# కేన్సర్ రోగుల కోసం బయోఫౌండ్రీ టాస్క్‌ఫోర్స్

## కీలక కార్యాచరణకు ఎపి ప్రభుత్వం నిర్ణయం

## బయాప్సీ నమూనాలను భద్రపరిచేందుకు రాష్ట్ర స్థాయిలో బయోబ్యాంక్ ఏర్పాటు



**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో క్యాన్సర్ వ్యాధి భయం కరంగా ప్రబలు తుంది. ఈ క్రమంలో క్యాన్సర్‌ను కట్టడి చేయడానికి ప్రభుత్వం కచ్చితమైన వైద్య విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. వ్యాధి సోకిన తర్వాత నయం చేయడం కంటే ముందే దాన్ని అంచనా వేయడంపై దృష్టి పెట్టింది. క్యాన్సరు రోగులకు కచ్చితమైన వైద్యం అందించేలా బయోఫౌండ్రీ టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్ ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్యాన్సర్‌ను కట్టడి చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. డిజిటల్ హిస్టో పాథాలజీ, ఎలక్ట్రానిక్ రికార్డులను అనుసంధానం చేయనుంది. బయాప్సీ నమూనాలను దీర్ఘకాలం పాటు సురక్షితంగా భద్రపరిచేందుకు రాష్ట్ర స్థాయిలో ఒక బయోబ్యాంక్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. పరిశోధనల కోసం సీఎస్ఐఆర్ ఐజీఐబీ, సీసీఎంబీ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నైపుణ్యాన్ని వినియోగించుకోనుంది. వాస్తవానికి జాతీయ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో క్యాన్సర్ వృద్ధి రేటు మూడింతలు ఎక్కువగా ఉండటం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్న పరిస్థితి. 2020-2025 మధ్య దేశవ్యాప్తంగా క్యాన్సర్ కొత్త కేసుల్లో జాతీయ సగటు పెరుగుదల 12.8 శాతంగా ఉంది. కానీ మన రాష్ట్రంలో ఇది ఏకంగా 39.5 శాతంగా నమోదు కావడం గమనార్హం. ప్రస్తుతం రాష్ట్రంలో 4.73 లక్షల మంది క్యాన్సర్ బారిన పడి చికిత్స పొందు తున్నారు. ప్రతి ఏడాదీ 76 వేలకు పైగా కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ మహమ్మారి కాటుకు ఏటా 40వేల మందికి పైగా బలవుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యం గా క్యాన్సర్ బాధితుల్లో 70శాతం మంది 40 నుంచి 69 ఏళ్ల మధ్య వయసున్న వారే కావడం భయాందోళనకు గురిచేస్తుంది.రాష్ట్రంలో గుర్తిం చిన మొత్తం క్యాన్సర్ కేసుల్లో 59 నుంచి 61 శాతం వరకు మహిళలే ఉన్నారు. వీరు ప్రధానంగా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్లతో బాధపడుతున్నారు. ఇక పురుషుల విషయానికి వస్తే వారు ఎక్కువగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ల బారిన పడుతున్నారు. పురుషుల్లో ఈ రకమైన క్యాన్సర్ల పెరుగుదల 1.7 రెట్లుగా ఉన్నట్లు రిపో ర్టులు చెబుతున్నాయి. కేన్సర్‌ను అరికట్టేందుకు తొలి దశలో భాగంగా నాలుగు నగరాల్లో సమగ్ర క్యాన్సర్ కేంద్రాలను (సీసీసీ) నెలకొల్పింది. గుంటూరు, విశాఖపట్నం, కర్నూలు, కడప జిల్లాల్లో ఇవి అందుబాటులోకి వచ్చాయి.అలాగే రాష్ట్రవ్యాప్తంగా 17ఆంకాలజీ యూనిట్లను ప్రారంభిం చింది. 23 జిల్లాల్లో డిస్ట్రిక్ట్ డేకేర్ కీమోథెరపీ కేంద్రాలను (డీసీసీసీ) ఏర్పాటు చేసి రోగులకు భరోసా కల్పిస్తోంది.క్యాన్సర్ వైద్యం అత్యంత ఖరీదైనది. సామాన్యులపై ఈ ఆర్థిక భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోంది. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా ఆంకాలజీ విభాగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. ఏటా రూ.746 కోట్లను క్యాన్సర్ చికిత్సల కోసమే వెచ్చిస్తోంది. మరోవైపు నివారణ చర్యల్లో భాగంగా బాలికలకు ప్రాధాన్యం ఇస్తోంది. భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా 3.45 లక్షల మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలను పంపిణీ చేసి, క్యాన్సర్ కట్టడికి చర్యలు చేపట్టింది.

# భవిష్యత్‌లో పరిశ్రమలకు కేరాఫ్ అనకాపల్లి

## వచ్చేనెల మెదటి వారంలో అనకాపల్లికి గోదావరి నీరు

## 29కోట్లతో ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులు: కోడూరు సభలో సి.ఎం చంద్రబాబు భరోసా

**అనకాపల్లి,ఆగస్టు22: ప్రభాత వార్త:** భవిష్యత్తులో పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్‌గా అనకాపల్లి జిల్లాను తీర్చిదిద్దుతామని, అన్ని కంపెనీ లకు కేం ద్రంగా నాలెడ్జి ఎకానమీగా మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రకటించారు. మాడుగుల అసెంబ్లీ పరిధిలోని అలమండ కోడూరుగ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్రస్వచ్ఛాం ధ్ర కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగించారు.అనకాపల్లి జిల్లా ఎన్డీఏకి కంచుకోటగా అబివర్ణించారు.అనకాపల్లి అంటే బెల్లం ఒకటే కాదు, ఆర్సెలార్ మిట్టల్, డేటా సెంటర్లు, పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్, భవిష్యత్ లో అనకాపల్లి నెంబర్1 జిల్లాగా తీర్చి దిద్దుతామన్నారు. వచ్చే నెల మొ దటివారంలో అనకాపల్లి గోదావరి నీళ్ల తీసుకువస్తున్నామన్నారు. పోల వరంనుంచి వచ్చే నీళ్ల అనకాపల్లిలోని ప్రతి చెరువును నింపుతామన్నారు. అభివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలే కాదు. స్వచ్ఛమైన ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ కూడా అన్నారు.ప్రతి నెలా 3వ శని వారం స్వచ్ఛత గురించి, సమాజ హితం కోసం పని చేయాలని పిలుపు నిచ్చారు. ఏపీలో 2047 నాటికి తలసరి ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. రేండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశామన్నారు. సమావేశంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి.అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి ఎం రమేష్,జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణనన్ తదితరులు ప్రసంగించారు. మంత్రులు కొల్లి రవీంద్ర, కె.నారాయణ, రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్. స్వర్ణాంధ్ర, స్వచ్ఛభారత్ చైర్మన్ పట్టాబి తదితరులు పాల్గొన్నారు.



# యువత భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి పార్థసారథి

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** యువత భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కె. పార్థసారథి స్పష్టం చేశారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ యువతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర పరిపాలనలో ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికయ్యే అధికారుల పాత్ర అత్యంత కీలకమని ఆయన వివరించారు. శనివారం రాజధాని అమరావతిలో మంత్రి పార్థసారథి విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు.గత ప్రభుత్వంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ అక్రమాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే.. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. గొడ్డలి పోటుకి, గుండె పోటుకి ఎంత తేడా ఉందో.. గత వైసీపీ ఏపీపీఎస్సీకి, నేటి కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీకి అంత తేడా ఉందంటూ ఆ పార్టీ నేతలకు చురకలంటించారు. గొడ్డలి పార్టీ తలకిందులుగా తపస్సు చేసినా మెగా డీఎస్సీలో ఒక్క అక్రమాన్ని కూడా రుజువు చేయలేదని పేర్కొన్నారు.ఏపీపీఎస్సీలో జరిగిన అవకతవకలను హైకోర్టు ఎత్తి చూపినా.. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దున్నపోతు మీద వాన పడిన చందంగా మాట్లాడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. మెగా డీఎస్సీపై వందల కొద్దీ కేసులు వేసిన గొడ్డలి పార్టీ.. కోర్టుకు ఒక్క ఆధారాన్ని కూడా సమర్పించలేక పోయిందని అన్నారు. గొడ్డలి పార్టీ వేస్తున్న కేసుల వెనుక కుట్ర కోణం దాగుందని సాక్షాత్తూ హైకోర్టే మొట్టికాయలు వేసిందని చెప్పారు. యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ సంస్థలంటే యువతకు గొప్ప విశ్వాసం. దేశ, రాష్ట్ర విధానాలను అమలు చేసే అత్యున్నత ఉద్యోగులను ఎంపిక చేస్తారు. విశ్వసనీయత దెబ్బతీసేలా ఎవరు ప్రవర్తించినా ఊరుకునేది లేదు. ఏపీపీ ఎస్సీలో జరిగిన పరీక్ష విధానం, మూల్యాంకనంపై యువత ఆలోచించాలి. పారదర్శక విధానాలు రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. గొడ్డలి పార్టీ వ్యవహరించిన తీరు వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే పరిస్థితిని తీసుకొ చ్చారు. పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో పెట్టకుండా రిసార్ట్స్‌లో పెడ తారా?. రిసార్ట్స్‌కు తీసుకెళ్లి వారికి ఇష్టమొచ్చిన వారితో మూల్యాంకనం చేయిస్తారా?" అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు.

# గృహ హింస, వరకట్న వేధింపుల కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ కుటుంబానికి ఊరట

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** గృహ హింస, వరకట్న వేధింపుల కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ కుటుంబానికి భారీ ఊరట లభించింది. జోగి రమేశ్, ఆయన కుమారుడు జోగి రాజీవ్ సహా వారి కుటుంబసభ్యులకు విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో బాధితురాలైన (మేఘన) లేదా సాక్షులను ఎట్టి పరిస్థితుల్లోనూ బెదిరించడం, ప్రభావితం చేయడం లేదా ప్రలోభపెట్టడం చేయకూడదని కోర్టు స్పష్టం చేసింది. విచారణాధికారి సూచించిన తేదీలు, సమయాల్లో సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.

# జగన్నాథపురంలో మరో భారీ డేటా సెంటర్

## రూ.58,743 కోట్ల పెట్టుబడి, 1,250 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు

## 486 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు..

## ఆనందపురం ప్రాంత అభివృద్ధికి ఊతం

**విశాఖపట్నం,(ఆనందపురం,)ఆగస్టు 22, ప్రభాత వార్త:** విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం చందక పంచాయతీ పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో మరో భారీ డేటా సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. 486 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు హోల్డింగ్స్ ఇండియా ఎల్ఎల్‌పీ సంస్థకు 200 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.58,743 కోట్ల పెట్టుబడి రానుండగా, దాదాపు 1,250 మందికి ప్రత్యక్ష ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతండేటా సెంటర్ ఏర్పాటు వల్ల జగన్నాథపురం, చందకతో పాటు ఆనం దపురం మండలంలోని పరిసర గ్రామాల ఆర్థిక కార్యకలాపాలు వేగం పుంజుకునే అవకాశం ఉంది. భారీ పెట్టుబడితో కూడిన ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. నిర్మాణ కార్మికులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, భద్రతా సిబ్బంది, రవాణా, క్యాటరింగ్, నిర్వహణ తదితర సేవలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ప్రాజెక్టు కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత డేటా సెంటర్ నిర్వహణ, విద్యుత్, నెట్‌వర్కింగ్, సర్వర్లు, భద్రత, సాంకేతిక సేవలు వంటి విభాగాల్లో నైపుణ్యం కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.మౌలిక వసతులకు మరింత ప్రాధాన్యంభారీ డేటా సెంటర్‌కు నిరంతర విద్యుత్ సరఫరా, అధునాతన రహదారులు, బలమైన టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్, నీటి సరఫరా, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు అవసరం. దీంతో ఈ ప్రాంతంలో రహదారులు, విద్యుత్ వ్యవస్థలు, కమ్యూనికేషన్ సదుపాయాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది.విశాఖపట్నం నగరానికి సమీపంలో ఉండటం, జాతీయ రహదారి-16తో పాటు ఇతర ప్రధాన రహదారులకు అనుసంధానం ఉండటం కూడా ఈ ప్రాంతానికి అనుకూలంగా మార నుంది. డేటా సెంటర్‌తో పాటు అనుబంధ పరిశ్రమలు, ఐటీ సేవా సంస్థలు, లాజిస్టిక్స్, వాణిజ్య సంస్థలు ఏర్పడే అవకాశాలు పెరుగుతాయి.రియల్ ఎస్టేట్, వాణిజ్య రంగాలకు ప్రయోజనంభారీ ప్రాజెక్టు ఏర్పాటుతో ఉద్యోగులు, సాంకేతిక నిపుణులు, సేవా రంగ సిబ్బంది రాక పెరిగే అవకాశం ఉంది. దీంతో పరిసర ప్రాం తాల్లో ఇళ్ల అద్దెలు, వాణిజ్య స్థలాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, రిటైల్ దుకాణాలు, రవాణా సేవలకు డిమాండ్ పెరగవచ్చు. స్థానిక వ్యాపారులకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.యువతకు కొత్త అవకాశాలుడేటా సెంటర్ వంటి ఆధునిక మౌలిక వసతుల ప్రాజెక్టు రావడంతో స్థానిక యువతకు ఐటీ, నెట్‌వర్కింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్, సైబర్ సెక్యూరిటీ, డేటా మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో శిక్షణ పొందేందుకు ఆసక్తి పెరగనుంది. పరిశ్రమ అవసరాలకు అను గుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తే స్థానిక యువతకు ప్రాజెక్టులోనే ఉద్యోగాలు పొందే అవకాశం మరింత పెరుగుతుంది.

# నా కుటుంబీకులను దూషించినందుకే జెసి ఇంటికి వెళ్లా..

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శ



**అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో:** నా కుటుంబీకులను దూషించిం నందుకే నాడు జెసి ప్రభాకర్‌రెడ్డి ఇంటికి వెళ్లాల్సి వచ్చిందని, చీము నెత్తురు ఉన్న ఎవరైనా కుటుంబీకులను విమర్శిస్తే ఓర్చుకోలేరని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో శనివారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తాడిపత్రిలో దొరికిన గోవా మద్యం అక్రమ సరఫరాపై వైసిపి నేతలతో ఒక కమిటీ వేయాలని జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతున్నారని, వైసిపి నేతలు ఎందుకు మంత్రులు పయ్యావుల కేశవ్, టిజి.భరత్, సీనియర్ నేత కాలవ శ్రీనివాసులతో ఒక కమిటీ వేయాలని, విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచించారు. తాడిపత్రి నియోజకవర్గంలో జరుగుతున్న అరాచ కాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్‌లు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. గోవా లిక్కర్ అక్రమ సరఫరాతోపాటు, తాడిపత్రిలో విచ్చల విడిగా జరుగుతున్న అక్రమ మద్యం అమ్మకాలు, గంజాయి అమ్మకాలు, పేకాట నిర్వహణ ఎవరి హయాంలో ఎక్కువ జరిగాయో టిడిపి కమిటీతోనే విచారణ జరిపించాలని ఆయన సూచించారు. తాడిపత్రి పోలీస్‌స్టేషన్ వద్దే అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయని, అయినా పోలీసులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు.


**AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001(CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" ఏప్రిల్ 01, 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు, క్రింద ఇవ్వబడిన పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలి.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారుపేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660001553351, మద్దపాని కుమారి (రుణగ్రహీత) మద్దపాని నాగరాజు (సహ-రుణగ్రహీత) | 11-ఫిబ్రవరి-26 రూ.5,21,124-, ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఒక వంద ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 18-ఆగస్ట్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ

గుంటూరు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా బాపట్ల ఉప జిల్లా పెద్దగొల్లపాలెం గ్రామపంచాయతీ పరిధి గణపవరం గ్రామం డోర్ నెం 15-100 సర్వే డి నెం 344/1లో 338.8 చదరపు గజాల విస్తీర్ణం లేదా 283.27 చదరపు మీటర్ల స్థలంలో ACC భవనం ఉంది. 338.8 చదరపు గజాలు లేదా 283.27 చదరపు మీటర్ల స్థలంలో డోర్ నెం. 15-100 సర్వే డి నెం 344/1 (ఆస్తి SRO బాపట్ల డాక్ నెం 2567/2020కి అనుగుణంగా ఉంటుంది) తూర్పు: పంచాయితీ బజార్, పశ్చిమం: బాతల ఏడుకొండలు స్థలం, ఉత్తరం: నక్కల వెంకట రమణ స్థలం, దక్షిణం: కొండెపు వెంకట రాజు స్థలం

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారుపేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 24630000034124, గుంటూరు సుబ్బారావు (రుణగ్రహీత) గుంటూరు సునీత (సహ-రుణగ్రహీత) | 05-జనవరి-26 రూ.10,17,222/-, పది లక్షల పదిహేడు వేల రెండు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే 03-జనవరి-26 నాటికి | 18-ఆగస్ట్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ

బాపట్ల జిల్లా, పొన్నూరు SRO పరిధి, పిట్టలవానిపాలెం మండలం, కోమలి గ్రామ పంచాయతీ, కోమలి గ్రామం, సర్వే నం. 132/6, ఇంటి నం. 1-108, అసెస్‌మెంట్ నం. 157 వద్ద ఉన్న ఆస్తి. ఇది 265 చదరపు గజాలు లేదా 221.54 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, RCC మరియు ACC పైకప్పుతో నిర్మించబడిన నివాస గృహాన్ని కలిగి ఉంది. దీని మొత్తం విస్తీర్ణం 2385 చదరపు అడుగులు ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో సహా. దీని సరిహద్దులు: తూర్పున - కోమలి నుండి రెడ్డిపాలెం వెళ్లే R&B రోడ్డు 45 అడుగులు, పడమరన - మాతలపాటి ప్రభుదాసు మరియు ఇతరుల స్థలం 45 అడుగులు, ఉత్తరాన - పంచాయతీ రోడ్డు 53 అడుగులు, దక్షిణాన - కందర్ల మాణిక్యరావు మరియు ఇతరుల స్థలం 53 అడుగులు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు (చట్టం 2002) నిబంధన 8తో చదవబడే అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8(6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు".

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు చేయరాదని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది: 21/08/2026
ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

23-8pg4:23-8pg4.qxd 22/Aug/26 10:31 PM Page 1



మన దేశంతో పాటు, తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకుఎల్‌నినో పరిస్థితులు కొత్త కాదు. 2015లో ఎల్‌నినో ఎఫెక్ట్ వచ్చినప్పుడు జూన్‌లో తీవ్ర ప్రభావం చూపించింది. మొదట్లో కాస్తవర్షాలు కురిసినా రానురాను వాతావరణం పొడిగా మారింది. ఈ ఏడాది కూడా ఆలస్యంగా జులైలో మొదలైన వానలు మునుపటిలాగే కాస్త మురిపించి మళ్లీ ముఖం చాటేశాయి. అందుకే ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగక పోగా, మరింతగా అడుగంటుతున్నాయి. అంత కాదు గతానికి భిన్నంగా వర్షాకాలంలోవేసవిని మించి విద్యుత్ వినియోగం నమోదవుతోంది. అలాగే దేశంలో 1997లోనూ శక్తిమంతమైన ఎల్‌నినో ఏర్పడింది. ఆ సమయంలో పసిఫిక్ మహా సముద్ర జలాల ఉష్ణోగ్రతలు 2 డిగ్రీలకు మించాయి. అప్పుడే భారత్‌లోనిఉత్తరాది, మధ్య రాష్ట్రాలపై ప్రభావం గట్టిగా పడింది. అయితే ఈసారి అంతకు మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉండడం వల్ల పలు రాష్ట్రాల్లో కరవు ఛాయలు నెలకొన్నాయి. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగావర్షపాతం సమానంగా ఉండదు. కొన్నిప్రాంతాల్లో సాధారణ లేదా అధిక వర్షాలు పడినా, మరికొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన కొరత ఇప్పటికే ప్రారంభమైంది. వర్షపాతం తగ్గితే వ్యవసాయం, గ్రామీణ ప్రాంతాల నీటి సరఫరా, స్థానికఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఖరీఫ్ పంటలపై ప్రభావం అధికంగా చూపిస్తోంది. తక్కువ వర్షాలు కేవలం వ్యవసాయానికే కాదు, పర్యావరణానికి కూడా ముప్పు అందని నిపుణులు అంటున్నారు. ఇప్పటివరకు ఎల్‌నినో పరిస్థితులు, పడిన వర్షాలను విశ్లేషిస్తే కేవలం కొన్ని రాష్ట్రాల్లోనే కంటితుడుపు వర్షం పడింది. ఎలాగూ సాగు నీటి పైఆశలు వదులుకోవాలని ముందే రైతుల్ని అప్రమత్తంచేసిన ప్రభుత్వాలు, వచ్చేనైరుతి వరకు తాగునీటికి కటకట లేకుండా ప్రణాళికలు రూపొందించుకోవడంలో నిమగ్నమయ్యాయి. జాగ్రత్తగా వాడుకోవాలనుకుంటున్నారు.

# ఎల్‌నినోకు దీటుగా ప్రణాళికలు

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

ప్రశాంత మహాసముద్రంలో వేగంగా రూపుదిద్దుకుంటున్న ఎల్‌నినో ప్రభావం రాబోయే నవంబర్, డిసెంబర్ నాటికి పరాకాష్టకు చేరుకోనుందని వాతావరణ శాస్త్రవేత్తలు అత్యంత హెచ్చరికలతో కూడిన నివేదికను విడుదల చేశారు. మును పెన్నడూ చూడని విధంగా ఈ వేసవిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భూమిపైనే అత్యంత వేడి దేశంగా భారత్ రికార్డులకెక్కింది. ప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత వేడి నగరాల జాబితాలో ఉన్న 100నగరాలు భారత్‌కు చెందినవే. ఎల్‌నినో పరిస్థితులు అంతకంతకూ పెరుగుతుండటంతోకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. తెలంగాణలో ఖరీఫ్ ప్రారంభమైన జూన్ 1 నుండి ఈ నెల 21వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 505.2 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికిగాను 432.6 మిల్లీమీటర్లు నమోదైంది. ఇక రాష్ట్రంలోని 17 జిల్లాలు లోటు వర్షపాతంతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇందులో 14 జిల్లాలు 25 నుండి 47 శాతం లోటును ఎదుర్కొంటున్నాయి. మరోపక్క గత ఏడాది కంటే దాదాపు 2 లక్షల ఎకరాల విస్తీర్ణం తక్కువగా ప్రస్తుత ఖరీఫ్ సీజనులో అన్ని పంటలూ కలిపి 1.17 కోట్ల ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 1 నుండి ఈ నెల 21 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 373.8 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 52.76 శాతం లోటుతో 176.59 మిల్లీమీటర్లు రికార్డయింది. దీంతో రాష్ట్రం మొత్తం మీద 25 జిల్లాల్లో 35.45 శాతంనుండి 76.02 శాతం వరకూ లోటువర్షపాతం చోటు చేసుకుంది. అలాగే ఈ ఖరీఫ్ సీజనులో ఈ నెల 21 నాటికి రాష్ట్రంలో పంటల సాగువిస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే 5శాతం తగ్గి 46.70లక్షల ఎకరాలకు చేరుకుంది. ఈ సీజనుకు సాధారణంగా ఉండాల్సిన 76.11 లక్షల ఎకరాల్లో ఇప్పటి వరకూ 61 శాతం మేర మాత్రమే సాగు పూర్తయింది. దీంతో వర్షాభావ పరిస్థితులు, కరువు ముప్పును ఎదుర్కొనేందుకు కేంద్రంతో పాటు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలు, నీటి సంరక్షణ చర్యలను అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ సిద్ధం చేసింది. రైతులకునష్టం జరగకుండా మూడు దశల కంటింజెన్సీ ప్లాన్ అమలు చేస్తోంది. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. వర్షాలు ఆలస్యమైనా రైతులకు విత్తనాల కొరత లేకుండా ముందుగానే భారీ స్థాయిలో నిల్వలుసిద్ధం చేసి రైతులకు అందుబాటులో అందిస్తోంది.



జిల్లాల వారీగా ప్రత్యేక ప్రణాళికలు కూడా సిద్ధంగా ఉంచారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుండగా, మరికొన్ని జిల్లాల్లో లోటు కనిపిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. పరిస్థితులను బట్టి వెంటనే చర్యలు చేపట్టేలా జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు ఖచ్చితమైన సమాచారం అందించేందుకు ప్రతివారం మండలాల వారీగా వ్యవసాయ-వాతావరణ బులెటిన్ విడుదల చేస్తున్నారు. ఇందులో వర్షపాతం, ఉష్ణోగ్రతలు, నేలతేమ, భూగర్భ జలాల స్థితి, సాగునీటి లభ్యత, విద్యుత్ సరఫరా, పంటల పరిస్థితి, రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు వంటి అంశాలు పొందుపరుస్తున్నారు. వర్షాలు పడిన తర్వాతే విత్తనాలు వేయడం, నేల తేమను కాపాడే పద్ధతులు పాటించడం, సరైన సమయంలో ఎరువులు వినియోగించడం, తక్కువ నీటితో సాగు చేసే విధానాలను అమలు చేయడం వంటి శాస్త్రీయ సూచనలను ప్రతి రైతుకు చేరవేసేలా వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా వరి సాగు చేస్తున్న రైతులు నారు నిర్వహణ, నాటే దూరం, ఎరువుల వినియోగం, నీటి పొదుపు పద్ధతులపై శాస్త్రవేత్తలు సూచించిన మార్గదర్శకాలను గత కొన్ని రోజులుగా అవగాహన కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. నారు వేయని రైతులు తక్కువ కాలంలో పండే రకాలతో పాటు, ప్రత్యామ్నాయ సాగు పద్ధతుల వైపు దృష్టిసారించారు. ఇందులో భాగంగా నీటి లభ్యత తక్కువగా ఉండే ప్రాంతాల్లో వరికి బదులుగా మొక్కజొన్న, సజ్జలు, రాగులు, కందులు, మినుములు, నువ్వులు, పొద్దుతిరుగుడు, అలసందలు, కూరగాయల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. తద్వారా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగాపంటల ఎంపిక రైతులకు మేలు చేస్తుందని అధికారులు సూచించారు. ఇక ఇప్పటికే మొలక దశలో ఉన్న మొక్కజొన్న, పత్తి పంటలకు వచ్చే రెండువారాలు కీలకమని నిపుణులు చెబుతున్నారు. వర్షాభావం కొనసాగితే నేల తేమను కాపాడేందుకుకలుపు నియంత్రణ, తేమ సంరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. మూడు దశల కార్యాచరణకు అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులపై ముందుగానే అంచనాలు పూర్తి చేసి నిల్వలు సిద్ధం చేసిన ప్రభుత్వం వాటిని రైతు వేదికల ద్వారా విక్రయాలు సైతం జరిపింది. మార్క్‌ఫెడ్, విత్తన సంస్థలు, జిల్లాయంత్రాంగం సమన్వయంతో రైతులకు ఎలాంటి కొరత రాకుండా చర్యలు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ఎల్‌నినో ప్రభావాలు, నీటి యాజమాన్యం, నేల తేమ సంరక్షణ, ప్రత్యామ్నాయ సాగు, వాతావరణ ఆధారిత వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక అవగాహన కల్పించడంతో ఆ దిశగా పలు జిల్లాల్లో రైతులు అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రతి రైతుపరిస్థితులకు అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకునేలా వ్యవసాయ శాఖ మార్గనిర్దేశం చేస్తోంది. ఎల్‌నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నా రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటుందని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదే సమయంలో నీటి సంరక్షణ పనులు చేపడుతోంది. ఇందులో భాగంగా అధికారులు ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, కుంటల్లో పూడికతీత పనులు చేపట్టి వర్షపు నీటిని సంరక్షించే చర్యలుచేపట్టారు. అలాగేమిషన్ భగీరథ సమర్థ వంతంగా వినియోగం జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థలో లీకేజీలను అరికడుతూ, వృథాను నివారించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. మరోపక్క పశువుల సంరక్షణ విషయంలో కూడా ప్రభుత్వం దృష్టిసారించింది. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా పశువుల కోసం నీటి తొట్లు పునరుద్ధరణ, నిర్మాణం చేపడుతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ఐదు సూత్రాల వ్యూహం అమలు చేస్తోంది. నీటి క్రమశిక్షణ, పంట మార్పిడిపై రాష్ట్రప్రభుత్వం దృష్టిసారించింది. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో రైతులు నీరు ఎక్కువగా అవసరమయ్యే వరి వంటి పంటలకు బదులుగా స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ప్రభుత్వం సూచించింది. అలాగే కృష్ణా జలాలను నియంత్రిస్తూ సమర్థవంతంగా, పొదుపుగా వాడనుంది. రిజర్వాయర్లలో నీటి మట్టాలు తగ్గుతున్నందున, తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ లభ్యతను బట్టి కృష్ణా జలాలను విచక్షణతో వినియోగించుకోవాలని నిర్ణయించింది. పోలవరం సహా 36 కీలక సాగునీటి ప్రాజెక్టులను డిసెంబర్ 2028 నాటికి పూర్తిచేయడానికి, తాగుసాగునీటి ఎద్దడిని నివారించడానికి రోడ్‌మ్యాప్ సిద్ధంచేశారు. అంతేకాకుండా పాడి పరిశ్రమను, పశువులను కాపాడేందుకు అవసరమైన మేత నిల్వలతో పాటు 20,000గోకుల షెడ్లఏర్పాటుకు చర్యలుచేపట్టారు. రైతు భరోసా కమిటీల సేవలనువిస్తృతంగా రైతులకు అందించేలా ఏర్పాట్లు చేసింది. ఇందుకుగాను గ్రామస్థాయిలో రైతన్న మీ కోసం పేరుతో యాక్షన్ కమిటీలను బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో

రాజస్థాన్

# ఆశయం మంచిదే..

**ఎ.వి.వి ప్రసాద్**

ఆశయం మంచిదైనా, ఆచరణ కూడా మంచిదవ్వాలంటారు. మంచిదంటే అర్థం వ్యూహాత్మకంగా ఉండాలని. కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ప్రస్తుతం దేశవ్యాప్తంగా సాగిస్తున్న 'స్కూల్ ఠీక్ కరో' ఉద్యమం తీరుచూస్తుంటే సరైనవ్యూహం అనుసరిస్తున్నారా? అనే సందేహంకలుగుతుంది. జులై నెలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మూడు వారాలు పైగా భారీ ఆందోళనలు జరిపి 'సక్సెస్' అయిన సిజెపి ఆ ఉత్సాహంతో దేశ వ్యాప్తంగా మరికొన్ని ఆందోళనలకు ఉపక్రమించింది. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు నిరసనగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ చేసి పంతం నెగ్గించుకొన్న సిజెపి తదుపరి చర్యగా 'స్కూళ్లు బాగు చేద్దాం' కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపట్టింది. అయితే అది అంత తేలిగ్గా పరిష్కారమయ్యేది కాదని గత రెండు మూడు రోజులుగా వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలను బట్టి అనుకోవలసి వస్తుంది. శుక్రవారం సిజెపి ప్రతినిధి బృందం జైపూర్‌లో ఓ సర్కారీ బడిని తనిఖీ చేయడానికి వెళ్లగా అక్కడ వారికి ఓ చేదు అనుభవం ఎదురైంది. సిజెపి కో కన్వీనర్ అశుతోష్ రంకా నాయకత్వంలోని ప్రతినిధి బృందం రాంపురా కన్వర్ పురా గ్రామంలో ఓ బడి పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లింది. వారు గ్రామానికి చేరుకోగానేస్థానికులు చుట్టుముట్టి రాళ్లు, కర్రలతో దాడి జరిపారని అశుతోష్ ఆరోపిస్తున్నారు. పాఠశాలభవనం ప్రమాదకరంగా ఉన్నదని తెలియడంతో అక్కడకు వెళ్లామనీ, పశువుల కొట్టంలో పాఠశాల నిర్వహించడం చూసి అవాక్కయ్యామనీ ఆయన అంటున్నారు. స్థానికులు జరిపినదాడిలో తమబృందం సభ్యుని చేయి విరిగిందని ఆయన ఆరోపిస్తున్నారు. కానీ తాము దాడి జరపలేదనీ, వారిని ఎందుకు వస్తున్నారని ప్రశ్నించామనీ, ఆ మాత్రానికే వారు తమపై దౌర్జన్యం జరిపారని గ్రామస్థులు అంటున్నారు. పరస్పర ఆరోపణలుసాగుతుండగా రాజకీయ నాయకులు రంగప్రవేశం చేయడంతో వాతావరణం వేడెక్కింది. చివరికి సిజెపి బృందం వెనక్కి వెళ్లిపోయింది కానీ లేకుంటే మరింత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడి ఉండేవి. ఇటువంటి అనూహ్య ఘటనలే మరికొన్ని రాష్ట్రాల్లో కూడా జరగడం గమనించవలసిన అంశం. సిజెపి చీఫ్ అయిన అభిజిత్ దీప్కే నాయకత్వంలో మరో బృందం మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో ఓపాఠశాల పరిస్థితి పరిశీలించడానికి వెళ్లగా అక్కడ వారికి కూడా అదే విధమైన చేదు అనుభవమే ఎదురైంది. ఓ జిల్లా పరిషత్ స్కూలును తాము సందర్శించామనీ, తాము వస్తున్నామని తెలియగానే ఇతర పాఠశాలలనుంచి తెచ్చిన విద్యార్థులను అక్కడ కూర్చో బెట్టారనీ దీప్కే ఆరోపించారు.



అభిజిత్ దీప్కే

ఆయన చేసిన ఆరోపణ స్థానిక నేతల్లో తీవ్ర ఆగ్రహం కలిగించింది. తాము ఆపాఠశాలను ఎంతో ఆదర్శవంతంగా నిర్వహిస్తున్నామని అంటూదీప్కే ఆరోపణలను గట్టిగా ఖండించారు. ఇలా ఆరోపణలు, ప్రత్యారోపణలతో 'స్కూల్ ఠీక్ కరో' పక్కదారి పట్టినట్లుగా కనిపిస్తోంది. అసలు స్కూళ్లను తనిఖీ చేసే అధికారం సిజెపికి ఎవరిచ్చారంటూ స్థానిక నేతలు ప్రశ్నిస్తుంటే, 'మీకు అధునాతన వసతులతో కార్యాలయాలు కావాలా? చదువుకునే పిల్లలకు కనీస వసతులైనా వద్దా అని ఆయన ప్రశ్నిస్తున్నారు. దీప్కే ప్రశ్నలకు రాజకీయ నాయకులు జవాబు ఇవ్వాల్సిందే. దేశంలోని 65 శాతం ప్రభుత్వ బడులకు కనీసవసతులైనా లేవని సర్వేలు చెబుతున్న మాట వాస్తవమే. పిల్లలు కూర్చొనేందుకు బల్లలుండవు, స్వచ్ఛమైన తాగునీరు ఉండదు, టాయ్‌లెట్లు, బ్లాక్ బోర్డులు కూడా ఉండవు. శిక్షణ పొందిన టీచర్లూ ఉండరు. ఇవన్నీ కొన్ని దశాబ్దాలుగా వింటున్నవే. లక్షలకోట్లరూపాయలు ఇప్పటిదాకా ఖర్చు చేశారన్నదీ వాస్తవమే. కానీ కనిపిస్తున్న దృశ్యం వేరు. నిరుపయోగంగా ఉన్న 'పిఎం కేర్స్' నిధులను స్కూళ్ల బాగు చేయడానికి వాడవచ్చు కదా! అని దీప్కే చేసిన సూచన ఆలోచించవలసిందే. 2025 మార్చి నాటికి పిఎం కేర్స్ ఫండ్ మొత్తం నిల్వ 8,452 కోట్లు ఉన్నదనీ, ఆ సొమ్ముతో వెయ్యిపైగాస్కూళ్లను ఆధునీకరించవచ్చనీ ఆయన అంటున్నారు. అదీ నిజమే. అలాంటి నిరుపయోగంగా ఉన్న నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఇంకా భారీగానే ఉన్నాయి. వాటిలో కొంతశాతం వెచ్చించినా దేశంలోని స్కూళ్లన్నిటిని బాగుచేయవచ్చు. ఇందుకు దృఢమైన రాజకీయ సంకల్పం కావాలి. అధికారంలో ఉన్న నేతల్లో ఆ సంకల్పం కలగాలంటే సిజెపి వంటి యువశక్తి ముందుకు రావడం అవసరమే. అయితే వారు మరింత పకడ్బందీగా వ్యూహాలు రూపొందించుకోవలసిఉంటుంది. ప్రపంచం వైజ్ఞానికంగా ఎంతో ముందుకు వెళుతుండగా అందుకు ప్రాథమికంగా కారణమైన బడులు దీనావస్థలో ఉండడం ఎంతైనా విచారకరం. ఏదో ఓగ్రామంలో ఓ స్కూలు కాదు..దాదాపు అన్నిస్కూళ్లు అదే దుస్థితిలో ఉన్నాయి. దేశంలో 14.66లక్షల ప్రభుత్వ బడులుండగావాటిలో లక్షపైగా స్కూళ్లలో సింగిల్ టీచర్ మాత్రమే ఉన్నారు. చాలా స్కూళ్లు నిజంగా పశువుల కొట్టాల్లానే కనిపిస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పిస్తే ఈపరిస్థితిలో వెంటనే మార్పు తేవచ్చు. ఒకటి రెండు స్కూళ్ల సందర్శించి వివాదాస్పదం కావడం గాక వ్యవస్థలోమార్పు తేవడానికి సిజెపి వంటి యువ సంస్థలు నిర్మాణాత్మక కృషి చేస్తే బాగుంటుంది. స్కూళ్లను తనిఖీ చేసే బాధ్యత సంబంధిత విద్యాశాఖాధికారులది గనుక ఆ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏంచేస్తున్నారని నిలదీయవచ్చు. ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉంది. అలాగేదానికి జవాబివ్వాల్సిన బాధ్యత అధికారులకు, నేతలకూ ఉంది. అది సక్రమంగా సాగుతున్నదా, లేదా అనేఅంశంపై సిజెపి వంటిసంస్థలు నిఘా పెట్టాలి. ఏదిచేసినా హింసకు తావు లేని విధంగా ఉండాలి. అప్పుడే ఆశించిన ఫలితం కనిపిస్తుంది. అభిజిత్ దీప్కే మరో కేజ్రీవాల్ కాకూడదనే అనుకొందాం. 'స్కూల్ ఠీక్ కరో' మంచి ఆశయమే. దాని సాధనకు మరింత వ్యూహాత్మకమైన మార్గాన్ని అనుసరిస్తే బాగుంటుంది. ●

గయానా

# ఐరాస రేసులో కరోలిన్

**గన్ని మోహన్**

ప్రపంచ దేశాలకు మార్గదర్శకత్వం పర్యవేక్షణ సంస్థగా పరిగణిస్తున్న ఐక్యరాజ్యసమితి సర్వోన్నత పదవికి ఎంపిక అనివార్యం అయింది. ప్రస్తుత సెక్రటరీ జనరల్ పదవీకాలం ఈ ఏడాదితో ముగుస్తుండటంతో ఇక రేసులోకి పలువురు రాజకీయ దురంధరులు వచ్చేసారు. ఈసారి ఐక్యరాజ్యసమితికి మహిళ నాయకత్వం వహించే అవకాశాలు ఎక్కువేనని అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి పాశ్చాత్య దేశాలన్నీకూడా ముందునుంచే సంకేతాలిస్తూ వస్తున్నాయి. అందరూ ఊహించినట్లుగానే తొలి రెండు దశల ఓటింగ్ లోనూ కూడా మహిళా నాయకురాలే రేసులోకి వచ్చింది. తదుపరి సెక్రటరీ జనరల్ ఎంపికకు సంబంధించి శుక్రవారం భద్రతా మండలి నిర్వహించిన అనధికారిక స్ట్రా పోల్‌లో గయానా మాజీ విదేశాంగ మంత్రి కరోలిన్ రోడ్రిగ్స్ బిర్కెట్ అగ్రస్థానంలో నిలిచారు. ఎనిమిది మంది అభ్యర్థులకు మండలిలో ఎంతమేర మద్దతు ఉందో అంచనా వేసేందుకు ఈపోలింగ్ నిర్వహించారు. మొత్తం 15మంది సభ్యులున్న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఆమెకు ఎనిమిది మంది మద్దతు పలికారు. అనధికారికంగా వెలువడిన లెక్కల ప్రకారం ఆమెకు అత్యధిక మద్దతు లభించింది. గతనెలలో జరిగిన తొలి అనధికారిక పోలింగ్లో రెండోస్థానంలో నిలిచిన రోడ్రిగ్స్ బిర్కెట్, ఈసారి తొలి స్థానంలో నిలిచిన యూఎన్ ట్రేడ్ అండ్ డెవలప్మెంట్ అధిపతి రెబెక్కా గ్రిన్‌స్పాన్‌ను అధిగమించారు. అయితే 15 మంది సభ్యులున్న భద్రతా మండలిలో ఏ అభ్యర్థికీ ఎన్నికకు అవసరమైన తొమ్మిది ఓట్లు రాలేదు. అనధికారిక లెక్కల ప్రకారం రోడ్రిగ్స్ బిర్కెట్‌కు 8 అనుకూల ఓట్లు, 3వ్యతిరేక ఓట్లు, 4 తటస్థఓట్లు వచ్చాయి. నిజాయితీ, పారదర్శకమైన ఎన్నిక కోసం ప్రచారం చేస్తున్న 1 ఫర్ 8 బిలియన్ అంటే వన్ఎఫ్8బి సంస్థ, యూఎన్ వ్యవహారాలను కవర్ చేసే మీడియా సంస్థ పాస్‌బ్లూ ఈ లెక్కలను వెల్లడించాయి. రేసులో పోటీ అభ్యర్థులను అధిగమించినా రోడ్రిగ్స్ బిర్కెట్‌కుముందున్న మార్గం అంత సులభం కాదు. ఆమెకు కనీసం 9 ఓట్లు రావడంతో పాటు, వ్యతిరేక ఓట్లలో వీటో అధికారం కలిగిన ఐదు శాశ్వత సభ్య దేశాల్లో ఏ ఒక్కటి కూడా ఉండకూడదు. గత నెలతో పోలిస్తే రోడ్రిగ్స్ బిర్కెట్ అనుకూల ఓట్లు ఒకటి తగ్గాయి. అదే సమయంలో వ్యతిరేకఓట్లు ఒకటి పెరిగాయి. మరోవైపు గ్రిన్స్‌పాన్ మద్దతు గణనీయంగా తగ్గింది. జూలైలో జరిగినపోలింగ్లో ఆమెకు 10 ఎంకరేజ్ ఓట్లు రాగా, ఈసారి అవి 7కు పడిపోయాయి. వ్యతిరేక ఓట్లుమాత్రంఒకటి నుంచి నాలుగుకు పెరిగాయి. ప్రారంభ దశలో జరిగే ఈ స్ట్రా పోల్‌లో శాశ్వత సభ్య దేశాలు ఏ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నాయో తెలుసుకోవడం సాధ్యం కాదు. అధికారికంగా స్ట్రా పోల్స్ గోప్యమైనవి. ఈ నెల భద్రతా మండలి అధ్యక్షురాలిగా ఉన్న డెన్మార్క్ శాశ్వత ప్రతినిధి క్రిస్టినా లాసెన్ ఫలితాలను వెల్లడించేందుకు నిరాకరించినప్పటికీ ఫలితాలు అనధికారికంగా బయటకు వచ్చాయి.



కరోలిన్ రోడ్రిగ్స్ బిర్కెట్

భద్రతా మండలి ఎంపిక చేసే అభ్యర్థిని సెక్రటరీ జనరల్ పదవికి జనరల్ అసెంబ్లీ సిఫారసు చేస్తుంది. కోస్టారికా మాజీ ఉపాధ్యక్షురాలు అయిన గ్రిన్‌స్పాన్ మద్దతు ఒక్కసారిగా తగ్గడం ద్వారా ఈ పోటీ ఇంకా అనిశ్చితంగానే ఉందని స్పష్టమవుతోంది. వీటో అధికారం కలిగిన రష్యాశాశ్వత ప్రతినిధి వాసిలీనెబెంజియా కూడా ఈ అవకాశాన్ని కొట్టిపారేయలేదు. గత నెల పోలింగ్ తర్వాత పోటీలోకి వచ్చిన అమెరికా, ఫ్రాన్స్‌కు మాజీ ఈక్వెడార్ రాయబారి ఇవోన్ ఎ. బాకీకి ఒక్క అనుకూల ఓటు కూడా రాలేదు. ఆమెకు 8 వ్యతిరేక ఓట్లు వచ్చాయి. అర్జెంటీనాకు చెందిన అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫేల్ గ్రోస్సీకి 7 అను కూల, 6 వ్యతిరేక ఓట్లు లభించాయి. దీంతో ఆయన మూడో స్థానంలోనే కొనసాగారు. ఇతర అభ్యర్థుల్లో చిలీ మాజీ అధ్యక్షురాలు, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మాజీ హైకమిషనర్ మిచెల్ బాచెలెట్, జనరల్ అసెంబ్లీ మాజీ అధ్యక్షురాలు, ఈక్వెడార్ మాజీ విదేశాంగ మంత్రి మరియా ఫెర్నాండా ఎస్పినోసా, యూఎన్‌మాజీ అండర్ సెక్రటరీ జనరల్, ఉగాండా మాజీ విదేశాంగ మంత్రి ఒలారా ఒటున్ను, సెనెగల్ మాజీ అధ్యక్షుడు మాకీ సాల్ ఉన్నారు. ఈఎన్నికపైనా అగ్రరాజ్యం అగ్గిరాజేస్తోందనే చెప్పాలి. స్ట్రాపోల్, తదుపరి సెక్రటరీజనరల్ ఎంపికతీరుపైనా అమెరికా తన నిరసన వ్యక్తంచేసింది. భద్రతా మండలిలో సభ్యదేశం కావడం, అత్యధికంగా నిధులు అందచేసే దేశం కావడంతో సహజంగానేఅమెరికా పెత్తనంచేసేందుకే మొగ్గుచూపిస్తుంది. అమెరికా కనుసన్నల్లోనే ఈ ఎంపిక జరగాలన్న లక్ష్యంతో అగ్రరాజ్యం ఉంది. ప్రస్తుత సర్వప్రతినిధులసభ అధ్యక్షురాలు అన్నాలీనా బేర్‌బాక్‌పై ట్రంప్ ప్రభుత్వం తీవ్రస్థాయిలోనే అభ్యంతరాలు లేవనెత్తింది. శాశ్వత సభ్యదేశాల మధ్య రహస్య చర్చలకు బదులుపారదర్శకమైన ప్రక్రియ ఉండాలని సర్వప్రతినిధుల సభ అధ్యక్షురాలు పేర్కొంటుండటమే అమెరికా ఆగ్రహానికి కారణమైంది. అమె ఐక్యరాజ్యసమితి విధివిధానాలకు వ్యతిరేకంగా ఉన్నారంటూమండి పడింది. ఈఅంశంలో శత్రుదేశమైన రష్యా కూడా అమెరికాకు వంతపాడటం చూస్తుంటే సమితి సెక్రటరీ జనరల్ ఎంపిక మా కనుసన్నల్లోనే జరగాలన్న డిమాండ్‌కనిపిస్తోంది. ఎన్నిక ప్రక్రియ భద్రతా మండలి శాశ్వత సభ్య దేశాలమధ్య రహస్య చర్చలకు మాత్రమే ప్రాధాన్యం ఉండాలన్న డిమాండ్ రష్యా, అమెరికాలు తెరపైకి తీసుకురావడమే బేర్‌బాక్‌పై నిరసన పెరగడానికి కారణం అని తెలుస్తోంది. అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ ఈ ఐదుదేశాల్లో ఏ ఒక్క దేశం అయినా తమ వీటో అధికారంతో ఎన్నికను అడ్డుకోవచ్చు. రహస్యంగానే ఎంపిక ఉండాలన్న మెజార్టీ దేశాల డిమాండ్‌ను అధిగమించి బేర్‌బాక్ తన పరిధిని అతిక్రమించారంటూ అమెరికా వాదన తెరపైకి తెచ్చింది. రెండో దఫా జరిగిన స్ట్రాపోల్‌లో శాశ్వత సభ్యదేశాల్లో రోడ్రిగ్స్‌కు ఏదేశాలు వ్యతిరేక ఓటు వేసాయన్నదే ఇప్పుడు అంతుబట్టకుండా ఉంది. ●

# అంతరించే దిశగా వలస పులస చేప

**రుద్రరాజు శ్రీనివాసరాజు**

'పుస్తెలు అమ్ముకునైనా పులస తినాలి' అనే సామెత ఒకప్పుడు గోదావరి ప్రాంత ప్రజల జీవన సంస్కృతిని ప్రతిబింబించింది. కానీ నేడు అదే పులస అంతరించే జీవజాతుల జాబితాలో చేరే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. ఒకప్పుడు గోదావరిలో వందల సంఖ్యలో లభించిన ఈ అరుదైన వలస చేప, ఇప్పుడు అరుదుగా కనిపిస్తోంది. ఇది కేవలం ఒక చేప అంతరించే ప్రమాదం మాత్రమే కాదు, గోదావరి జీవవైవిధ్యం, వేలాది మత్స్యకార కుటుంబాల జీవనాధారం, తెలుగు ప్రజల ఆహార వారసత్వం క్రమంగా కనుమరుగయ్యే సంకేతం. దేశంలోనే అత్యంత జీవవైవిధ్యం కలిగిన నదులలో గోదావరి ఒకటి. వివిధ అధ్యయనాల ప్రకారం ఈ గోదావరి పరివాహక ప్రాంతంలో 100కుపైగా స్వదేశీ చేపల జాతులు నమోదయ్యాయి. వాటిలో పులస, జాతికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. గోదావరి వరదలు, పులస చేపలు, తెలుగు ప్రజల ఆహార సంస్కృతి ఈ మూడింటికీ విడదీయరాని అనుబంధం ఉంది. ప్రతి ఏడాది జులై, ఆగస్టు నెలల్లో గోదావరి ఉప్పొంగుతుంటే, పులస చేపల కోసం ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తారు. గత పదేళ్లుగా వాటి లభ్యత క్రమంగా తగ్గిపోగా, ఈ ఏడాది పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. పులస అనేది సాధారణ నదీ చేపకాదు. ఇది ప్రపంచవ్యాప్తంగా హిల్సాగా ప్రసిద్ధి చెందిన వలస చేప. బంగ్లాదేశ్‌లో దీనిని 'ఇలిష్', పశ్చిమ బెంగాల్‌లో 'ఇలిష్', ఒడిశాలో 'ఇలిశీ', మన ప్రాంతంలో సముద్రంలో ఉన్నప్పుడు 'విలస', గోదావరిలోకి ప్రవేశించిన తర్వాత 'పులస'గా పిలుస్తారు. ప్రపంచంలో అత్యధికంగా హిల్సా చేపలు బంగ్లాదేశ్‌లో లభిస్తాయి. ప్రపంచ హిల్సా ఉత్పత్తిలో దాదాపు 80-86 శాతం వాటా ఆ దేశానిదే. భారతదేశంలో పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలు ఈ చేపకు ప్రధాన నివాస ప్రాంతాలుగా ఉన్నాయి. పులస జీవిత చక్రం అత్యంత విశిష్టమైనది. సముద్ర జలాల్లో పెరిగిన విలస చేపలు సంతానోత్పత్తి కోసం వేల కిలోమీటర్లుఈదుకుంటూ బంగాళాఖాతం నుంచి గోదావరి ముఖద్వారం వరకు చేరుకుంటాయి. వరద ప్రవాహాన్ని ఎదురీదుతూ నదిలోకి ప్రవేశించి గుడ్లు పెడతాయి. ఈ ప్రయాణంలో వాటి శరీరంలో జీవరసాయన మార్పులు చోటుచేసుకుంటాయి. సముద్రంలోని తెల్లటి వెండివర్ణం క్రమంగా గోధుమ, ఎరుపు రంగుల్లోకి మారుతుంది. ఈమార్పు వల్లే విలస పులసగారూపాంతరం చెందుతుంది. సంతానోత్పత్తి పూర్తయిన తర్వాత పిల్లలతో తిరిగి సముద్రంలోకి వెళ్తుంది. ఈ వలస ప్రయాణమే పులస ప్రత్యేకతకు, దాని రుచికి కారణమని మత్స్య శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు ధవళేశ్వరం, రాజమహేంద్రవరం, యానాం, నరసాపురం, అంతర్వేది ప్రాంతాల్లో పెద్దఎత్తున లభించిన పులసలు నేడు అరుదుగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో పులస పేరుతో విక్రయిస్తున్న చేపల్లో చాలావరకు ఒడిశా ప్రాంతంలో పట్టిన విలస చేపలే ఉంటున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో నిజమైన గోదావరి పులస చేప చాలా అరుదుగా దొరకడంతో ధరలుఅమాంతం పెరిగాయి. ఒక కేజీ బరువు ఉన్న పులస ధర రూ.10 వేల నుంచి రూ.25వేల వరకు పలికిన సందర్భాలున్నాయి. కొన్ని సార్లు వేలం పాటల్లో అంతకంటే ఎక్కువ ధర కూడా నమోదైంది. ఈకారణంగా ఒకప్పుడు సాధారణ ప్రజలు కూడా కొనుగోలు చేసిన పులస, నేడు కేవలం ధనికుల ఆహారంగా మారిపోవడం విచారకరం. గోదావరి నదిలో పులసల సంఖ్యతగ్గిపోవడానికి అనేక కారణాలున్నాయి. వాటిలో మొదటిది సముద్ర ముఖద్వారం వద్ద ఇసుక మేటలు పేరుకుపోవడం. దీనివల్ల గోదావరిలోకి చేపల ప్రవేశానికి సహజ మార్గం సంకుచితమవుతోంది. రెండోది సముద్రంలో చమురు, సహజవాయువు అన్వేషణలు. సముద్ర అడుగుభాగంలో జరుగుతున్న శబ్దకాలుష్యం, తవ్వకాలు, యంత్రాల కంపనలు చేపల సహజ వలస మార్గాన్ని ప్రభావితం చేస్తున్నాయి. మూడవది గోదావరి కాలుష్యం. రాజమహేంద్రవరం, ధవళేశ్వరం పరిసరాల్లోని పరిశ్రమల నుంచి



విడుదలవుతున్న శుద్ధిచేయని వ్యర్థాలు నదిలో కలుస్తున్నాయి. దీంతో నీటిలో ఆక్సిజన్ స్థాయులు తగ్గి అనేక జలచరాల మనుగడకు ప్రమాదం ఏర్పడుతోంది. ఇప్పటికే కొన్ని స్వదేశీ చేపల జాతులు గణనీయంగా తగ్గిపోయాయి. పులస కూడా ఈ కాలుష్యాన్ని తట్టుకోలేకపోతోంది. ఇక గోదావరి పాయల్లో విచ్చలవిడిగా విస్తరిస్తున్న రొయ్యల సాగు కూడా మరో ప్రధాన కారణం. పర్యావరణ అనుమతులులేకుండానే అనేక ప్రాంతాల్లో రొయ్యల చెరువులు ఏర్పాటు చేస్తున్నారు. వాటిలో వినియోగించే యాంటీబయాటిక్స్, రసాయనాలు తిరిగి గోదావరిలోకి చేరి నీటి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ఈకాలుష్యం పులస గోదావరిలోకి ప్రవేశించేందుకు ప్రతికూల పరిస్థితులను సృష్టిస్తోంది. వాతావరణ మార్పులు కూడా పులసపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గోదావరి వరదల సమయం, దాని తీవ్రతలో హెచ్చుమార్పులు వస్తున్నాయి. కొన్నిసంవత్సరాల్లో వరదలు ఆలస్యంగా రావడం, మరికొన్ని సందర్భాల్లో అతివృష్టి కారణంగా అసాధారణ ప్రవాహాలు ఏర్పడడం వంటి కారణాలు చేత చేపల వలస చక్రం దెబ్బతింటోంది. మత్స్య నిపుణుల అభిప్రాయం ప్రకారం సాధారణ వరద ప్రవాహంలో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో ఎదురీదగల పులస, అత్యంత ఉధృతమైన ప్రవాహాన్ని అధిగమించలేక వెనుదిరిగే అవకాశమూ ఉంటుంది. అలాగే సంతానోత్పత్తి కాలంలోనే విచక్షణారహితంగా చేపల వేట సాగుతోంది. గుడ్లు పెట్టడానికి నదిలోకి ప్రవేశించే చేపలను పెద్దఎత్తున పట్టడం వల్ల తదుపరి తరాల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. ప్రపంచంలోని అనేకదేశాల్లో ఇలాంటి వలస చేపల వేటపై సంతానోత్పత్తి కాలంలోపూర్తిస్థాయి నిషేధం అమలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రపంచంలో అత్యధిక హిల్సా చేపలు లభించే బంగ్లాదేశ్‌లో ఈ చేప అంతరించి పోకుండా ఉండటానికి పటిష్ట చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో నిర్మితం అవుతున్న పోలవరం ప్రాజెక్ట్‌వలన కూడా అత్యంత అరుదైన పులసల వలసకు ప్రధాన ఆటంకంగా మారుతుందని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ గుర్తించింది. ఈ సమస్య పరిష్కారానికై ఏర్పాటు చేయబడ్డ సెంట్రల్ ఇన్ల్యాండ్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ విలువైన సూచనలు చేసింది. ఈ సంస్థ చేసిన సూచనలు మేరకు ప్రాజెక్ట్‌వద్ద గోదావరి నదిలోవరద ప్రవాహం ఏ స్థాయిలో ఉన్నా పులసలు స్వేచ్ఛగా తిరిగేలా మూడు చోట్ల ఫిష్ ల్యాడర్ గేట్లను అమర్చడం జరిగింది. ఈ గేట్ల వలన నదిలో నీటిమట్టం గరిష్టంగా ఉన్నా, సాధారణంగా ఉన్నా, కనిష్టంగా ఉన్నా ఈ చేప ఎగువకు, దిగువకు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు అనుకూలంగా ఉంటాయి. డ్యామ్ అడ్డుగా ఉన్నప్పటికీ పులసలు ఎగువ ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెళ్లి సంతానోత్పత్తి జరుపుకోవడానికి ఈ వ్యవస్థ సహకరిస్తుంది. మొత్తం మీద ప్రపంచంలోనే "ఒక చేప జాతి సహజ వలస ప్రవర్తనను అధ్యయనం చేసి దాని స్వేచ్ఛకు విఘాతం కల్పించకుండా నిర్మిస్తున్న ఏకైక ప్రాజెక్టు పోలవరమేనని పర్యావరణ నిపుణులు స్పష్టంచేస్తున్నారు. చేపల సహజ సంచారాన్ని దృష్టిలో ఉంచుకొని ఫిష్ ల్యాడర్ల నిర్మాణం చేపట్టడం ఎంతైనా అభినందనీయమే. అయితే ఫిష్ ల్యాడర్ ఒక్కటి మాత్రమే దీనికి పరిష్కారం కాదు. నదికి జీవం ఇచ్చేది స్వచ్ఛమైన ప్రవాహమే. 'దాని కోసం ముందుగా సముద్రం నుంచి గోదావరిలోనికి చేపలు సురక్షితంగా చేరుకునే పరిస్థితులను కూడా ప్రభుత్వం కల్పించాలి. దానికి అత్యవసరంగా సముద్ర ముఖద్వారంలో ఉండే ఇసుక మేటలను శాస్త్రీయం గా తొలగించాలి. పరిశ్రమల వ్యర్థాలను పూర్తిగా శుద్ధిచేసిన తర్వాతే నదిలోకి విడుదల చేసేలా కఠినపర్యవేక్షణ ఉండా లి. అక్రమ రొయ్యల సాగును నియంత్రించాలి. సంతానో త్పత్తి కాలంలో పులస వేటపై తాత్కాలిక నిషేధం విధించి మత్స్యకారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి. పులస సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చి స్థానిక మత్స్యకారు లను భాగస్వాములను చేయాలి. గోదావరిలో పులస జనాభాపై ప్రతి ఏడాది శాస్త్రీయ సర్వే నిర్వహించి ప్రజలకు నివేదికలు విడుదలచేయడం వంటి చర్యలు చిత్తశుద్ధితో అమలు చేయాలి. ఒకసారి అంతరించిపోయిన జీవజాతిని జీవవైవిధ్యాన్ని తిరిగి తీసుకురావడం దాదాపు అసాధ్యం. అందువలన పులసను కాపాడుకోవడం అంటే కేవలం ఒక చేప జాతిని రక్షించడం మాత్రమే కాదు, గోదావరి నదీ సంస్కృతిని, జీవవైవిధ్యాన్ని, ప్రకృతి

MN 5 PAGE-GNT ffffff:MN 5 PAGE-GNT 01/01/2001 11:00 Page 1



గుంటూరు వార్త



# వైకాపా నాయకుల విమర్శలు అర్ధరహితం : మంత్రి అనగాని



**రేపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రం సుభిక్షంగా సశ్యశామలంగా ఉంటే గొడ్డలి పార్టీ నాయకులు అర్ధంపర్ధంలేని విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.శనివారం రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీకి రారని,చర్చకు రారని అదేమంటే ప్రతిపక్ష హోదా కావాలని అంటారని పేర్కొన్నారు.గతంలో ముగ్గురు ముఖ్యమంత్రులు నందమూరి తారకరామారావు,జయలలిత,నారా చంద్రబాబునాయుడు అసెంబ్లీ నుండి బయటకు వెళ్ళిపోయాక మరలా ముఖ్యమంత్రి అయ్యాక మాత్రమే వస్తామని చెప్పారని మంత్రి అనగాని సత్యప్రసాద్ గుర్తు చేశారు.11 సీట్లు వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు.భవిష్యత్‌లో ఆ పార్టీకి రాష్ట్రంలో పుట్టగతులు ఉండవని తెలిసే ఇలా వ్యవహరిస్తున్నారని అన్నారు.2029 ఎన్నికలలో కూడా ప్రతిపక్ష హోదాకే పరిమితమవ్వాలనే ఆలోచన ఆ పార్టీ వైఖరిలోనే కన్పిస్తున్నదని చెప్పారు.ఎప్పటికీ ప్రతిపక్ష హోదా రాదని బురదజల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని అనగాని సత్యప్రసాద్ హితవుపలికారు.

# 2100 మంది లబ్ధిదారులకు రూ.18 కోట్ల ఆర్థిక ప్రయోజనం : మంత్రి అనగాని



**రేపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో రేపల్లె నియోజకవర్గంలోని 2100 మంది లబి ్ధదారులకు రెండేళ్ళలో రూ.18 కోట్ల ఆర్థిక ప్రయోజనం సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు,ఎల్వోసీ పత్రాల రూపంలో లభించిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.శనివారం రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 76 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.1 కోటి 12 లక్షల విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి అనగాని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా సకాలంలో కష్టకాలంలో ఉన్న వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని తెలిపారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని అర్హులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## మంత్రి నాదెండ్ల పిలుపు



**తెనాలి ఆగస్ట్ 22(ప్రభాతవార్త):** తెనాలి పట్టణ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో, శనివారం జనసేన పార్టీ పిఏసీ ఛైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహార్ సమావేశం నిర్వహించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని మంత్రి సూచించారు. గత రెండేళ్లలో తెనాలి నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, 52 వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని అన్నారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించిన ఆర్జెడి, డీఈవో లు

**గుంటూరు విద్య ఆగస్టు 22 ప్రభాతవార్త :** పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జోన్-3 బి. లింగేశ్వర రెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి డా. షేక్ సలీం బాషా లు క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దుగ్గిరాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దుగ్గిరాల, కె.యస్.ఎం. ఉన్నత పాఠశాల తెనాలిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతక్కిపి.యం. శ్రీ హైస్కూల్, వీవర్స్ కాలనీ మంగళగిరిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంగలకుదురు లనుసందర్శిం చారు.క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు తమ బోధనా అనుభవాలను పరస్పరం పంచుకోవడం, ఉత్తమ బోధనా పద్ధతులను అవలంబించడం, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి. లింగేశ్వర రెడ్డి , జిల్లా విద్యాశాఖాధికారి డా. షేక్ సలీం బాషా పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర ప్రగతి కోసం ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి : మంత్రి అనగాని

**రేపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రేపల్లె నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు.శనివారం రూ.49 కోట్ల నిధులతో జరుగుతున్న రేపల్లె-తుమ్మల-గంగడిపాలెం డబుల్ లైన్ రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ నాణ్యత విషయంలో రాజీపడకుండా అభివృద్ధి పనులను పూర్తిచేయాలని చెప్పారు.ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నిర్ణీత గడువు లోపల రహదారి పనులు పూర్తిచేయాలని సూచించారు.రేపల్లె రూరల్ మండలంలోని ప్రజల చిరకాల స్వప్నమైన రేపల్లె-తుమ్మల-గంగడిపాలెం రహదారిని అన్ని హంగులతో త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చి రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపుతామని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీనిచ్చారు.కూటమి ప్రభుత్వ హయాంలోనే రేపల్లె నియోజకవర్గం అభివృద్ధి నెరవేరుతున్నదని ఆయన స్పష్టం చేశారు.



**ఇంటింటికీ తెలుగుదేశం..**

రేపల్లె పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం నిర్వహించారు.కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాల గురించి మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.ప్రజల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నదని అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

**ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికాహారం ఇవ్వాలి..**

పురపాలక సంఘంలోని 4వ వార్డు అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార నాణ్యత,సురక్షిత తాగునీటి వసతి,పరిసరాల పరిశుభ్రత,విద్యార్థుల హాజరు శాతం క్షుణ్ణంగా పరిశీలించారు .ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ఖచ్చితంగా అమలు కావాలని మంత్రి అనగాని ఆదేశించారు. పిల్లలకు,గర్భిణీలకు, బాలింతలకు సమతుల్య పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.అదే విధంగా చిన్నారుల శారీరక ఎదుగుదల నమూనాలు,పోషకాహార పంపిణీ రికార్డులు,కేంద్రంలోని మౌలిక వసతులను తనిఖీ చేశారు.సేవల్లో అలసత్వానికి తావులేకుండా చూసుకోవాలని నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ సిబ్బంది,అధికారులపై ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి చిన్నారుల వికాసానికి,గర్భిణీలు,బాలింతల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వివరించారు.ఆయా కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త అనగాని శివప్రసాద్,తెదేపా నాయకులు కొలసాని రాము,తాతా ఏడుకొండలు,వై.ధర్మతేజ,ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం సంక్షేమం,శాస్త్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత

## -రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి మనోహార్

కొల్లిపర,అగష్టు 22 ప్రభాతవార్త:

రైతుల సంక్షేమం..వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు..వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహార్ స్పష్టం చేశారు.శనివారం మండల పరిధిలోని వల్లభాపురం,మున్నంగి,పిడపర్రు,పిడపర్తిపాలెం గ్రామాలలో మంత్రి



మనోహార్ పర్యటించారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల అవసరాలను స్వయ ంగా తెలుకున్న మంత్రి ఆయా ప్రాంతాలలో సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు,అభివృద్ధి పనులను గుర్తించి సాధ్యమైన పనులకు ఆమోదం తెలిపారు.మిగిలిన సమస్యలు పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వల్లభాపురంలో జరిగిన కార్యక్రమంలో మనోహార్ మాట్లాడుతూ రైతుల శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తూ వ్యవసాయాధికారుల సూచనలు తీసుకుని పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని సూచించారుప్రజల సమస్యలను తెలువుకుని వాటి పరిష్కారానికి కృషి చేయటం ప్రజా ప్రతినిధుల భాద్యత అన్నారు.గ్రామ స్థాయి నుంచి..జిల్లా సా ్ధయి వరకు సమస్యలను తెలుసుకుని సంభంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వినియోగం అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధిక దిగుబడి కోసం అవసరానికి మంచి ఎరువులు వినియోగించటం వలన భూమి సారవంతతపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.భూమి ఆరోగ్యం..పంట నాణ్యత భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని సమతుల్య ఎరువులు వినియోగం శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు.ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు..వర్షపాతం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక సాగు ప్రణాళిక విషయంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,. ముఖ్యంగా వరిసాగుపై వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు.రైతులకు ఏదైనా సందేహం..లేదా సమస్య ఉంటే సమీపంలోని వ్యవసాధికారికారుల..గ్రామ సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని మంత్రి సూచించారు.ఎరువుల సరఫరాలో ఎక్కడైన సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.డిఏపీ సహ ఇతర ఎరువుల సరఫరాపై సంభందిత అధికారులతో సమీక్షించి రైతులకు ఇబ్బందులు లేకుండా



చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే గ్రామీణ ప్రాంతాలలో సాగు నీరు..త్రాగునీరు.రహదారులు..వంతెనలు,ఇతర మౌళిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకుని గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.కేవలం ఈ రోజు కోసం కాకుండా భావితరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి..ప్రజల ననమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నాదెండ్ల స్పష్టం చేసారు.తదనంతరం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు.. ప్రజా సమస్యలు ..సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్షించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలనిఆదేశించారు,కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరమణి,మండల ప్రత్యేక అధికారి అభినవ్,ఎంపీపీ భీమవరపు పద్మావతి, తహశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ,ఎంపీడీవో విజయలక్ష్మి,కూటమి నాయకులు వంగా సాంబిరెడ్డి,అడపా నారాయణరెడ్డి,ఆళ్ళ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో రెవెన్యూ ఉద్యోగులకు మెగా ఉచిత వైద్య శిబిరం

11



## స్వచ్ఛతలో వినుకొండను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం : చీఫ్‌విప్ జీవీ

11



## బీసీల సాధికారత తెదేపాతోనే సాధ్యం

6



# ప్రజల సంక్షేమం,ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు,ఆగస్టు 22,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ప్రజల సంక్షేమం, ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష ్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం 29వ, 30వ, 34వ, 36వ డివిజన్ల పరిధిలో రూ.4.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజల నుంచి ఎన్నో ఏళ్లుగా వస్తున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ సందర్భంగా 30వ డివిజన్ ఏటి అగ్రహారంలోని 15వ, 16వ, 20వ లైన్లలో సీసీ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణానికి



రూ.68.80 లక్షలు, 8వ లైన్ నుంచి శ్రీరామ్‌నగర్ రోడ్ వరకు సీసీ రోడ్డు, సీసీ డ్రెయిన్, ఆర్‌సీసీ కల్వర్టుల నిర్మాణానికి రూ.99.99 లక్షలు, 10వ లైన్ నుంచి 13/బి లైన్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.18 లక్షలు మంజూరయ్యాయి.29వ డివిజన్ బండ్లబజార్‌లో సీసీ డ్రెయిన్ నిర్మాణానికి రూ.8 లక్షలు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.9.40 లక్షలు, రామిరెడ్డినగర్ 3వ, 4వ లైన్ విస్తరణ ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు, ఇస్కాన్ టెంపుల్ రోడ్ తూర్పు వైపున ఏటి అగ్రహారం 4వ లైన్ నుంచి ఎన్‌ఆర్‌టీ రోడ్ వైపు సీసీ డ్రెయిన్ నిర్మాణానికి రూ.80 లక్షలు, భవానీపురం 1వ, 5వ లైన్లలో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టుల నిర్మాణానికి రూ.45 లక్షలు వెచ్చించనున్నారు. ఈ పనుల మొత్తం అంచనా వ్యయం రూ.3.69 కోట్లు.అదేవిధంగా 34వ డివిజన్‌లో కోబాల్డ్‌పేట ప్రధాన రహదారి నుంచి అశోక్‌నగర్ 4/5వ లైన్ వరకు, కోబాల్డ్‌పేట 5వ లైన్, బ్రాడీపేట 2/21 మరియు 2/19 క్రాస్ రోడ్లలో సీసీ డ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టుల నిర్మాణానికి రూ.51.07 లక్షలు కేటాయించారు.36వ డివిజన్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులతో శ్యామలనగర్ విస్తరణ ప్రాంతంలో స్కైలార్క్ అపార్ట్‌మెంట్ నుంచి శ్యామలనగర్ 1వ లైన్ వరకు, ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం వెనుక ప్రాంతంలో మరడి హౌస్ నుంచి 1బి లైన్ వరకు, అలాగే సాయినగర్ 1వ లైన్ మరియు క్రాస్ రోడ్ దక్షిణ భాగంలో సీసీ డ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టుల నిర్మాణానికి రూ.50 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ వర్షాకాలంలో తరచూ ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులకు ప్రాధాన్యత ఇచ్చామని, టెండర్లు పూర్తయినప్పటికీ గత కాంట్రాక్టర్ల వైఫల్యం, కొందరు కాంట్రాక్టర్లు బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్లడం వంటి కారణాలతో నిలిచిపోయిన పనులను ఇప్పుడు వేగవంతం చేస్తున్నామని చెప్పారు.గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రాధాన్యత కలిగిన అభివృద్ధి పనులన్నింటినీ ముందుకు తీసుకెళ్తున్నారని, అందులో భాగంగానే ఈరోజు దాదాపు రూ.4.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమం, వారు నివసించే ప్రాంతాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని గళ్ళా మాధవి గారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా "హ్యాపీ - హెల్తీ - వెల్తీ ఫ్యామిలీ" లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కూడా ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజలకు చేరువవుతోందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని, సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్నామని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులందరికీ లబ్ధి చేకూర్చుతున్నామని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ ఇప్పటికే సిద్ధమవుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు వెల్లడించారు. గత రెండు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం అందించిన రెట్టింపు సంక్షేమం, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ తరఫున ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామని చెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రజల మద్దతు కూటమి ప్రభుత్వానికి లభిస్తోందని పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో కూడా ప్రజల ఆశీస్సులతో మంచి ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి నాయకత్వంలో మంచి మేయర్, మంచి కార్పొరేటర్లను ప్రజలకు అందించి నగరాభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూడా సమ్మె ఉధృతం...

**నిరసన గళం.. సంఘీభావ బలం..**
**ప్రభుత్వం స్పందించే వరకు వెనక్కి తగ్గం...**
**13వ రోజుకు చేరిన రాష్ట్రవ్యాప్త సమ్మె..**
**గుంటూరులో కొనసాగిన నిరసనలు..**
**ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్న జూనియర్ వైద్యులు..**

**గుంటూరు మెడికల ,ఆగస్టు 22,(ప్రభాతవార్త )** జూనియర్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మె 13వ రోజుకు, మూడో దశ ఆందోళన ఆరో రోజుకు చేరుకుంది. గుంటూరు వైద్య కళాశాలకు చెందిన రెసిడెంట్ వైద్యులు, ఇంటర్న్‌లు గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలోని సూపరింటెండెంట్ కార్యాలయం సమీపంలో



శాంతియుత నిరసన కొనసాగించారు.ఉదయం స్వచ్ఛంద రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ వైద్య సేవల రిజిస్ట్రార్ సంఘం, వైద్య పరిశోధన మరియు పరిశ్రమల సంఘం ప్రతినిధులు నిరసన ప్రదేశాన్ని సందర్శించి రెసిడెంట్ వైద్యులు, ఇంటర్న్‌లకు సంఘీభావం తెలిపారు.అలాగే ప్రజలు, ఆందోళనలో పాల్గొంటున్న వారితో "ఈ సమ్మె గురించి ఒక్క మాటలో ఏమి చెప్పాలనుకుంటున్నారు? వంటి ప్రశ్నల ద్వారా పరస్పర చర్చలు నిర్వహించారు. సమ్మెపై ప్రజల అవగాహన, స్పందనను తెలుసుకునే కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల సంఘం ప్రతినిధులు కూడా నిరసన ప్రదేశాన్ని సందర్శించి జూనియర్ వైద్యుల న్యాయబద్ధమైన డిమాండ్లకు మద్దతు ప్రకటించారు.అనంతరం జూనియర్ వైద్యులు నినాదాలు చేస్తూ, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు ఐక్యంగా, శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో అర్థవంతమైన చర్చలు జరిపి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని వారు కోరారు.

# జీఓ నెం.20పై కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల అభ్యంతరం

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్22, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల బృందం ప్రభుత్వం విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెం.20పై అభ్యంతరం వ్యక్తంచేశారు. 15-20 ఏళ్ళుగా తాము పనిచేస్తున్నా కూడా తమ సర్వీస్‌ను పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ తుదిజాబితాలో తమకు అర్హత కల్పించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. వర్సిటీ వద్ద తాము చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 30వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష్య, ఉపాధ్యక్షులు డాక్టర్ తిరుమలరావు, డాక్టర్ పి.రవి, కోశాధికారి డా. తౌసిఫ్‌లు తమ సమస్యల పరిష్కారం కోసం 30రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామన్నారు. వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ గతంలో ఆమోదించిన యూజిసి పే స్కేల్‌ను వెంటనే మాకు వర్తింప చేయాలన్నారు. మా సేవలను ప్రభుత్వ ఉత్వర్వుల ప్రకారం పాలకమండలిలో మా సమస్యలపై చర్చించి తమ సర్వీసులను క్రమబద్ధీకరించి మాకు న్యాయం చేయాలని విన్నవించారు. తమ వేతనాల పెంపుకోసం నియమించిన కమిటీ సిఫార్సులను అమలుచేయాలని విజ్ఞప్తిచేశారు. మినిమం టైంస్కేల్ అమలుచేసి తమకు సహకరించాలని కోరారు. జీఓం ఎంఎస్ నెం.114 ప్రకారం అర్హులైన తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, జీఓఎంఎస్. నెం.46 ప్రకారం యూజిసి పే స్కేల్స్ వర్తింపచేయాలని కోరారు.

## మైనింగ్‌తో ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయి...

**భూములు ఇచ్చిన రైతులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు నెరవేర్చలేదు**



**కారంపూడి,ఆగస్టు 22 (ప్రభాతవార్త)** 'శ్రీ సిమెంట్ కర్మాగారం మైనింగ్ తో ఇళ్లకు పగుళ్లు వచ్చి దెబ్బతింటున్నాయని మండలంలోని కాచవరం, ఇన ుప రాజు పల్లె గ్రామాల చెందిన రైతులు శనివారం శ్రీ సిమెంట్ మైని ంగ్ వద్ద ధర్నా చేశారు. రైతులు శ్రీ సిమెంట్ యాజమాన్యానికి భూములు ఇచ్చే సమయంలో గ్రామానికి చెందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి హామీని నెరవేర్చడంలో నిరక్ష ్యంగా ఉన్నారని గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు చదువుకొని ,భూమి లేక ఉద్యోగాలు కరువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. శ్రీ సిమెంట్ కర్మగారంతో ఇబ్బందులు ఉన్నాయని తెలిసిన పిల్లల ఉద్యోగాల కోసం తమ భూములు ఇచ్చామనే తప్ప స్వార్ధ ప్రయోజనాల కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ ను తక్షణమే నిలిపివేయకపోతే తమ ఇళ్ళను కూడా యాజమాన్యం కొనుగోలు చేసుకోవాలని వారు నిరుత్సా హంతో తెలిపారు. మైనింగ్ వల్ల ఇలా జరుగుతున్న నష్టంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధిత రైతులకు న్యాయం చేయాలని రైతుల కోరుతున్నారు.

# బీసీల సాధికారత తెదేపాతోనే సాధ్యం

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**వెల్దుర్తి ( ఆగస్టు 22 ప్రభాతవార్త )**వెల్దుర్తి బీసీల సాధిక ారిత మరియు సంక్షేమం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యప డుతోందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మ నందరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నాం ా చంద్ర బాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ప్రకటించి, వారికి రాజకీయ ప్రా ధాన్యత కల్పించారని ఆయన గుర్తు చేశారు. శనివారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామానికి చెందిన ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన 10 కుటుంబాలు వైఎస్సా ర్సీపీని వీడి టీడీపీలో చేరాయి. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వారికి పార్టీ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ సీనియర్ నాయకులు కళ్ళం రామాంజి రెడ్డి, కుర్రి శివారెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ వజ్రాల మల్లయ్య ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. బీసీ సామాజికవర్గాలకు టీడీపీ ఇస్తున ్న ప్రాధాన్యత, చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసే తాము పార్టీలో చేరినట్లు చేరిన నాయ ుకులు తెలిపారు.తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో ఏసుబోయిన మన్నెయ్య, గడిగుంట్ల వెంకటేశ్వర్లు, హనుమయ్య, రవీంద్రబాబు,



ప్రసాదు, గండూరి చినమల్లయ్య కుటుంబాల సభ్యులు మరియు స్థానిక శ్రేణులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభం

**పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ షేక్ జానీ భాష.**



**మాచర్ల టౌన్ ఆగస్టు 22 ప్రభాతవార్త:**18 సంవత్స రాలు పూర్తి చేసుకున్న ప్రతి యువకుడు,యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును ఆయుధంగా వినియోగించుకోవాలని పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ షేక్ జానీ భాష పిలుపునిచ్చారు.శనివారం మాచర్ల పట్టణంలోని 26వ వార్డు,బూత్ నంబర్-58 పరిధిలో కొత్త ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటు హక్కు లేని యువతను గుర్తించి వారి పేర్లను కొత్తగా ఓటరు జాబితాలో నమోదు చేయించారు.01 అక్టోబర్ 2008 లేదా అంతకుముందు జన్మించిన వారు కొత్త ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు. బూత్ నంబర్-58 పరిధిలో ఎవరైనా కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకుంటే వచ్చే రెండు రోజుల పాటు స్థానిక అప్పర్ ప్రైమరీ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో సంబంధిత బీఎల్ఓకు దరఖాస్తు ఫారం సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,బీఎల్ఓలు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం



**అచ్చంపేట: ఆగస్టు 22 (ప్రభాతవార్త)** అచ్చంపేట జెడ్పీహెచ్ పాఠశాలలో అంగన్‌వాడీ టీచర్లకు జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని కేఆర్‌పీ (కీ రిసోర్స్ పర్సన్) ఎం. గురుబ్రహ్మం సందర్శించి, శిక్షణలోని అంశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎన్. మాణిక్యమ్మ, కె. పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు పి. నాగమల్లేశ్వరరావు, కె. నాగరాజు, పి. బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు శిక్షణలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా కదిలి విజయం సాధిద్దాం



**అచ్చంపేట, ఆగస్టు 22:** రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. శనివారం అచ్చంపేటలో మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ అభ్యర్థులను పోటీలో నిలిపి, విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఎన్నికల సమయంలో"సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని నంబూరు శంకరరావు విమర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అచ్చంపేట మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగాడాక్టర్ పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు

**అచ్చంపేట ఆగస్టు 22 (ప్రభాత వార్త):**డాక్టర్ పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అచ్చంపేటలోని ఆంజనేయస్వామి విగ్రహం సెంటర్‌లో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంధం కోటేశ్వరరావు పాల్గొని చిరంజీవి గురించి పలు విషయాలను తెలియజేశారు. అనంతరం చిరంజీవి అభిమాన సంఘం నాయకులు తిరువాయిపాటి ఆంజనేయులు మాట్లాడుతూ.. చిరంజీవి అంచలంచెలుగా ఎదుగుతూ సమాజ సేవలోనూ ముందుండి, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎంతోమందికి రక్తదానం చేయించి ప్రాణదానం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాసరావు, రంగిశెట్టి నరసింహారావు, నీలం ప్రసాదు, డాక్టర్ సింగారపు వెంకటేశ్వరరావు, కొమరాల రమేష్, కిలారి ఆంజనేయులు, గాజుల అనిల్‌కుమార్, కూనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొని మిఠాయిలు పంపిణీ చేశారు.



## చిన్నం మణి బాబు జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల.



**ముప్పాళ్ళ ఆగస్టు 22 ప్రభాత వార్త:**ముప్పాళ్ళ మండలం నార్నెపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిన్నం మణి బాబు జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త ..డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెంచు కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**ఐ ఆర్ డి ఎస్ ఆధ్వర్యంలో వైద్య సేవలు**

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న చెంచు ప్రజలు**

**అమరావతి, ఆగస్టు 22:** చెంచు సమాజ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అమరావతి చెంచు కాలనీలో ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్లోరియా డెయి రీజియన్ - పల్లొట్టైన్ ఫాదర్స్ అండ్ బ్రదర్స్, విజయవాడ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐఆర్డీఎస్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.గ్లోరియా డెయి రీజియన్ ప్రాంతీయ రెక్టర్ వెరీ రెవ. ఫాదర్ బాలాజీ బోయల్లా ప్రోత్సా హం, మార్గదర్శకత్వంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. గిరిజన మరియు వెనుకబడిన వర్గాలకు ఆరోగ్య సేవలను చేరువ చేయాలనే లక్ష ్యంతో ఐ ఆర్ డి ఎస్ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని పేర్కొన్నారు.శిబిరంలో వైద్యులు చెంచు సమాజ సభ్యులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, బీపీ, షుగర్, గుండె సంబంధిత ప్రాథమిక పరీక్షలు, అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. మహిళలకు ప్రత్యేక ఆరోగ్య సేవలతో పాటు పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని ఫాదర్ వినోద్ అమర్లపూడి సమన్వయం చేశారు. ఐ ఆర్ డి ఎస్ సిబ్బంది శకుంతల దేవి, జయమ్మ, అనిత, ప్రసాద్తో పాటు పలువురు వాలంటీర్లు వైద్య శిబిరం విజయవంతం కావడానికి సేవలందించారు. ప్రజలకు రిజిస్ట్రేషన్, ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ తదితర కార్యక్రమాల్లో వారు సహకరించారు.సందర్భంగా ఫాదర్ వినోద్ అమర్లపూడి మాట్లాడుతూ,"చెంచు సమాజ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను వారి నివాస ప్రాంతంలోనే అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించాం. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఐఆర్డీఎస్ ద్వారా చెంచు సమాజ సమగ్ర అభివృద్ధి కోసం ఆరోగ్యం, విద్య మరియు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం" అని తెలిపారు.వైద్య శిబిరానికి చెంచు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరం ద్వారా అనేక మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు, అవసరమైన మందులు పొందారు.ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన వైద్యులు, సిబ్బంది, వాలంటీర్లు మరియు చెంచు సమాజ ప్రతినిధులకు ఐఆర్డీఎస్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.మీ ఆరోగ్యం - మా లక్ష్యం.. ఆరోగ్యకరమైన సమాజం కోసం మా నిబద్ధత" అనే సందేశంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి (ఆగస్టు 22, ప్రభాతవార్త):** సత్తెన పల్లి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి నియో జకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్షీ ్మనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కన్నా దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు అందజేశారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన ఎమ్మెల్యే కన్నా, వారి సమస్యలను సావధానంగా విని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా గృహాలు, పింఛన్లు, వైద్యం తదితర అంశాలకు సంబంధించిన సమస ్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుక వచ్చారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చుని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాలాజీ స్వీట్స్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి (ఆగస్టు 22, ప్రభాతవార్త):** సత్తెనపల్లి పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో బాలాజీ స్వీట్స్ వారి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగ ుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్షీ ్మనారాయణ హాజరై నూతన గృహ యజమ ానులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యు లను ఆశీర్వదించి, నూతన గృహంలో సుఖస ంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ స్థాయిల్లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి (ఆగస్టు 22, ప్రభాతవార్త):** సినీరంగ ంతో పాటు ప్రజాజీవితం, సామాజిక సేవా రంగాల్లో ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన ప్రముఖ సినీ నటులు, పద్మవిభూషణ్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలను సత్తెనపల్లి పట్టణంలోని ప్రజావేదిక వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచార ు.సినీరంగంలో తనదైన ముద్ర వేసిన చిరంజీవి, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొ న్నారు .కార్యక్రమ ంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల స్థాయిల్లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి రంగా కాలనీలో పోలీసుల కార్డన్ సెర్చ్

**స్థానిక ఎన్నికల నేపథ్యంలో విస్తృతంగా తనిఖీలు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**



**సత్తెనపల్లి (ఆగస్టు 22, ప్రభాతవార్త):** సత్తెనపల్లి పట్టణంలోని రంగా కాలనీలో డీఎస్పీ ఎం.వి.కె. కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు తెల్లవారుజాము నుంచే పోలీసులు విస్తృతంగా సోదాలు, తనిఖీలు చేపట్టారు.ఈ కార్డన్ సెర్చ్‌లో నలుగురు సీఐలు, తొమ్మిది మంది ఎస్ఐలు, 90 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలోని ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా డీఎస్పీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎక్కడైనా గొడవలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటే ప్రజలు వెంటనే 100 లేదా 112కు సమాచారం అందించాలని సూచించ ారు. ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, గతంలో పలు కేసుల్లో ఉన్న వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు.ఎవరైనా చట్టవిర ుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో గొడవలకు పాల్ప డినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావ రణాన్ని కొనసాగించేందుకు సహకరించాలని కోరారు.

## రాజకీయాలకు అతీతంగా కులాల ఉన్నతి పాటుపడాలి

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**మాచర్ల టౌన్ ఆగస్టు 22 ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా కులాల ఉన్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం స్థానిక మున్సి పల్ కార్యాలయంలో వడియ రాజులు, నూరుబా షా, గౌడ, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాల పెద్దలతో వారి యొక్క సమస్యలపై సమీక్షించారు. అనంతరం ఆయా సామాజిక వర్గాల వినతి మేరకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు స్థలం కేటాయిస్తారని హామీ ఇచ్చారు. స్మశాన వాటికలకు సైతం భూ సేకరణ జరుగుతుందని చెప్పారు. స్థలాలు కేటాయింపుతో పాటు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలను ప్రభుత్వం నగదు సాయం అందిస్తోందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సామాజికవర్గాల పెద్దలు,కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## వృద్ధుల పట్ల జాగ్రత్తలు వహించాలి

**పెదకూరపాడు ( ఆగస్టు 22 ప్రభాతవార్త )** జీవితంలో కష్టనష్టాలను అనుభవించి, తమ పిల్లలను అభివృద్ధి పదంలో నడిపించిన తల్లిదండ్రుల పట్ల పిల్లలు అజాగ్రత్తగా ఉండరాదని వైయస్సా ర్సీపి నాయకులు, గారపాడు మాజీ సర్పంచ్ గణేష్ మాధవరావు అన్నారు. పాటిబండ్ల గ్రామంలో శనివారం పెదకూరపాడు జడ్పిటిసి కంకణాల స్వర్ణకుమారి భర్త, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంకణాల శివాజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి మాధవరావు కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాధవరావు మాట్లాడుతూ వృద్ధులు చిన్నపిల్లలాంటి వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సి న బాధ్యత యువతపై ఉందన్నారు. వృద్ధులు పట్ల, అనాథల పట్ల కారుణ్య ఆశ్రమం చూపుతున్న శ్రద్ధ ఆదర్శనీయమని కొనియాడారు. అనంతరం పలు వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సి పి నాయకులు ముప్వ హరిబాబు,ఆశ్రమం మేనేజర్ రాము, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మోగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**గురజాల, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆనిగ్రేసన వృద్ధాశ్రమంలో శనివారం కాపు జేఏసీ యూత్ వింగ్ గొబ్బూరి నాగేశ్వరరావు (పెద్ద) ఆధ్వర్యాన డాక్టర్ పద్మభూషన్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సినీ ప్రస్థానంలో తెలుగు చిత్ర పరిశ్రమ నంబర్ వన్ హీరోగా 20 యేళ్లపాటు కొనసాగిన ఏకైక స్టార్ మెగాస్టార్ అని, బ్లడ్ బ్యాంకుతో ఎంతో మందికి రక్తదానం చేసిన మహోన్నత వ్యక్తి చిరంజీవి అంటూ కొనియాడారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశ్వారు. ఈ కార్యక్రమంలో కటికల అంకారావు, అడపా శ్రీనివాసరావు, శరమాల హనుమంతురావు, నేలవల్లి బొల్లయ్య, కటకం అంజి, నారాయణభట్ల సుబ్రహ్మణ్యం, కోరే హనుమంతురావు, చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.



## స్వచ్ఛాంధ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల టౌన్ ఆగస్టు 22 ప్రభాతవార్త:** స్వచా ్ఛంధ్రతోనే ప్రజల సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సి పాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రారంభించారు.వడ్డె ఓబన్న సెంటర్ లో చీపిరి చేతబట్టి రోడ్లను శుభ్ర పరిచారు. అనంతరం 18వ వార్డులో ఇంటింటికీ తిరిగి,పారి శుద్ధ్య పనులను పరిశీలించారు.ప్రజల వద్ద నుంచి సేకరిస్తున్న ఘన వ్యర్థాలను పరిశీలించారు.ప్రజల ఇళ్లకు నేరుగా వెళ్లి,వారి సమస్యలను,మున్సి పల్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్థానిక పంప్ హౌస్ ను సందర్శించి,అమృత్ స్కీం పథకం అమలుకు తరలించిన పైపులను పరిశీలించారు.మున్సి పల్ శాఖ క్వారీలోని నీటి మట్టాని ్న,పంపు హౌస్ లోని మోటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ వేణుబాబ ు,పల ్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీ షేక్ జానీ భాష,కజ్జం సైదయ్య,పోలూరి నరసింహా రావు,కొమెర దుర్గారావు,అనంత రాములు,వజ్రం నాయక్, సంబోజు వేణు,పెద్ద అంజి,చిన్న అంజి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చక్కని విద్యా బోధన అందించాలి

**కారంపూడి (ఆగస్టు 22, ప్రభాతవార్త):** విద్యార్థులకు చక్కని విద్య బోధన అందించాల్సి న అవసరం ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాశాఖ అధికారి రవి కుమార్ అన్నారు. శని ారం కారంపూడి లోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్, ఒప్పిచర్ల గ్రామ ాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు చక్కని బోధ ్న అందించాలని అన్నారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం తప్పని సరిగా నేర్పించాలని అనా ్నరు. విద్యార్థులు డ్రాప్పు లేకుండా చూసుకోవాలనే అన్నారు. పిల్లలందరూ పాఠశాలకు వచ్చే వి ధంగా చూసుకోవాల్సి న బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. రాబోయే పదవ త రగతి పరీక్ష ఫలితాలలో ప్రతి విద్యార్థి నూటికి నూరు శాతం ఉత్తీర్లయ్యే విధంగా చూసుకోవాల్సి న బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివ శేషరెడ్డి పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అధికారుల స్పందనతోనే సమస్యల పరిష్కారం

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**మాచర్ల టౌన్ ఆగస్టు 22 ప్రభాతవార్త**

:అధికారుల స్పందనతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.శనివారం స్థానిక మున్సి పల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొని,ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి,పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, గ్రౌండ్ లెవల్లో అధికారులు పరిష్కరాల మార్గాలు చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ వేణుబాబు,కజ్జం సైదయ్య,టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్,అన్వర్, జనసేన మాచర్ల మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## ఎస్సీ,ఎస్టీ,దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం

జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా సింహ



**నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా సింహ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని పి జి ఆర్ ఎస్ హాలులో ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల (గ్రీవెన్స్)ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సంజనా సింహ మాట్లాడుతూ (గ్రీవెన్స్) లో అందిన ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అభిప్రాయానికి ప్రాధాన్యతనిస్తూ పిజిఆర్ఎస్ సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్నామని, సేవల పొందిన అనంతరం క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి అభిప్రాయాలను నమోదు చేయాలని సంయుక్త కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోడి పందాల జూదరులు అరెస్టు



**నరసరావుపేట క్రైమ్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కోడి పందాలు ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు నరసరావుపేట రూరల్ ఎస్సై చల్లా కిషోర్ శనివారం తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు ఇస్సప్పలెం గ్రామ సమీపంలో కోడి పందాలు ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుంచి రూ.7,200 నగదు, రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కోడి పందాలు, పేకాట వంటి జూద క్రీడలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గ్రూప్1 అక్రమాల పై మాజీ సీఎం జగన్ సమాధానం చెప్పాలి : ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ



**వినుకొండ, ఆగస్ట్22,ప్రభాతవార్త:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ గ్రూప్1 పరీక్షల నిర్వహణ మూల్యాంకనంలో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని దీనిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్,సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వెల్లటూరు రోడ్డులోని ఫైర్ స్టేషన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన అగ్నిమాపక వాహనాలను జీ.వీ.డీసీసీబీ మక్కెనతో కలిసి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో జీ.వీ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ గ్రూప్1 వంటి అత్యంత ప్రతిష్ఠాత్మక పరీక్షల కోసం నిరుద్యోగ యువత సంవత్సరాల తరబడి కష్టపడి చదువుతారని వారి తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లల భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుంటారని పేర్కొన్నారు. అలాంటి అభ్యర్థుల ప్రతిభకు అన్యాయం జరగడం బాధాకరమన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో ఏం జరిగిందో ప్రజలకు పూర్తి నిజాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. గ్రూప్1 పరీక్ష పత్రాల మూల్యాంకనం అత్యంత అనుభవం,అర్హత కలిగిన నిపుణులతో జరగాల్సి ఉండగా, వాచ్‌మెన్స్,ప్లంబర్లు వంటి అనర్హ వ్యక్తులను మూల్యాంకన ప్రక్రియలో ఉపయోగించారన్న ఆరోపణలు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయని జీవీ పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ చైర్మన్‌ను పక్కనపెట్టి కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారో అప్పటి ప్రభుత్వ పెద్దలకు తెలియకుండానే ఇంత కీలకమైన వ్యవస్థలో ఇలాంటి పరిణామాలు జరిగాయా అని జీవీ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో అధికారుల పాత్రతో పాటు దాని వెనుక ఎవరున్నారన్న అంశం కూడా పూర్తిగా బయటకు రావాల్సి ఉందన్నారు. ఏపీపీఎస్సీ వ్యవహారానికి సంబంధించి వివాదాలలో వెలుగులోకి వస్తున్న అంశాలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై ఉందన్నారు. ఏపీపీఎస్సీ వ్యవహారంపై అసెంబ్లీ సభకు రావడం లేదా అని జీవీ ప్రశ్నించారు. అసెంబ్లీకి దూరంగా ఉండటం ద్వారా ప్రజలు అడుగుతున్న ప్రశ్నల నుంచి తప్పించుకోలేరన్నారు. ప్రస్తుతం మెగా డీఎస్సీ నియామకాలపై జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపణలు చేయడం ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నమేనని జీవీ విమర్శించారు. ఏపీపీఎస్సీకి,డీఎస్సీకి ఉన్న తేడా ఏమిటో తెలియకుండానే రాజకీయ ప్రయోజనాల కోసం రెండింటినీ కలిపి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెరిట్,నిబంధనలు, న్యాయపరమైన ప్రక్రియకు కట్టుబడి వేలాది ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టిందని జీవీ తెలిపారు. కోర్టు కేసులు, ఇతర అడ్డంకులను అధిగమిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. స్పోర్ట్స్ కోటా సహా ప్రతి విభాగంలో నిబంధనలకు అనుగుణంగా నియామకాలు చేపడుతుంటే వాటిపై రాజకీయ దురుద్దేశంతో ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఏపీపీఎస్సీపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పకుండా డీఎస్సీపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేశ్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గ్రూప్1 వ్యవహారంలో విచారణ ద్వారా పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాలని,అవకతవకలకు పాల్పడినట్లు చట్టపరంగా తేలిన వారు ఎంతటి స్థాయిలో ఉన్నా వారిని వదిలిపెట్టకూడదని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని జీవీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో ఎమ్మెల్యే అరవిందబాబు భేటీ



**నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిర్వేషన్లు కల్పిస్తూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం జీవో నంబర్ 105 ను జారీ చేయడంపై నరసరావుపేట ఎమ్మెల్యే, బీసీ శాసనసభ కమిటీ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణం రాజును కలిసి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం మరింత పెంచే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రాధాన్యమైనదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నూతనంగా అమలు చేయనున్న రిర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్‌పర్సన్ పదవుల్లో బీసీలకు 34 శాతం రిర్వేషన్లు కల్పించే విధానం అమల్లోకి రానుంది. పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు.మున్సిపల్ చైర్మన్‌లు, మేయర్ల ఎన్నికల్లో ప్రజలు నేరుగా ఎన్నుకునే విధానాన్ని కూడా ప్రభుత్వం ప్రతిపాదించింది. రాష్ట్రంలోని ప్రస్తుత జిల్లాల ప్రాతిపదికన జిల్లా పరిషత్‌ల సంఖ్యను 13 నుంచి 28కు పెంచే అంశానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలను త్వరితగతిన నిర్వహించడం ద్వారా కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పేర్కొన్నారు . ఈ ఏడాది అక్టోబర్ నాటికి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అదేవిధంగా నామినేటెడ్ పదవుల్లోనూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అరవిందబాబు పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలు ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బీసీలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజలకు స్వచ్ఛమైన,ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అవిందబాబు అన్నారు. శనివారం నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. చీపురు పట్టి కార్మికులతో కలిసి పనిచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటి పర్యావరణ పరిక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గతంలో సమస్యాత్మకంగా ఉన్న డంపింగ్ యార్డులను సైతం అభివృద్ధి చేసి పరిశుభ్రమైన వాతారణాన్ని కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆలోచనలకు అనుగుణంగా డంపింగ్ యార్డుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ఒకప్పుడు సమస్యగా కనిపించిన ప్రాంతాలను ఇప్పుడు పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అందరం కలిసికట్టుగా పనిచేస్తే అసాధ్యం ఏదీ లేదు అనడానికి నరసరావుపేట మున్సిపాలిటీ పనితీరే నిదర్శనమని అరవింబాబు అన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్, అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ కార్మికులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల స్వచ్ఛత కార్యక్రమాలు విజవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు.నరసరావుపేట మున్సిపాలిటీకి స్టార్ రేటింగ్ రావడంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల కృషి కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతిరోజూ ఎండ, వానలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలను అభినందించారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. స్వచ్ఛమైన నరసరావుపేట నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే డా.చలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.




## ప్రజా సమస్యలకు వేదికగా నిలవాలి
### మండల రెవెన్యూ అధికారి ఎస్. సరోజ

**అచ్చంపేట, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** అచ్చంపేట మండల కేంద్రంలో ˇవార్త దినపత్రిక స్థానిక నూతన కార్యాలయాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. వార్త అచ్చంపేట మండల విలేకరి కమల్ భాష ఆధ్వర్యంలో, మండల రెవెన్యూ అధికారి ఎస్. సరోజ సమక్షంలో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ˇవార్త బ్యూరో ఇన్‌చార్జి ఎం. అల్లూరి రెడ్డి కూడా హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు



కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రజలకు, అధికార యంత్రాంగానికి మధ్య వారధిగా పనిచేస్తూ అచ్చంపేట మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సామాజిక అంశాలను సమగ్రంగా ప్రజలకు చేరవేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలకు ˇవార్త కార్యాలయం వేదికగా నిలవాలని పేర్కొన్నారు.

కార్యక్రమానికి అచ్చంపేట మండల కాపు సంఘం అధ్యక్షుడు గంధం కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకుడు గొల్లమూడి చందు, పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొమరాల రమేష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె. సైదా కమాల్, వినియోగదారుల ఫోరం జిల్లా కార్యదర్శి చిన్న బాచ్చా సాహెబ్, మైనారిటీ నాయకురాలు ఎస్.కె. ప్యారీ తదితరులు హాజరై కార్యాలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అచ్చంపేటకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన కార్యాలయం ద్వారా అచ్చంపేట మండలంలోని గ్రామీణ ప్రాంతాల వార్తలకు మరింత ప్రాధాన్యం లభిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## అంతర్జాతీయ ఏరోస్కాటోబాల్‌లో మోక్ష రామ్ చరణ్ ప్రతిభ



**నరసరావుపేట టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** నేపాల్‌లోని పోఖరాలో జరిగిన 2026-27 ఇండో-నేపాల్ అండర్-14 ఏరోస్కాటోబాల్ చాంపియన్‌షిప్‌లో నరసరావుపేట కేరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి కాకర్ల మోక్ష రామ్ చరణ్ భారత్ తరఫున పాల్గొని సత్తా చాటాడు. ఆగస్టు 19 నుంచి 21 వరకు జరిగిన పోటీల్లో ఒక గోల్డ్, రెండు సిల్వర్, రెండు బ్రాంజ్ పతకాలు సాధించి మొత్తం ఐదు పతకాలు కైవసం చేసుకున్నాడు. అతని విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కోచ్‌లు అభినందనలు తెలిపారు. కోచ్‌లు ఫిరోజ్, కాజాబి అందించిన శిక్షణ మోక్ష విజయానికి దోహదపడింది.

## శ్రావణమాసంలో అమ్మవారికి కుంకుమార్చన పూజలు

**యడ్లపాడు, అగస్టు 22, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం పురస్కరించుకుని సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు అమ్మవారి అనుగ్రహం పొందాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం మహిళా భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.




## పైప్‌లైన్ పనులను వేగవంతం చేయండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశం

**చిలకలూరిపేట, అగస్టు 22, ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని కబేళా బజార్, మోమిన్ బజార్, గుర్రాలచావడి తదితర ప్రాంతాల్లో పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సుమారు ఐదు రోజుల పాటు పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడంతో, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు యుద్ధప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందజేస్తున్నారు.స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు జాతీయ రహదారి విజయ బ్యాంక్ సమీపంలో పైప్‌లైన్ పునరుద్ధరణ పనులను మున్సిపల్ యంత్రాంగం వేగవంతం చేసింది. పనుల పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ డిఈ రహీం మాట్లాడుతూ, మరమ్మతు పనులను మరో రెండు రోజుల్లో పూర్తి చేసి సాధారణ పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు. మోమిన్ బజార్, కబేళా బజార్ వాటర్ ట్యాంక్ పరిధిలోని ప్రజలకు ఎటువంటి తాగునీటి కొరత రాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు



## గోపిరెడ్డిని ఘనంగా సన్మానించిన అంజయ్య,మంగమ్మ దంపతులు

**నరసరావుపేట, ఆగస్టు 22, (ప్రభాతవార్త):** గుంటూరు రోడ్డులోని వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో శనివారం ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.పల్నాడు జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా నూతనంగా పదవి పొందిన తొర్లకొండ మంగమ్మ (ఎక్స్ ఎంపీపీ)ను పార్టీ



నాయకులు పలువురు అభినందించారు. పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని తొర్లకొండఅంజయ్య-మంగమ్మ దంపతులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. డా. గోపిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మహిళా విభాగం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీకి కష్టపడే ప్రతి నాయకుడు కార్యకర్తకు కచ్చితంగా గుర్తింపు వస్తుందన్నారు. మరో రెండేళ్లలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వస్తుందన్నారు. ముందుకు తగ్గిన విధంగా పార్టీ నిర్వహించే కార్క్రమాలను విజవంతం చేయాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రొంపిచర్ల మండల నాయకులు, నరసరావుపేట మండల, టౌన్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రోహిణి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు,డ్రగ్స్ పై అవగాహన

**చిలకలూరిపేట, అగస్టు 22, ప్రభాతవార్త :** చిలకలూరిపేట పట్టణంలోని రోహిణి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై చిలకలూరిపేట పట్టణ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని పోలీసులు వివరించారు.అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, సోషల్ మీడియా సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, పాస్‌వర్డ్‌లు, వీగిశిలు వంటి ముఖ్యమైన సమాచారాన్ని అపరిచిత వ్యక్తులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అదేవిధంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి పోలీసులు అవగాహన కల్పించారు. చెడు స్నేహాలు, ఒత్తిడి లేదా ఆసక్తి కారణంగా డ్రగ్స్‌కు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు.విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి మంచి లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పోలీసులు సూచించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల విషయంలో తమకు తెలిసిన వారిని కూడా అప్రమత్తం చేయాలని కోరారు.చిలకలూరిపేట టౌన్ ది। పి. రమేష్ పర్యవేక్షణలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించగా, టౌన్ శీ। హాజరత్తయ్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసుల సూచనలను ఆసక్తిగా విని, సైబర్ నేరాలు మరియు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన పెంచుకున్నారు.



## ప్రతి నెలా 3,4వ శనివారాల్లో క్లస్టర్ సమావేశాలు

**యడ్లపాడు, అగస్టు 22, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి (పిపిడి)లో భాగంగా క్లస్టర్ కాంప్లెక్స్ స్థాయి సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టిందని ఎమ్ఇవో 2 జానకీధర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 22న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్లస్టర్ కాంప్లెక్స్ స్థాయిలో పాఠశాల క్లస్టర్ సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఆగస్టు 2026 నుంచి ప్రతి నెల 3వ, 4వ శనివారాల్లో పూర్తిరోజు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించనున్నారు. ఈ సమావేశాలకు ఎలాంటి మినహాయింపులు ఉండవని విద్యాశాఖ స్పష్టం చేసింది.జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)2020 ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు సంవత్సరానికి కనీసం 50 గంటల నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి (సిపిడి) కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. ఎన్‌సిఇఅర్‌టి

మార్గదర్శకాల ప్రకారం ముఖాముఖి శిక్షణతో పాటు వివిధ అకడమిక్, వృత్తిపరమైన కార్యకలాపాలను సిపిడి భాగంగా నిర్వహించనున్నారు. ఉపాధ్యాయుల విషయ పరిజ్ఞానం, బోధనా పద్ధతులు, పాఠ్య ప్రణాళిక, మూల్యాంకన విధానాలు, బోధనాభ్యసన సామగ్రి (టిఎల్ఎమ్) తయారీ, తరగతి గది బోధనా వ్యూహాలు వంటి అంశాలను బలోపేతం చేయడమే క్లస్టర్ సమావేశాల ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొన్నారు.ప్రతి నెలా క్రమబద్ధమైన సిపిడి కార్యక్రమంగా ఈ సమావేశాలను నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాలు మెరుగుపడి, విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.ప్రాథమిక స్థాయి (ఎస్‌జిటి), ద్వితీయ స్థాయి (స్కూల్ అసిస్టెంట్) ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక సమూహాలు, షెడ్యూల్‌ను రూపొందించి సమావేశాలు నిర్వహించనున్నారు. పాఠశాలల్లో విద్యాబోధనకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉపాధ్యాయుల హాజరును దశలవారీగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**నూజెండ్ల,ఆగస్ట్22,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మండలంలోని సీతారాంపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర కమిటీ హై స్కూల్ నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు నిశ్శంకరావు శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ అంబటి నవకుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. నిశ్శంకరావు శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 20లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా కౌన్సిల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జనసేన అధినేత,పర్యావరణ మంత్రి పవన్ కళ్యాణ్,ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కొణిదెల నాగబాబు ఆకాంక్షలకు అనుగుణంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు,పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు,జనసేన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మర్రి

**చిలకలూరిపేట, అగస్టు 22, ప్రభాతవార్త :** చిలకలూరిపేట పట్టణ ప్రముఖులు సోమేపల్లి సురేష్ తండ్రి వెంకటేశ్వర్లు గారి ద్వితీయ వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని సి ఆర్ కాలనీలోని వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ కార్యక్రమమునకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ శ్రీ సోమేపల్లి వెంకటసుబ్బయ్య. ఈ కార్యక్రమంలో వారి వెంట కొలిశెట్టి రామగురవయ్య గారు, సయ్యద్ హిదాయితుల్లా గారు, ఆరాద్యుల రామకృష్ణ గారు, సయ్యద్ నజీర్ గారు తదితరులున్నారు.

## నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**యడ్లపాడు, అగస్టు 22, ప్రభాతవార్త :** తిమ్మాపురం కొత్తపాలెం కాలనీలోని వృద్ధులకు నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ వారు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, హైటు, వెయిట్, బీపీ, షుగరు, హెచ్ బి, పరీక్షలు చేసినారు. లోపాలు ఉన్నవారికి సలహాలు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమమును నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు, ఉప అధ్యక్షుడు వై. ప్రసాదరావు, తిమ్మాపురం కొత్తపాలెం కాలనీ వృద్ధులు పాల్గొన్నారు.





# బాపట్ల జిల్లా వార్త

## పెదపులుగువారిపాలెంలో పోలింగ్ స్టేషన్లపై ఎమ్మార్వో రవీంద్ర కుమార్ విచారణ



**కర్లపాలెం,ఆగస్టు22,ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెం గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 220,221కు సంబంధించి విచారణ శనివారం నిర్వహించారు. కర్లపాలెం మండల తహసీల్దార్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన అంశాలపై విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించి, పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన సమస్యలు, అభ్యంతరాలను పరిశీలించారు.విచారణలో అవసరమైన పత్రాలను పరిశీలించి,సంబంధిత అంశాలపై వివరాలను నమోదు చేశారు.

## శిరో రక్ష ప్రాణ రక్ష



**నిజాంపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త :** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పక హెల్మెట్ ధరించాలని అడవులదీవి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని కూచినపూడిలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలపై ప్రయాణించే సమయంలో అనుకోని సంఘటనలు ఎదురై ప్రమాదాలకు గురవుతారన్నారు. ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించటం వల్ల ప్రాణాపాయం నుంచి రక్షించుకోవచ్చన్నారు. వాహనాలు నడిపే సమయంలో కళ్ళలో దుమ్ము, నలకలు పడకుండా కళ్ళను రక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వాహన చోదకులు పాల్గొన్నారు.

## 24న జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

బాపట్ల,ఆగస్టు22,ప్రభాతవార్త.ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ ఉదయం9 గంటలనుండి10 గంటలవరకు గతం లో పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీల పరిష్కారం పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉదయం10 గంటలనుండి మధ్యాహ్నం1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్ప కుండా హాజరు కావాలన్నారు.అర్జీదారులు అందజేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారంకాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100నంబర్‌కు అర్జీదారులు కాల్ చేసి వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు.



## సమిష్టి బాధ్యతతోనే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర సాధ్యం

### బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్

**చుండూరు(రేపల్లె), ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం సత్ఫలితాలు సాధించడానికి సమిష్టి బాధ్యత అవసరమని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ స్పష్టం చేశారు.శనివారం రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని చుండూరు మండలం యడ్లపల్లిలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.యడ్లపల్లి



మసీదు సెంటరులో విద్యార్థులు,అధికారులు,స్వయం సహాయక సంఘ సభ్యులు,ప్రజలు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు.అక్కడి నుండి ఆలపాటి వెంకట్రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యాన్ని కాపాడుదాం,ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం,నీటిని సంరక్షిద్దాం-భూగర్భ జలాలను పెంచుదాం అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు.పాఠశాల వద్ద స్కౌట్ విద్యార్థినులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు.ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు.పాఠశాల ఆవరణలో కలెక్టర్ కొబ్బరి మొక్కలను నాటారు.పాఠశాల ఆవరణలో చేతులు శుభ్రపర్చుకోవడంలో పాటించాల్సిన 7 పద్ధతుల గురించి విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అవగాహన కల్పించారు.డిఆర్‌డిఎ వెలుగు ప్రతిభ గ్రామ సమైక్య సంఘం తయారు చేసి ప్రదర్శించిన తినుబండారాలను కలెక్టర్ వినోద్‌కుమార్ రుచి చూశారు.అమ్మకాలు,ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రదర్శనలోని తేనె పదార్థాలను పరిశీలించారు.తెలుగుతల్లి గేయంతో సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్యంపై స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని చెప్పారు.ఈ వారం ఆరోగ్యకరమైన పాఠశాలలు-ఆరోగ్యకరమైన ఆం ధ్ర అనే అంశంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయా అంశాలపై భావితరాలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ఇటువంటి కార్యక్రమాలలో పిల్లలను,స్వచ్ఛంద సంస్థలను,ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని ఆయన సూచించారు.ప్లాస్టిక్ వాడటం వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.ప్లాస్టిక్ వాడటాన్ని తగ్గిస్తే దాని ప్రభావం తగ్గుతుందన్నారు.ప్లాస్టిక్ ఎక్కడ అవసరమో అక్కడ వరకు మాత్రమే వాడాలని కలెక్టర్ సూచించారు.పాఠశాల విద్యార్థులు చూపించిన క్రమశిక్షణ,చదువు,ఎదుగుదల కారణంగా ఆలపాటి వెంకట్రామయ్య ఉన్నత పాఠశాల ఒక మోడల్ స్కూల్ స్థానంలో నిలిచిందని ఆయన కొనియాడారు.బాపట్ల జిల్లాలో ప్రతి పాఠశాలను ఈ తరహాలో రూపొందించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.విద్యార్థుల కోసం ఎన్‌సిసి,స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి



పాఠశాలలోని పిఇటిలకు ఒక ప్రత్యేకమైన బాధ్యత ఉంటుందన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠాలను బోధిస్తే క్రీడా మైదానంలో పిఇటిలు విద్యార్థులకు అవసరమైన క్రమ శిక్షణ,శరీర దారుఢ్యం,క్రీడలపై శిక్షణనిస్తారని తద్వారా విద్యార్థులకు రోల్‌మోడల్‌గా పిఇటిలు నిలుస్తారని కలెక్టర్ వివరించారు.విద్యార్థులకు మంచి క్రమశిక్షణ పాటవాలు నేర్పాల్సిన బాధ్యత పిఇటిలపై ఉందని ఆయన తెలిపారు.60 కొబ్బరి మొక్కలు నాటినట్లు ప్రకటించారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని చెప్పారు.నీటిని పొదుపుగా వినియోగించాలన్నారు.భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలపాటి వెంకట్రామయ్య జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు పాఠశాల చరిత్ర,విద్యార్థుల విజయాలు,బోధన విధానం,సౌకర్యాలు గురించి వివరించారు.పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న పూర్వ విద్యార్థులు,దాతలలో ఒకరైన సాయిబాబా,మరో ఇరువురిని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ శాలువాలతో సత్కరించారు.పాఠశాల విద్యార్థిని జి.నిహాస్వి కరాటే పోటీలో సాధించిన విజయానికి కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె.ప్రభాకర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,చుండూరు మండల ప్రత్యేక అధికారి విజయమ్మ,డిఆర్‌డిఎఫ్ పి.డి సింగయ్య,ఉద్యానవన శాఖ అధికారి ఖలీల్,ముఖ్యప్రణాళిక అధికారి షాలెంరాజు,రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి బి.శ్రీదేవి,జిల్లా,మండల,గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామీణ కుటుంబానికీ సురక్షిత తాగునీరు అందించాలి

**బాపట్ల,ఆగస్టు22,ప్రభాతవార్త.ప్రతినిధి: :** జిల్లాలోని ప్రతి గ్రామీణ కుటుంబానికీ సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం



కలెక్టరేట్‌లోని మినీ వీసీ హాల్‌లో జిల్లా నీరు, పారిశుద్ధ్య మిషన్ సమావేశాన్ని నిర్వహించి గ్రామీణ తాగునీటి సరఫరా,జల్ జీవన్ మిషన్ పనులు,నీటి నాణ్యత,పారిశుద్ధ్య కార్యక్రమాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద మొత్తం 617 పనులు మంజూరు కాగా,ఇప్పటివరకు 336 పనులు పూర్తయ్యాయన్నారు. 252 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అదికారులకు సూచించారు.జిల్లాలో మొత్తం 2,95,495 గ్రామీణ కుటుంబాలు ఉండగాఇప్పటివరకు1,30,775 కుటుంబాలకుఇంటింటికీ కుళాయి కనెక్షన్లు అందించినట్లు అధికారులు తెలిపారు.మిగిలిన కుటుంబాలకు కూడా కుళాయి కనెక్షన్లు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలకు అందించే తాగునీటి నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.కొన్ని చోట్ల నీళ్ల రంగు మారుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని వెంటనే చర్యలు తీసుకోవాలనిఆదేశించారు. పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాల్లోని తాగునీటి నమూనాలను క్రమం తప్పకుండా పరీక్షించాలని,నాణ్యతలో లోపాలు గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి నిల్వ ట్యాంకుల్లో తగినంత నీటిని నిల్వ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.కాలువల నుంచి అవసరమైన నీటిని విడుదల చేసే అంశంలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు.జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల పురోగతినిసమీక్షించారు. జిల్లాలో 199 గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహిత ఆదర్శ గ్రామాలుగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ,ఘన వ్యర్థాలు,ద్రవ వ్యర్థాల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.గ్రామాల్లో నిర్మిస్తున్న సామూహిక పారిశుద్ధ్య సముదాయాల పనుల పురోగతిని కూడా సమీక్షించారు.జిల్లాలో మొత్తం 236 పనులు మంజూరు కాగా210 పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా అధికారి అనంతరాజు,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ప్రభాకర్,జిల్లా వ్యవసాయ అధికారి లక్ష్మి,జిల్లా అటవీ అధికారి సౌజన్య,డీఆర్‌డీఏ పీడీ సింగయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ పై ప్రత్యే ప్రత్యేక డ్రైవ్

**బాపట్ల,ఆగస్టు22,ప్రభాతవార్త.ప్రతినిధి: :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల నమోదు,జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో శనివారం నిర్వహించిన సమీక్షలో ప్రత్యేక డ్రైవ్ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్‌లో భాగంగా నోటీసులు జారీ చేసిన ప్రతి ఓటరు నుంచి స్పందనను తప్పనిసరిగా నమోదు చేసి,వివరాలను ఎన్నికల వెబ్‌సైట్‌లో వెంటనే నవీకరించాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.విధుల పట్ల అలసత్వం వహించారదని హెచ్చరించారు. కొత్త ఓటరు నమోదుకు ఫారమ్-6, విదేశాల్లో నివసించే భారతీయుల నమోదుకు ఫారమ్-6ఏ, పేర్ల తొలగింపు,అభ్యంతరాలకు ఫారమ్-7,వివరాల సవరణ, నివాస మార్పు తదితరాలకు ఫారమ్-8 ద్వారా ఈఆర్‌వో, ఏఈఆర్‌వో,బీఎల్‌వో కార్యాలయాల్లో లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. సమీక్షలో ఆర్డీవో లవన్న,ఆర్డీవోలు,ఈఆర్‌వోలు,ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు,డీపీవోలు,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



**రహదారులపై ఉన్న గుంతలు త్వరగా పూడ్చాలి..**

జిల్లాలో ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రహదారులపై గుంతల కారణంగా ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రాధాన్యతా క్రమంలో మరమ్మతులు చేపట్టాలని సూచించారు.ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్యాచ్‌వర్క్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు.ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందుగా పనులు చేపట్టాలని ఆదేశించారు.పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కొత్త రహదారులకు ప్రపోజాలస్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించారు.సమీక్షలో ఆర్అండ్‌బీ ఈఈ వేణుగోపాల్, డీఈఈలు, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ సత్యనారాయణ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్అండ్‌బీ ఏఈలు, పంచాయతీరాజ్ ఏఈలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అధునాతన కళ్యాణమండపంతో ప్రజలకు ప్రయోజనం : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**భట్టిప్రోలు(రేపల్లె), ఆగస్టు 22, ప్రభాతవార్త:** శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండప కమిటీ ఆధ్వర్యంలో రూ.80 లక్షలతో నూతనంగా ఆధునీకరించిన సెంట్రల్ ఎసి కళ్యాణ మండపంతో ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు.శనివారం భట్టి ప్రోలులో కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు కళ్యాణ మండపం కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షతవహించారు.ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 1993లో నిర్మించిన కళ్యాణ మండపం 30 సంవత్సరాల పాటు ప్రజలకు ఉపయోగపడిన మీదట ఆధునీకరణ పనులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందన్నారు.గ్రామభివృద్ధి,శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం,కళ్యాణ మండపం అభివృద్ధికి పాటుపడుతున్న సాయిబాబా సేవలు అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా దాతలను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తాళ్ళాయపాలెం శివ స్వామీజీ,వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ జి.జె.వి.పూర్ణకుమారి, టి.వీరాంజనేయులు,ఎం.రాఘవేంద్రరావు,తహశీల్దార్ జి.నాగరాజు,ఎంపిడివో



ఎస్.వెంకటరమణ,డిప్యూటీ ఎంపిడీవో విజయబాబు,పంచాయతీ అభివృద్ధి అధికారి ఎం.నాయక్,ఆర్యవైశ్య సంఘం నాయకులు,కళ్యాణ మండప కమిటీ సభ్యులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.తొలుత భట్టిప్రోలులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలపై ధర్నా

**రేపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రేపల్లె మండలంలోని దళిత గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలని బడే,జన్నే కాల్వ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ కెవిపిఎస్,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్,ఆర్డీవో కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు.అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి



టి.కృష్ణమోహన్ మాట్లాడుతూ దళితులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు.దళిత గ్రామాల్లో అభివృద్ధి కోసం ఎస్సీ,ఎస్టీ నిధులను కేటాయించి ఖర్చుచేయాలని కోరారు.బడే,జన్నే కాల్వ పరిధిలో 357 ఎకరాల డ్రైనేజీ పోరంబోకు భూములను 100 సంవత్సరాల నుంచి వ్యవసాయ కార్మికులు,పేద దళితులు సాగు చేసుకుంటున్నారని పట్టాలు ఇవ్వనందున ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం పొందలేకపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ధర్నాలో నల్లూరిపాలెం,పెనుమూడి,సింగుపాలెం,బొబ్బర్లంక,బేతపూడి ల ప్రజలు,వ్యవసాయ కార్మిక సంఘం,కెవిపిఎస్ నాయకులు కె.గోపి,డి.బాబురావు,వి.మావో,జి.దానియేలు,ఎ.ప్రకాష్,జి.రమేష్,జి. విజయపాల్,కె.ఆశీర్వాదం,కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

**నిజాంపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. శనివారం మండలంలోని కొత్తపాలెంలో ఓటర్ హియరింగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు



హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులు పరిశీలించి మంజూరు చేస్తామన్నారు.

## 7గురు నిందితుల అరెస్టు

**తెనాలి ఆగస్ట్ 22(ప్రభాతవార్త):** గత జూన్ మరియు జూలై నెలలలో బుర్రిపాలెం గ్రామం, కాజీపేట గ్రామం, పెదరావూరు గ్రామాలలో పొలాలలో రాత్రి సమయంలో విద్యుత్ స్తంభాలు ఎక్కి వైర్ ని కట్ చేసి దొంగతనముగా తీసుకెళుతున్నారని విద్యుత్ శాఖ అధికారి సుధీర్ ఫిర్యాదు చేయగా, 3 కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెనాలి రూరల్ పోలీసులు తెలిపారు, గుంటూరు పల్నాడు బాపట్ల జిల్లాల పరిధిలో రాత్రి వేళలో విద్యుత్ స్తంభాలు ఎక్కి కరెంటు తీగలను కట్ చేసి నేరాలు చేయువారిని ఏడుగురిని, బాపట్ల జిల్లా సంతమాగులూరు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ పంపించినారు. సదరు ముద్దాయిలు తెనాలి రూరల్ మండలంలోని నేరాలను కూడా అంగీకరించినందున సదరు ముద్దాయిలు ప్రస్తుతం బాపట్ల జిల్లా దర్శి సబ్ జైలు నందు ఉండగా పిటి వారెంట్ పై ఏడుగురు ముద్దాయిలని శనివారం తెనాలి లోని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించినారు. తిరిగి ముద్దాయిలను దర్శి సభ్యులు తరలించినామని,సదరు కేసులో భట్టిప్రోలు కు చెందిన షేక్ జానీ అను వ్యక్తి నీ ఈ కేసులో ఇంకను అరెస్ట్ చేయవలసి ఉన్నదని,తెనాలి గ్రామీణ పోలీసులు తెలిపారు.

## బాపట్లలో ముమ్మరంగా పల్లెనిద్ర

### ప్రజాసమస్యల పరిష్కారం,నేరాల కట్టడికే ప్రాధాన్యం,పాత నేరస్తుల ఇళ్లల్లో ఆకస్మిక తనిఖీలు, కౌన్సెలింగ్

బాపట్ల,ఆగస్టు22,ప్రభాతవార్త.ప్రతినిధి:

గామీణ ప్రాంత ప్రజలకు పోలీస్ సేవలను మరింత దగ్గర చేయడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా వ్యాప్తంగా పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు.స్థానిక జిల్లాపోలీస్ కార్యాలయంలో శనివారం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ యంత్రాంగం ఆదేశాల మేరకు ఆగస్టు 21,22 తేదీల రాత్రి ఎస్ఐ,ఆపై స్థాయి అధికారులు తమ పరిధిలోని పలు గ్రామాల్లో బస చేసి పల్లెనిద్ర నిర్వహించారన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు,వివాదాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అవగాహనతో పాటు పటిష్ట నిఘా



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "శిరోరక్ష ప్రాణరక్షణ కార్యక్రమంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారన్నారు.అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామంలోని పాత నేరస్తులు,అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసి,కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ గురించి వివరించడమే కాకుండా తనిఖీలను మరింత ముమ్మరం చేశారు.



**అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం :ఎస్పీ**

గ్రామాల్లో స్థల వివాదాలు,వర్గ విభేదాలపరిష్కారంతో పాటు పేకాట,కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి పల్లెనిద్ర ఎంతో దోహదపడుతుందన్నారు. గ్రామీణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా లేదా చట్టవ్యతిరేక పనులు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 112 లేదా కమాండ్ కంట్రోల్ నంబర్ 8333813228 కు సమాచారం అందించాలని కోరారు.మరిన్ని వివరాలు మరియు జిల్లా పోలీసు సేవల సమాచారం కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ పోర్టల్ ను సందర్శించవచ్చునన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామికి పూజలు

రేపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త:మండలంలోని పోటుమెరక జలార్తమ్మ ఎస్టీకాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి.అర్చకుడు కట్టా మహేష్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,దాచినేని ముక్తేశ్వరి,పేరం కోటేశ్వరరావు,అమర్తలూరి మణికాంత్, అక్షయరాణి,పి.సుందరరావు, ఆర్.చెంచయ్య,సుందరరామిరెడ్డి,ఎం.రేణుకస్వామి,శ్రీకృష్ణయ్య,చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సాయిబాబు సేవలు చిరస్మరణీయం

**రేపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రేపల్లె పాత తాలూకా ప్రాంతంలో కార్మిక,రైతాంగ,వ్యవసాయ కార్మిక,చేనేత కార్మికుల ఉద్యమాలను నిర్వహించిన కామ్రేడ్ దివి సాయిబాబు సేవలు చిరస్మరణీయమని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ అన్నారు.శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో దివి సాయిబాబు 20వ వర్ధంతి సభ జరిగింది.కార్మిక,ప్రజా సంఘాల నాయకులు సాయిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,సిఐటియు,ప్రజా సంఘాల నాయకులు కె.సాయిప్రసాద్,జి.దానియేలు,కొప్పుల గోపి,కె.ఆశీర్వాదం,డి.శ్రీనివాసరావు,ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

MN 9PAGE-GNT :MN 9PAGE-GNT 01/01/2001 10:57 Page 1



# బైపాస్ రోడ్డు పనులు ఎప్పటికి పూర్తి చేసేనో.?

**యడ్లపాడు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఘాట్ రోడ్డు అందుబాటులోకి వచ్చిన తర్వాత చారిత్రక కొండవీడుకు పర్యాటకుల తాకిడి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా వారాంతాల్లో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల రాకపోకలతో కొండవీడు రద్దీగా మారుతోంది. అయితే కొండవీడుకు చేరుకునే మార్గంలోని కొత్తపాలెం వద్ద రహదారి



ఇరుకుగా ఉండటంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కొత్తపాలెం వెలుపల నుంచి ఘాట్ రోడ్డుకు అనుసంధానించేలా గతేడాది ఉత్సవాల సమయంలో బైపాస్ రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. కంకర వేసే పనులు కూడా పూర్తయ్యాయి. అయితే బైపాస్ రహదారి నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రత్యామ్నాయంగా మరోచోట పట్టాలు ఇవ్వకపోవడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రస్తుతం కంకర వేసిన రహదారిపై రాకపోకలు సాగించేందుకు పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. చారిత్రక కొండవీడుకు పర్యాటకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో బైపాస్ రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి రాకపోకలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. రహదారి పూర్తయితే కొండవీడు పర్యాటక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని వారు పేర్కొంటున్నారు. ఈ విషయమై తహసీల్దార్ విజయశ్రీ మాట్లాడుతూ.. రహదారి నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు త్వరలోనే ప్రత్యామ్నాయ పట్టాలు అందజేస్తామని తెలిపారు. రైతులకు పట్టాలు అందిన అనంతరం రహదారి పనులు తిరిగి ప్రారంభించే అవకాశం ఉందన్నారు.

# సైబర్ నేరాలు-మహిళల భద్రత పై అవగాహన

**యడ్లపాడు, అగస్టు 22, ప్రభాతవార్త :** చిలకలూరిపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యడ్లపాడు సెయింట్ ఆన్స్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఉమెన్స్ కాలేజీలో సైబర్ నేరాలు, మహిళల భద్రత, ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బా నాయుడు హాజరై విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా మోసాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురికాకుండా



విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ కె తేజస్విని ఆధ్వర్యంలో బాలికల ఆరోగ్యం, గైనిక్ హైజీన్‌పై అవగాహన కల్పించారు. డాక్టర్ వై మధులత మానసిక సమస్యలు, వాటిని అధిగమించే విధానాలపై విద్యార్థినులకు సూచనలు అందించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల ప్రీతి సహకరించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు బోడి రామ సుబ్బారావు, కార్యదర్శి మనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మహిళలు, విద్యార్థినుల్లో సైబర్ భద్రత, ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేలా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

# చిలకలూరిపేట ఆక్స్‌ఫర్డ్ ఐఐటి స్కూల్‌లో నేరాల పై అవగాహన సదస్సు

**చిలకలూరిపేట, అగస్టు 22, ప్రభాతవార్త :** చిలకలూరిపేట పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థినుల కోసం నేరాలు, సైబర్ క్రైమ్స్, బాలికల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినుల్లో నేరాల పట్ల అవగాహన పెంచడంతో పాటు, ఎలాంటి పరిస్థితుల్లోనైనా



అప్రమత్తంగా వ్యవహరించేలా అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలకలూరిపేట టౌన్ సి.ఐ. పి. రమేష్ హాజరై విద్యార్థినులతో మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సాంకేతికత వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులతో ఆన్‌లైన్‌లో పరిచయాలు, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి సమాచారాన్ని పంచుకోకూడదని వివరించారు. అలాగే బాలికల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం, మహిళలు మరియు బాలికలకు అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణ, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై సి.ఐ. రమేష్ అవగాహన కల్పించారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వినియోగంలో బాధ్యతగా వ్యవహరించాలని సి.ఐ. రమేష్ సూచించారు. చిన్న నిరక్ష్యం కూడా కొన్నిసార్లు సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి విషయంలో అప్రమత్తత అవసరమని తెలిపారు. బాలికల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాలికల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ తరఫున సేవలందిస్తున్న సి.ఐ. పి. రమేష్‌కు పాఠశాల మేనేజ్‌మెంట్, 10వ తరగతి విద్యార్థినులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ ఐఐటి స్కూల్ డైరెక్టర్లు మహమ్మద్ అస్లామ్, షాహీన, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, 10వ తరగతి విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థినులకు నేరాలు, సైబర్ భద్రత, చట్టాలపై అవగాహన కల్పించిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**గుంటూరు విద్య ఆగస్టు 22 ప్రభాతవార్త :** అష్టోత్తర అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ కార్యకర్త బచ్చు యశ్వంత్ కుమార్ నేతృత్వంలో అన్నార్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం శనివారం ఏసీ కళాశాల ఎదుట నిర్వహించారు . అన్నదాన కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ108 రోజులు అన్నంకోసం ఎదురుచూస్తున్న అన్నర్తుల కోసం వారి కడుపు నింపిన బచ్చు యశ్వంత్ కుమార్ ని అభినందిస్తున్నానని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్ని మరెన్నో చేయాలని ఆయనకి తెలుగుదేశం పార్టీ తరపున అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం 15 రూపాయలకి పేదవాడి కడుపునిండా మూడు పూట్ల అన్నం పెడుతుంటే, ఒక అడుగు ముందుకేసి బచ్చు యశ్వంత్ కుమార్ గత 49 రోజులుగా ఉచితంగా భోజనం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేస్తున్న బచ్చు యశ్వంత్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు బచ్చు యశ్వంత్ కుమార్ మాట్లాడుతూఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో 108 రోజులు పాటు అన్నదాన కార్యక్రమం చేయాలని సంకల్పించారని చెప్పారు. ఇందులో భాగంగా ఏసీ కళాశాల వద్ద 50వ రోజు న 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సంఘం సభ్యులు, రేఖ, బచ్చు రమేష్ కుమార్, గ్రంధి ధనలక్ష్మి , హేమనాథ్ గుప్తా, మువ్వా మహేంద్ర , మైలవరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఏఐ టెక్నాలజీతో అధ్యాపకుల ఆలోచనా విధానానికి కొత్త శక్తి

**గుంటూరు విద్య ఆగస్టు 22 ప్రభాతవార్త :** అన్ని రంగాల్లో కృత్రిమ మేధస్సు సాంకేతికత వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి బి.టెక్ లోని అన్ని కోర్సులకు మొదటి సంవత్సరం నుంచే ఏఐ ను ప్రవేశపెట్టినందున, మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా



అధ్యాపకులు తమ బోధనా నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని ప్రాగ్మాటిక్ సిస్టమ్స్ సీఈఓ భరత్ గుజవర్తి పేర్కొన్నారు.

స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్. జె.సి. ఇంజినీరింగ్ కళాశాలలో"ఏ.ఐ టూల్స్ అండ్ అప్లికేషన్స్" అనే అంశంపై నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్.డి.పి) కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెనెరేటివ్ ఏఐ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్, ఏఐ అసిస్టెంట్స్, డేటా అనలిటిక్స్, ఏఐబేస్డ్ కంటెంట్ క్రియేషన్, పెర్సనలైజ్డ్ లెర్నింగ్ వంటి ఏఐ సాంకేతికతల కొత్త బోధనా విధానాలను వివరించారు. ఏఐ అందించే సమాచారాన్ని విద్యార్థులు, అధ్యాపకులు యథాతథంగా స్వీకరించకుండా జెనెరేట్ వెరిఫై అనలైజ్ అప్లై అనే విధానాన్ని అనుసరించాలని భరత్ గుజవర్తి సూచించారు. ఏఐ యుగంలో అధ్యాపకుడు కేవలం "నాలెడ్జ్ ప్రొవైడర్" గా కాకుండా మెంటర్, ఫెసిలిటేటర్, రిసెర్చర్, ఇన్నోవేషన్ లీడర్గా మారాల్సిన అవసరం ఉందని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే బి.టెక్ కోర్సుల్లో ఏఐకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా విద్యార్థుల్లో పరిశ్రమకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు పెంపొందడంతో పాటు మెరుగైన ఉద్యోగావకాశాలు సాధించేందుకు దోహదపడుతుందని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు , అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్లా మాధవి ప్రముఖ సినీ నటుడు, పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా



మాధవి మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి సినీ రంగంలో అడుగుపెట్టి తన కృషి, పట్టుదల, అంకితభావంతో దేశంలోని అత్యున్నత గౌరవాలలో ఒకటైన పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకునే స్థాయికి ఎదిగిన చిరంజీవి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఒక కుటుంబంలో పెద్ద కుమారుడు ఎలా బాధ్యతాయుతంగా ఉండాలో, జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఎలా ఉండాలో చిరంజీవి గారి జీవితాన్ని చూసి నేర్చుకోవచ్చని పేర్కొన్నారు. కింద స్థాయి నుంచి పైకి వచ్చిన ఆయన ప్రయాణం నేటి యువతకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. సినీ నటుడిగా మాత్రమే కాకుండా సమాజ సేవకుడిగా కూడా చిరంజీవి గారు విశిష్టమైన సేవలు అందించారని ఎమ్మెల్యే గళ్లా మాధవి కొనియాడారు. రక్తదాన ఉద్యమం, నేత్రదాన కార్యక్రమాల ద్వారా వేలాది మందికి స్ఫూర్తినిచ్చారని, సమాజానికి ఉపయోగపడాలనే తపన ఆయన వ్యక్తిత్వాన్ని మరింత గొప్పదిగా నిలబెట్టిందని అన్నారు. నటనలో, నాయకత్వంలో, వ్యక్తిత్వ వికాసంలో రానున్న తరాలకు చిరంజీవి గారు మార్గదర్శకుడిగా నిలుస్తారని పేర్కొన్నారు.

# వినుకొండ పట్టణంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**వినుకొండ,ఆగస్ట్22,ప్రభాతవార్త:** పట్టణంలోని వెల్లటూరు రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో మెగాస్టార్ పద్మవిభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదిన వేడుకలు




శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య భారీ కేక్ కటింగ్ చేసి చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు, స్థానికులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహా సముదాయంలో ఘనంగా ఆరుద్ర భూలక్ష్మి జన్మదిన వేడుకలు

**మంగళగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి మ్మ జన్మదిన వేడుకలు మంగళగిరి టిడ్కో గృహ సముదాయం



వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 27వ వార్డు టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆరుద్ర భూలక్ష్మి మ్మ కట్ చేసి, నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆరుద్ర భూలక్ష్మి మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవలందిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు

**రొంపిచర్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త:** నరసరావుపేట జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో పద్మ విభూషణ్, మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంర్భంగా జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, మెగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి చిరంజీవికి




హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అచ్చుల సాంబశివరావు, షేక్ అధ్రుఫ్, వంశీ, ఆర్.కె. యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిరంజీవి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ మరెన్నో సంవత్సరాలు ప్రజలకు, సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. వేడుకల్లో జనసైనికులు, వీరమహిళలు, మెగా అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజీలో ముగిసిన మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ

**రొంపిచర్ల,ఆగస్టు 22 ప్రభాతవార్త :** స్థానిక ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఓయు)లో భాగంగా విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి నిర్వహించిన 8 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ముగిసిందని కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ షేక్ కరీం మొహిద్దీన్ తెలిపారు. ఖిఖిసైబర్ సెక్యూరిటీ, జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాక్టికల్ సెషన్స్ ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. ఈ శిక్షణ విద్యార్థుల అకాడమిక్ పరిజ్ఞానానికి, ఇండస్ట్రీ అవసరాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేస్తుంది అని తెలియజేశారు. కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ ఖిఖిప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీ పట్టా మాత్రమే సరిపోదని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇటువంటి శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. అని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ షేక్ షరీఫ్ మాట్లాడుతూ ఖిఖికమ్యూనికేషన్ స్కిల్స్, ప్రొఫెషనల్ బిహేవియర్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు ప్రతి ఒక్కరికీ అత్యంత కీలకం అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారిని ఉద్యోగార్థులుగా కాకుండా విజేతలుగా మార్చడమే మా లక్ష్యం అని తెలియజేశారు. కళాశాల విద్యాభ్యాసంతో పాటు పరిశ్రమల డిమాండ్‌కు తగ్గట్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే మా ముఖ్య ఉద్దేశం అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ . షేక్ నజీమ మాట్లాడుతూ ఇందులో భాగస్వాములైన మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులకు, ట్రైనర్లు టి. విక్రమ్, ఎన్. కిరణ్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరావు, కళాశాల యామాన్యం, ప్రతినిధులు, అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరామనామక్షేత్ర శత పవిత్రోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 22,ప్రభాతవార్త :** స్థానిక ఆర్.అగ్రహారం శ్రీశృంగేరీ శారదా పీఠ పాలిత శ్రీసీతా రామనామ సంకీర్తనా సంఘం, శ్రీరామానామక్షేత్రం లో ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో శ్రావణ శుద్ధ త్రయోదశి మంగళవారం ఆగస్టు 25నుంచి 28 శుక్రవారం వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రాంగణంలో జరిగిన ఒక సమావేశంలో మస్తాన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా రాగం వెంకట లీలాసుందరి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీరామనామక్షేత్ర వైభవాన్ని వివరిస్తూ 100సంవత్సరాలు పూర్తి చేసుకొని 101లోకి అడుగిడుతూ పరంపరగా కొనసాగుతున్న శత పవిత్రోత్సవ వేడుకల్లో భాగంగా మొదటి రోజు సాయంత్రం అంకురారోపణ హోమం, హనుమాన్ చాలీసా పారాయణ, బుధవారం ఉదయం 9గంటలకు నూతన కలశ క్షీరాధివాసము, విష్ణు సహస్ర నామ పారాయణ, సాయంత్రం మాయో తోరణం జరుగుతాయని గురువారం కలశ ప్రతిష్టలు, 108సార్లు హనుమాన్ చాలీసా పారాయణ, శుక్రవారం మహా పూర్ణాహుతి, పవిత్ర విసర్జన ఉత్సవ మూర్తులకు స్నపనము హనుమాన్ చాలీసా పారాయణతో పవిత్రోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. అందరూ ఆహ్వానితులేనని కార్యక్రమానికి విచ్చేసి శ్రీసీతారాముల ఆశీస్సులు పొంది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మస్తాన్‌రావు మాట్లాడుతూ డిసెంబర్ 25నుంచి 31వరకు బ్రహ్మోత్సవాలు అత్యంత విశేషంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9553513841, 9866043682 లలో సంప్రదించవచ్చన్నారు.

# చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఘనంగా పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త ::** పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 71వ పుట్టినరోజు వేడుకలు చిరంజీవి యువత ఆధ్వర్యంలో స్థానిక కూరగాయల మార్కెట్ సెంటర్ లోని మదర్ తెరిసా విగ్రహం వద్ద పుట్టినరోజు కేకులు కట్ చేసి అభిమానులకు పంచడం జరిగింది. అలాగే చిరంజీవిని ఆదర్శంగా తీసుకుని మదర్ తెరిసా విగ్రహం స్థాపించి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా మదర్



తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్నాడు జిల్లా ఏరియా హాస్పిటల్ నందు రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అద్దేపల్లి ఆనందబాబు, గుప్తా శ్రీకాంత్, వెంకటసుబ్బమ్మ మాట్లాడుతూ చిరంజీవి తన నటనతో అంచలంచలుగా ఎదిగి తన అభిమానులను సేవా కార్యక్రమాల వైపు మళ్లించి బ్లడ్ బ్యాంక్ ద్వారా సమాజంలో ప్రజలకు రక్తం అందిస్తూ ఎంతమంది ప్రాణాలను కాపాడిన మహోన్నతమైన వ్యక్తి చిరంజీవి అని కొనియాడారు. కరోనా సమయంలోనే ఆక్సిజన్ సిలిండర్లను అందించి ఎందరో ప్రాణాలను కాపాడారన్నారు. కార్యక్రమంలో కృష్ణం శెట్టి గోవిందరావు, ధమలం కొండలు, జూపల్లి రామ కోటేశ్వరావు, కనకం కిషోర్, గుప్తా శ్రీకాంత్, సంక నాగరాజు, నరసింహారావు, ఉల్లి చంటి, దొడ్డి వినయ్, గోపి, సాంబయ్య, రామాంజనేయులు, రామస్వామి, శ్రీనివాస్, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

# తోట బ్రహ్మ స్వాములు ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు

**చిలకలూరిపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** తోట బ్రహ్మ స్వాములు ఆధ్వర్యంలో అడ్డరోడ్డు రంగా సెంటర్లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి చిలకలూరిపేట పట్టణంలోని



అడ్డరోడ్డు వద్ద రంగా సెంటర్లో మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘాల సీనియర్ నాయకులు తోట బ్రహ్మ స్వాముల ఆధ్వర్యంలో పట్టణంలోని మెగాస్టార్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భారీ కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జన్మదిన వేడుకల్లో పట్టణంలోని ఉన్న ప్రముఖులందరూ పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు,అన్నదానం

**చిలకలూరిపేట, అగస్టు 22, ప్రభాతవార్త :** మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చిలకలూరిపేట పట్టణంలో మెగా యూత్ ఫోర్స్, మరియు జనసేన పార్టీ



నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సందడి నెలకొంది. ముందుగా ఉదయాన్నే బొప్పూడి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చిరంజీవి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని ఎన్‌ఆర్‌టీ సెంటర్‌లో కేక్ కటింగ్ చేసి, పేదలకు భారీ అన్నవితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

# కరాటే పోటీలలో విద్యార్థిని భావజ్ఞకు గోల్డ్ మెడల్

**చిలకలూరిపేట, అగస్టు 22, ప్రభాతవార్త :** హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఏప్రిల్ 2026 లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలలో విద్యార్థిని భావజ్ఞ కి గోల్డ్ మెడల్ తో పాటు గిన్నిస్ బుక్ లో స్థానం లభించింది. అలానే భావజ్ఞ సెప్టెంబర్ 26, 27 తేదీల్లో జరిగే ఇంటర్నేషనల్ కాంపిటీషన్ కి బొంబాయిలో హాజరుకానుందని స్కూల్ డైరెక్టర్ దండా పవన్ కుమార్ తెలియజేశారు. భావజ్ఞ గత ఎనిమిది సంవత్సరాలుగా కరాటే మాస్టర్ రాజా గారి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో అలానే ఇప్పుడు జాతీయస్థాయిలో విజయం సాధించింది. భావజ్ఞ గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించడం పట్ల VIIT THE SCHOOL ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు ఎనలేనివి

## -వంగవీటి ఆశాకిరణ్

పొన్నూరు, ఆగస్టు 22,ప్రభాతవార్త: మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు ఎనలేనివని స్వర్గీయ వంగవీటి మోహనరంగా కుమార్తె వంగవీటి ఆశాకిరణ్ అన్నారు. స్థానికంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ 10వ తెలుసుకోవడంతోపాటు, తన సన్నిహితుల ద్వారా కూడా తెలుసుకొని ఎంతో సంతోషించానన్నారు. సంస్థ నిర్వాహకుడు ఉమాశంకర్ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సంస్థను ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. సంస్థ చేసే



వార్షికోత్సవ సభలో ఆమె మాట్లాడారు. మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో తిరుమలశెట్టి ఉమాశంకర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి పది సంవత్సరాల నుంచి నిరంతరాయంగా సేవలు అందించడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంతో అధిక రక్తదానాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సంస్థ దినదిన ప్రవర్ధమానం అయిందన్నారు. అసోసియేషన్ దిగ్విజయంగా ముందుకు సాగుతుందంటే ఇందులోని సభ్యులందరూ సేవా భావంతో ఉండబట్టేనన్నారు. మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను తాను కూడా వార్త పత్రికలు, తదితర సోషల్ మీడియా ద్వారా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలగాపాలెం కోదండరామాలయం ఛైర్మన్ అల్లం సాంబయ్య, ఫైర్ స్టేషన్ అధికారి ప్రసాదరావు, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్, రాష్ట్ర కాపునాడు జెసిసి అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసనాయుడు, పట్టిపోలు రంగారావు, దంతవైద్య నిపుణులు డాక్టర్ చక్రవర్తి, సంస్థ కార్యదర్శి గుడివాడ పవన్, కోశాధికారి చిలకపాటి సింహాద్రి, ఈసీ మెంబర్ పోలిశెట్టి విజయకుమార్, పందిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా కార్యాలయంలో

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 22(ప్రభాతవార్త): స్థానిక కొత్తపేటలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని మలేరియా సబ్ యూనిట్ కార్యాలయము లో శనివారం స్వచ్ఛంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అందెబాలచంద్రమౌళి, ఎస్ హెచ్ఐ



జి.రవికుమార్ పలువురు సిబ్బంది పాల్గొని కార్యాలయమును, ప్రాంగణమును శుభ్రము చేశారు. అనంతరము స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను సబ్ యూనిట్ ఆఫీసర్ అందె బాలచంద్రమౌళి అందరి చేత ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్, మలేరియా సూపర్వైజర్లు దీపాల శ్రీనివాసరావు, దాసరి శివనాగమల్లేశ్వరరావు, బందారు మల్లేశ్వరరావు, తిరువీదుల శివరామప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ మున్నంగి రత్నాకరరావు, సయ్యద్ కరీముల్లా,ఆలా వేణుగోపాల్, దీపాల శ్రీనివాసరావు, షేక్ నవీద్, షేక్ రషీద్, నంక శరత్ బాబు, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, షేక్ జాషీద్ మలేరియా, ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 22(ప్రభాతవార్త): అభివృద్ధి సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వమని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి,సంక్షేమం ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని 39,40 వార్డులలో కూటమి నాయకులు మరియు అధికారులతో కలిసి పర్యటించి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి ప్రజల నుండి వినతులను స్వీకరించిన శాసన మండలి సభ్యులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నేతల సహకారంతో రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రజలు కూడా గమనించి కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి ,హార్వెస్ట్ ఇండియా అధినేత కత్తెర సురేష్ కుమార్,పట్టణ



పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్,వసంతం అశోక వర్ధన,39,40 వార్డుల నాయకులు జొన్నకూటి నీలాంబరము,సుధా మాధవి,అత్తోట శరత్,వందనం,జ్యోతుల బాబీ,పార్టీ నాయకులు రావి చిన్ని,సుద్దపల్లి నాగరాజు,కోగంటి రోహిత్,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, జొన్నాదుల మహేష్,డా.వేమూరి శేషగిరిరావు ,దేవినేని రమాదేవి,ఈదర వెంకట పూర్ణచంద్, మునగ నరసింహ, శ్రీరాం సుభాష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

## -జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భీమినేని వందనాదేవి

కొల్లిపర,అగష్టు 22 ప్రభాతవార్త: గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భీమినేని వందనాదేవి అన్నారు.శనివారం మండల పరిధిలోని తూములూరు,కొల్లిపర,మున్నంగి,వల్లభాపురం శాఖా గ్రంథాలయాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు.మౌళిక సదుపాయాలు..రికార్డుల పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా వందనాదేవి మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఏదైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.పాఠకులకు అందుబాటులో పుస్తకాలను ఉంచామని సద్వినియోగం చేసుకోవాలన్నారు.శిధిలమైపోయిన తూములూరు శాఖా గ్రంధాలయ గురించి ఉన్నతాధికారులు..ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళి నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో తూములూరు,కొల్లిపర,మున్నంగి,వల్లభాపురం లైబ్రరియన్లు సత్యమ్మ,సుబ్బారావు, జ్యోతి,సాంబశివనాయక్,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజస్థాపనే ప్రభుత్వ ధ్యేయం

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

పొన్నూరు, ఆగస్టు 22,ప్రభాతవార్త: ప్లాస్టిక్ రహిత సమాజస్థాపనే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు పిలుపునిచ్చారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద శనివారం నసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల మన పార్యవరణం, డ్రైనేజి వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుదన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచులను పక్కనపెట్టి గుడ్డ సంచులను అలవాటు చేసుకోవాలన్నారు. మన ఇల్లు,వ్యాపార ప్రాంతాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మార్కెట్ వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. తడిచెత్త, పొడి చెత్తను వేర్వేరుగా మునిసిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజల సహకారం ఉంటేనే పరిసరాలు స్వచ్ఛంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ పిన్నిబోయిన పోతురాజు, మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ తోట వెంకటేశ్వరరావు, నాయకులు మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, టిడిపి నియోజకవర్గ మైనార్టీ నాయకుడు పఠాన్ పిరోజ్‌ఖాన్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పచ్చదనానికి ప్రాధాన్యం

## మొక్కలు నాటిన మున్సిపల్ సిబ్బంది:

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 22(ప్రభాతవార్త): తెనాలి పురపాలక సంఘ పరిధిలోని 4వ వార్డు, బి.సి. కాలనీ నందు శనివారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్ , శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ సెక్రెటరీస్ వారు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. కాలనీలో పచ్చదనం పెంపొందించడంతో పాటు, నాటిన మొక్కలను సంరక్షించి వాటి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.



# ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలి : జిల్లా వ్యవసాయాధికారి పద్మావతి

ప్రతిపాడు, ఆగస్టు 22, ప్రభాతవార్త : పంటలను సాగు చేసే ప్రతిరైతు తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ముళ్ళపూడి పద్మావతి పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ గుంటూరు సబ్



డివిజన్‌లోని ఏడు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ మరియు ఈ క్రాఫ్ట్, ల్యాండ్ పార్సెల్ బుకింగ్ పై శనివారం ఏడిఏ మోహనరావు అధ్యక్షతన కృషి భవనంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయాధికారి యం. పద్మావతి పాల్గొని మాట్లాడుతూ..పంటలు సాగు చేస్తున్న రైతులు, పంటల బీమా నమోదు చేసుకున్న రైతులు తమ పంట వివరాలను తప్పనిసరిగా ఈ క్రాప్ట్ బుకింగ్ నందు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పత్తిపంట బెట్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నందున రెండు శాతం యూరియా ద్రావణం లేదా ఒక శాతం పొటాషియం నైట్రేట్ లేదా 191919 నీటిలో కరిగే ఎరువును పిచికారీ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ సిఫారసుల మేరకు వీటిని వినియోగించడం ద్వారా పంటకు అవసరమైన పోషకాలను అందించి, బెట్ట పరిస్థితుల ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని వివరించారు. అలాగే బెట్ట పరిస్థితులను తట్టుకోగల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఏడీఏ ఎం. మోహన్రావు మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికనీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా తక్కువ నీటి అవసరం కలిగిన ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. మిల్లెట్స్ పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా ధ్రవ అమృత ద్రావణాన్ని 18రోజులకు ఒకసారి పిచికారీ చేయడం ద్వారా బెట్ట పరిస్థితుల్లో పంటలు తట్టుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచ వచ్చని వివరించారు. పీఎం కిసాన్లో ఇనాక్టివ్ స్టేటస్లో ఉన్న రైతులు కూడా తప్పనిసరిగా ఫార్మర్ ఐడి నమోదు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఈ క్రాఫ్ట్ బుకింగ్, కౌలు రైతు కార్డు, ఫార్మర్ ఐడి తదితర ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసుకుని ప్రభుత్వ పథకాలు మరియు వివిధ సంక్షేమ ప్రయోజనాలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఐ.సునీత, గుంటూరు సబ్ డివిజన్ పరిధిలోని గుంటూరు రూరల్, పెదనందిపాడు, మేడికొండూరు, పెదకాకాని, వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, ఫిరంగిపురం మండలాల వ్యవసాయాధికా రులు బి.కిషోర్,ఐ.సుబ్రహ్మణ్యం, లక్ష్మి, రమణ కుమార్, సిహెచ్. సునీత, షేక్ సుగుణ బేగం, జె.వాసంతి, ఆర్ఎస్కె సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర వనరుల సుస్థిర వినియోగంతోనే భవిష్యత్ ఆర్థికాభివృద్ధి

## -ఎన్ఐఏఎస్ డైరెక్టర్ డాక్టర్ శైలేష్ నాయక్

పొన్నూరు, ఆగస్టు 22,ప్రభాతవార్త: సముద్ర వనరులను సుస్థిరంగా వినియోగించుకోవడంతో పాటు సముద్ర పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇచ్చినప్పుడే భవిష్యత్ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని బెంగుళూరు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్(ఎన్ఐఏఎస్) డైరెక్టర్ డాక్టర్ శైలేష్ నాయక్ అన్నారు. గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ బ్లూ ఎకానమీని శనివారం ప్రారంభించారు. సముద్ర వనరుల సుస్థిర వినియోగం, తీర ప్రాంతాల పరిరక్షణ, సముద్ర సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన-ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తూ సస్టేనబుల్ ఓసియన్-థ్రైవింగ్ ఫ్యూచర్ అనే సందేశంతో ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా మెరైన్ రిసోర్సెస్, కోస్టల్ సస్టెయినబిలిటీ, ఓషన్ టెక్నాలజీస్, బ్లూ గ్రోత్, పాలసీ అండ్ గవర్నన్స్ తదితర రంగాల్లో పరిశోధనలు, సాంకేతిక పరిష్కారాలు, నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శైలేష్ నాయక్ మాట్లాడుతూ బ్లూ ఎకానమీని కేవలం వాణిజ్య కార్యకలాపాలకే పరిమితం చేయకుండా వాతావరణ మార్పులు, పర్యావరణ సమతుల్యత, జీవనోపాధితో అనుసంధానించాలని కోరారు. మానవాళికి ఎదురయ్యే అనేక సమస్యల పరిష్కారానికి సముద్రాలే కీలకమని, భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు సముద్రాన్ని ప్రధాన వనరుగా మలచుకోవడంతో పాటు దాని ఆరోగ్యాన్ని కాపాడడం అత్యంత కీలకమని వివరించారు. విస్తారమైన తీరప్రాంతం, మౌలిక వసతులు, సాంకేతిక సామర్థ్యం ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు బ్లూ ఎకానమీ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి పనిచేస్తే ఈ రంగంలో మరింత పురోగతి సాధించవచ్చని, విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటైన ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అందుకో గొప్ప ముందడుగని వెల్లడించారు.



### బ్లూ ఎకానమీకి విస్తృత అవకాశాలు: డాక్టర్ శ్రీనివాసకుమార్

మరో ముఖ్య అతిథిగా హాజరైన భారత ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసకుమార్ తుమ్మల మాట్లాడుతూ మత్స్యరంగం, షిప్పింగ్, పవనశక్తి, తరంగ శక్తి, పర్యాటకం, లాజిస్టిక్స్ తదితర రంగాల ద్వారా బ్లూ ఎకానమీకి విస్తృత అవకాశాలున్నాయన్నారు. సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థతోపాటు సామాన్య ప్రజల జీవనంపై కూడా ఉంటుందన్నారు.డీప్ ఓషన్ మిషన్ వంటి కార్యక్రమాలు బ్లూ ఎకానమీ అభివృద్ధికి కీలకంగా మారుతున్నాయన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్ళను గుర్తించి వాటికి సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

### ప్రతి రంగాన్ని సమన్వయం చేయాల్సిన అవసరం ఉంది:

హైదరాబాదు ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ టీఎం బాలకృష్ణన్ నాయర్ మాట్లాడుతూ బ్లూ ఎకానమీ అభివృద్ధికి సముద్ర ఆధారిత ప్రతి రంగాన్ని సమన్వయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ రంగాల నిపుణులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి పనిచేసే సహకార కేంద్రంగా ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎదగాలని ఆకాంక్షించారు.వివిధ సంస్థల మధ్య సహకారాన్ని పెంచడంతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో ముద్ర విజ్ఞానానికి సంబంధించిన ప్రాంతీయ స్థాయి పరిశోధనా, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా ఈ సంస్థను తీర్చిదిద్దవచ్చని చెప్పారు. విద్యార్థులు, యువ పరిశోధకులను సముద్ర విజ్ఞానం బ్లూ ఎకానమీ రంగాల వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

### విజ్ఞాన్స్-ఇన్‌కాయిస్‌ల మధ్య అవగాహనా ఒప్పందం:

సముద్ర విజ్ఞానం, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిని మరింత వేగవంతం చేసేందుకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా సముద్ర పరిశీలన, సమాచార వ్యవస్థల అభివృద్ధి, రీసెర్చ్ ప్రాజెక్టులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో ఇరు సంస్థలు సంయుక్తంగా పనిచేయనున్నాయి. విద్యార్థులు, యువ పరిశోధకులకు బ్లూ ఎకానమీ, మెరైన్ టెక్నాలజీ రంగాలలో ప్రత్యక్ష శిక్షణ, ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తూ ప్రాంతీయ స్థాయి పరిశోధనా కేంద్రంగా తీర్చిదిద్దడమే ఈ ఒప్పందం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.

### బ్లూ ఎకానమీ అభివృద్ధికి రాష్ట్రంలో అపార అవకాశాలు:

విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విస్తారమైన తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో బ్లూ ఎకానమీ అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. బ్లూ ఎకానమీ అంటే కేవలం చేపలు, షిప్పింగ్ మాత్రమే కాదని, సముద్ర ఖనిజాలు, ఇంధనం, పర్యాటకం, మెరైన్ టెక్నాలజీ విస్తృత సమూహమని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో డీప్ ఓషన్ మిషన్ క్లైమేట్ చేంజ్, రీసెర్చ్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లకు ఈ సెంటర్ ద్వారా ప్రాధాన్యమిస్తామన్నారు. భవిష్యత్ తరాలకు సముద్ర వనరులను సుస్థిరంగా అందించడం మనందరి బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వం-పరిశ్రమ-విద్యాసంస్థలు కలిసి పనిచేసే సమగ్ర వేదికగా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్ది, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామని ఆకాంక్షించారు.

### రాష్ట్రంతో పాటు దేశానికి ఎంతో ఉపయోగకరం: పార్లమెంట్ సభ్యుడు

విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ భారతదేశంలో బ్లూ ఎకానమీపై ప్రత్యేకంగా పనిచేసే కేంద్రాలు చాలా పరిమితంగా ఉన్న నేపథ్యంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆఫ్‌షోర్ ఎనర్జీ, మెరైన్ బయోటెక్నాలజీ, ఖనిజ వనరులు, ఆక్వా, మత్స్యరంగం, సీవీడ్ వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. సముద్ర వనరులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మలచడం, జీఐఎస్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ రైతులు, మత్స్యకారులకు నేరుగా ఉపయోగపడే పరిష్కారాలను అందించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఇస్రో మాజీ సైంటిఫిక్ సెక్రటరీ, అంతరిక్ష కార్పోరేషన్ మాజీ సీఎండీ డాక్టర్ వి.ఎస్.హెగ్డే, సతీష్ ధావన్ స్పేస్ సెంటర్(ఇస్రో ) మాజీ డిస్టింగ్విష్డ్ సైంటిస్ట్, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ వెల్లంకి శేషగిరిరావు, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మాజీ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ కె.హనుమంతరావు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం బ్లూ ఎకానమీ సెంటర్‌తో ప్రత్యేకంగా అనుసంధానమైన అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.

# జానపద కళారూపాల ప్రదర్శన

తెనాలి ఆగస్ట్ 22(ప్రభాతవార్త): అంతర్జాతీయ జానపద కళా దినోత్సవం సందర్భంగా అభ్యుదయ కళా సమితి ఆధ్వర్యంలో, శనివారం పురవీధుల్లో జానపద కళారూపాలు చెక్కభజన, కోలాటం,గాయని గాయకులతో శివాజీ చౌక్ నుండి ఊరేగింపు ప్రారంభమై, గాంధీ చౌక్ మీదగా శ్రీవాసవి



కన్యకా పరమేశ్వరి దేవస్థానం వరకు కోలాహలంగా వేడుక జరిగింది. ఈ వేడుకలో కుచ్చుల పాడు చెక్కభజన, కోలాటం భజన మాస్టర్ రమేష్, అప్పారావు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిపారు.ఈ కార్యక్రమంలో,బొల్లిముంత కృష్ణ, బివి రావు , బెల్లంకొండ వెంకట్, లక్కరాజు లక్ష్మణరావు, రఘునాథరావు, నీలాంబరం, రమేష్, ఆదినారాయణ, యోహాను, రత్నకుమారి, బెజ్జంకి నాగమణి, అనురాధ, మోనిక, అనురాధ, వెంకటరమణ, సునీత, తుమ్మ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# సంఘంజాగర్లమూడి లో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

తెనాలి ఆగస్ట్ 22(ప్రభాతవార్త): పద్మ విభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి 71వ జన్మదిన సందర్భంగా,సంగం జాగర్లమూడి లోని యూనియన్ బ్యాంక్ వద్ద మళ్ళ సంగమేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా 71



సంవత్సరాల జన్మదిన సందర్భంగా 71 కేజీల కేక్ కటింగ్, వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం మరియు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు తోటకూర వెంకటరమణ రావు, సంగం జాగర్లమూడి గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు పసుపులేటి వెంకట నరసమ్మ, జనసేన సీనియర్ నాయకులు పాలడుగు రవీంద్ర బాబు , పసుపులేటి వెంకటేశ్వరరావు విచ్చేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమ నిర్వహణకు యన్నం పోలేశ్వరావు , సయ్యద్ నాగూర్ భాష, అవనిగడ్డ ధనరాజ్,నాగమోతు వెంకటకృష్ణ ఎంతగానో తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ జనసైనికులు, మెగా అభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు

తెనాలి ఆగస్ట్ 22(ప్రభాతవార్త): స్థానిక బాలాజీ రావు పేట లోని ప్రియ థియేటర్ ఎదురు గల కోట బద్రీనాథ్ స్థలం నందు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ



నారాయణ, శ్రీ మహాలక్ష్మి పూజాది కార్యక్రమాలను శనివారం వైభవంగా నిర్వహించారు.తొలుత శ్రీ వెంకటేశ్వర స్వామికి, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సంకీర్తన బృందం నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఆర్. వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నారాయణ అక్షర దివ్య క్షేత్రం కు సేకరిస్తున్న భూదాన కైంకర్య సేవకు శనివారం అనేక మంది భక్తులు భూదాన విరాళాన్ని అంద చేయడం జరిగిందన్నారు. ఎంతో పవిత్రమైన భూదాన కైంకర్య సేవలో యువత పాల్గొనడం సంతోషకరమన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించనున్న నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం కు భక్తులందరూ తమ శక్తి కొలది భూదాన విరాళ కైంకర్య సేవలో పాల్గొనాలని పేర్కొన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో 7 శనివారాలు పాటు ఉచిత సామూహిక శ్రీ వెంకటేశ్వర స్వామి , శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండవ శనివారం వీరిశెట్టి భాస్కర్ దంపతులు సహకారంతో భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడం జరిగిందన్నారు. వైఖాన సాగమపండితులు వేదాంతం నాగ మారుతి పూజా విశిష్టతను వివరించారు. అనంతరం భూదాన విరాళం అందజేసిన దాతలను ట్రస్టు సభ్యులు అభినందించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, ముదుపల్లి చంద్రశేఖర్, గుడివాడ బాలకృష్ణ, జంజం రామారావు, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ, ట్రస్టు సభ్యులు రొంపిచర్ల సురేష్ ,మాజేటి వెంకటేష్ , కాలేపల్లి రాజశేఖర్, అంబటి శ్రీనివాసరావు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడు అవగాహనలో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,ఆగష్టు 22,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం నేత్ర వ్యాధులు,చర్మవ్యాధులపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆగస్టు 23 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే 409వ ఆరోగ్యసభకు నేత్రవైద్య నిపుణులు డాక్టర్ జి.శ్రీనివాస్ పవన్‌కుమార్, చర్మవైద్య నిపుణులు డాక్టర్ పి.సౌమ్య హర్షిత ప్రధానవక్తలుగా పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# కాలువల పూడికతీత పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 22(ప్రభాతవార్త): తెనాలి పురపాలక సంఘ పరిధిలోని 26వ మరియు 27వ వార్డులలో, డొంక రోడ్డులో శనివారం మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు పర్యటించి మంచి నీటి నాణ్యతను నిర్ధారించేందుకు వాటర్ శాంపిల్‌ను పరిశీలించారు. అదేవిధంగా, పంట కాలువ పూడికతీత పనులను పరిశీలించి,పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేసి, కాలువల్లో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.అనంతరం, కమ్యూనిటీ టాయిలెట్లు మరియు బిల్డింగ్ ప్లాన్‌లను పరిశీలించి,బిల్డింగ్ ప్లాన్ అనుమతి లేని నిర్మాణ పనులను గుర్తించి, వాటిని వెంటనే నిలిపివేయించారు.అనంతరం సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు మరియు తగు ఆదేశాలు జారీ చేశారు. కమీషనర్ వెంట పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు క్లస్టర్ కాంప్లెక్స్‌ను చక్కగా ఉపయోగించుకోవాలి

కాకుమాను ఆగస్టు 22 (ప్రభాత వార్త) : ప్రైమరీ క్లస్టర్ కాంప్లెక్స్ నిర్వహణలో భాగంగా మండలంలోని అన్నిపాఠశాలల్లోని 1,2 తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులకు జడ్పీ హైస్కూల్ చిన్నలింగాయపాలెం లో ఛైర్మన్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈకాంప్లెక్స్‌ని మండల విద్యాశాఖాధికారి కెన్నెడీ విజిట్ చేసి ఉపాధ్యాయులను పాఠశాలల్లో విద్యాబోధన ఆకర్షనీయవంతం గా విద్యార్థులు ఆక్టివ్ గా పార్టిసిపేట్ అయ్యేవిధంగా ఉండాలని సూచించారు. పాఠశాల రోల్ పెంచి, హాజరు శాతం తగ్గకుండా చూడాలని, నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఐ ఎఫ్ బి ప్యానెల్ ద్వారా వీడియోలతో ఉపాధ్యాయు లకు ఉపయోగపడే విధమైన విషయాలు తెలియపరిచారు. ఛైర్మన్ అజయ్ ఉపాధ్యాయులతో చర్చా కార్యక్రమం ద్వారా వారు విద్యాబోధనలో అంతరాయలు తొలగించుటకు పలు సూచనలు చేసారు. మోడల్ లెసన్ నిర్మలదేవి చక్కగా చెప్పారు.,రిసోర్స్ పర్సన్ గా వీరాంజనేయులు వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో వివిధపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# గుంటూరులో రెవెన్యూ ఉద్యోగులకు మెగా ఉచిత వైద్య శిబిరం

## ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే ప్రజలకు సంపూర్ణ సేవలు : జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ..

**గుంటూరు మెడికల్,ఆగస్టు 22:(ప్రభాతవార్త :** ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే ప్రజలకు సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ సి యం. సాయి కాంత్ వర్మ అన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా శనివారం గుంటూరు నగరంలోని బిఆర్ స్టేడియంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.



వీఆర్వో స్థాయి నుంచి డిప్యూటీ కలెక్టర్ల వరకు రెవెన్యూ శాఖకు చెందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సహమతమయ్యే రెవెన్యూ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణ కోసం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని ప్రతి రెవిన్యూ ఉద్యోగి వారి కుటుంబ సభ్యులతో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇందులో పాల్గొన్న వివిధ హాస్పిటల్ యాజమాన్యాలకు, డాక్టర్లకు తమ ధన్యవాదాలన్నారు.

గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్.. మాట్లాడుతూ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని సుమారు 1,600 మంది రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిపి 3,000 మందికి పైగా ఈ వైద్య శిబిరం ద్వారా సేవలు పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా రెవెన్యూ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే నజీర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ, ప్రతి గడపకూ చేర్చడంలో రెవెన్యూ సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో ముఖ్యమైనవన్నారు. నిరంతరం పని ఒత్తిడిలో విధులు నిర్వహించే ఉద్యోగులు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నజీర్ సూచించారు.

ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు.. మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనిచేసే ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ విధానాల్లో మార్పులు, రైతాంగ సమస్యలు, భూ వివాదాలు, వివిధ రకాల పిటిషన్ల పరిష్కారం వంటి అంశాల్లో నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేయాల్సి వస్తోందన్నారు. ఈ పని ఒత్తిడి ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్‌తో పాటు 8 రకాల ప్రధాన ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు 33 మంది నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా ఆరోగ్యాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు.. మాట్లాడుతూ తీవ్రమైన పని ఒత్తిడి కారణంగా రెవెన్యూ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగుల కోసం ఇలాంటి మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందస్తుగా ఆరోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన వైద్య చికిత్స పొందేందుకు ఈ శిబిరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, ఆర్డీఓ శ్రీనివాసరావు, డి యం హెచ్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల నుంచి మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది.

# ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## జేఎన్టీయూకే విసిసిఎస్ఆర్‌కె ప్రసాద్

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు 22, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జేఎన్టీయూకే విసి సి ఎస్ ఆర్ కె ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మూడవ పట్టభద్రుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జేఎన్టీయూకే విసి ప్రొఫెసర్ సిఎస్



ఆర్ కె ప్రసాద్, గౌరవ అతిథిగా ఇన్ఫోసిస్ ఏపీ డెలివరీ, డెవలప్మెంట్ సెంటర్ హెడ్ నర్రా సురేష్ హాజరయ్యారు. ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులను పూలదండలతో స్వాగతిస్తూ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జేఎన్టీయూకే విసి ప్రసాద్ మాట్లాడుతూ..ఇది పట్టభద్రులందరు విద్యార్థుల జీవితాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. 20222026 బ్యాచ్ విద్యార్థుల విద్యా విజయాలను వేడుకగా జరుపుకోవడానికి విద్యార్థులు, అధ్యాపకులు మరియు కుటుంబ సభ్యులు ఒకచోట చేరడంతో ఈ కార్యక్రమం గర్వం, ఆనందం మరియు జ్ఞాపకాల కలయికగా నిలిచిందని వివరించారు. విసి తమ ప్రసంగంలో విద్యార్థులు తమ జీవితాల ఆశ్చర్యం, నిజాయితీ మరియు విద్యతో పాటు వచ్చే బాధ్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. గౌరవ అతిథి ఇన్ఫోసిస్ ఏపీ డెలివరీ, డెవలప్మెంట్ సెంటర్ హెడ్ నర్రా సురేష్ మాట్లాడుతూ..విద్యార్థులు తమ లక్ష్యాలను అభిరుచి మరియు పట్టుదలతో సాధించేలా ప్రేరేపిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. పట్టభద్రులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు అవార్డులు పంపిణీ చేయడంతో పాటు, విద్యాపరంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపునిచ్చారు. విద్యార్థులు హృదయపూర్వక ప్రసంగాలు మరియు భావోద్వేగభరితమైన వీడ్కోలు ద్వారా తమ కృతజ్ఞతను తెలియజేశారు. సహవిద్యార్థులు తమ కళాశాల ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటుండగా, ఆ వాతావరణం ఉత్సాహంతో మరియు తీపిదేఠ భావోద్వేగాలతో నిండిపోయింది. అనంతరం సంతోషం సామూహిక ఫోటో సెషన్ మరియు అల్పాహారం అందించబడ్డాయి. కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ..ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు అధ్యాపకులను సన్మానం, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పట్టభద్రుల దినోత్సవ వేడుకల కార్యక్రమం కేవలం ఒక ముగింపు మాత్రమే కాదని, ఇది ఒక నూతన ఆరంభమన్నారు. ఇది గడిచిన సంవత్సరాల కష్టాన్ని, జ్ఞాపకాలను వేడుకగా జరుపుకుంటూ ఆశాజనకమైన అవకాశాలతో నిండిన భవిష్యత్తు చూసేందుకు వెళ్లడంఅన్నారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపల్ డాక్టర్ పి. బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, వివిధ శాఖల హెచ్ఓడిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 71 వ జన్మదిన వేడుకలు

**మంగళగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో కాజా టోల్ గేట్ సమీపంలో ఉన్న అమెరిని బాలికల ఆశ్రమంలో 60 మంది బాలికలకు పండ్లు స్వీట్స్ స్నాక్స్ పంపిణీ చేయడం జరిగినది వాళ్ళ సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు. తెలుగు చలనచిత్ర రంగానికి, కోట్లాది మంది గుండెల్లోనూ మెగాస్టార్ అంటే కేవలం



చిరంజీవి ఒక్కరేనని, అలాంటి మహోన్నత నటుడు, మానవతావాది భారత సినీ చరిత్రలో మళ్లీ పుట్టడని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ కొనియాడారు. పద్మవిభూషణ్, మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 71వ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఇష్ట ఆరాధ్య దైవమైన ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో చిరంజీవి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ సినీ, సామాజిక రంగాలకు మరిన్ని సేవలందించాలని ప్రత్యేక అర్చనలు చేశారు. చిరంజీవి కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ కోట్లాది మందికి ప్రాణదాతగా నిలిచారని ప్రశంసించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి చిరంజీవి యువత పిఆర్పి శ్రీను, తాడేపల్లి చిరంజీవి యువత దావులూరు శ్రీనివాసరావు, కే డేవిడ్, ఎస్ కోటేశ్వరరావు, ఎం ప్రభుదాస్, బల్లా శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాధారణ వైద్యశాల సూపరింటెండెంట్ ను సత్కరించిన హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్

**గుంటూరు విద్య ఆగస్టు 22 ప్రభాతవార్త :** హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు , గుంటూరు ప్రభుత్వ సాధారణ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ జి. దుర్గాప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.వి.నాగభూషణం తెలియచేశారు. కోస్తా జిల్లాలో పేరుగాంచిన



గుంటూరు ప్రభుత్వ సాధారణ వైద్యశాల బాధ్యతలు స్వీకరించటం గొప్ప అవకాశమని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధిలో హిందూ ఫార్మసీ యాజమాన్యం ఎప్పుడు సహాయ సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డా.ఎస్.మధుసూదనరావు , ఫార్మాడి డైరెక్టర్ డా.పి.సీతారామయ్య తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏ.ఎం.రెడ్డి కళాశాలలో ఘనంగా డిప్లొమా ఫ్రెషర్స్ డే

**రొంపిచర్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఏ.ఎం.రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లో ద్వితీయ సంవత్సరం డిప్లొమా విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ"తిలీళి వినిశ్రీగి జూతిజుని 2026" ఫ్రెషర్స్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా




ఉన్నత విద్యాశాఖ ఉప సంచాలకులు డాక్టర్ బి. నాగేశ్వరరావు పాల్గొని, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు విలువలు, నాకత్వ లక్షణాలు, ఆవిర్కణాత్మక ఆలోచనలు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. డిప్లొమా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కృష్ణారెడ్డి, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. మల్లికార్జున్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. భార్గవభూషణ్ రావు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అంజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# గుంటూరులో ఈజీ హోం ఫైనాన్స్ నూతన శాఖ ప్రారంభం

## అన్ని వర్గాల వారికి గృహ రుణాలు.. గృహ తనఖా రుణాల సౌకర్యం

**గుంటూరు మెడికల్, ఆగస్టు22(ప్రభాతవార్త : :** ఈజీ హోం ఫైనాన్స్ నూతన శాఖను గుంటూరు అరండల్‌పేట 10వ లైనులో ఘనంగా ప్రారంభించారు. సంస్థ




దక్షిణ ప్రాంతీయ అధిపతి శబరి అభిలాష, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ ప్రాంతీయ వ్యాపార అధిపతి సి. వంశీ, ఆంధ్రప్రదేశ్ వ్యాపార అధిపతి టి. పిళ్లై శాఖను ప్రారంభించారు.ఈ నూతన శాఖలో గృహ రుణాలు, గృహ తనఖా రుణాలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల వారికి రుణ సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.రుణాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం శాఖ నిర్వాహకుడు కె. ఏసుదానం (దానియేలు)ను సంప్రదించవచ్చని తెలిపారు.

# మహాప్రస్థానం కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం : మంత్రి నాదెండ్ల

**తెనాలి ఆగస్ట్ 22(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని బీసీ కాలనీలో మహాప్రస్థానం ప్రాంగణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహాప్రస్థానం కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ సమాజ సేవలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. తమ సమయాన్ని వెచ్చించడంతో పాటు, సొంతంగా నిధులు సమకూర్చి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్న కమిటీ సభ్యుల సేవాభావాన్ని ప్రశంసించారు.ప్రత్యేకంగా హనుమంతరావు, దాకా సాంబిరెడ్డి, కమిటీ సభ్యులందరికీ మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందనలు తెలిపారు.మహాప్రస్థానం ప్రాంగణంలో ఇప్పటికే కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, తెనాలి మున్సిపాలిటీతో పాటు ఎంపీ నిధుల నుంచి కూడా



సహకారం అందించిందని మంత్రి తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న చిన్నచిన్న పనులను త్వరలో పూర్తి చేసి, ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తెనాలి మున్సిపల్ కార్పొరేషన్ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యులను కోల్పోయిన సమయంలో దూర ప్రాంతాల నుంచి వచ్చే కుటుంబాలు అంత్యక్రియలు, తదనంతర కార్యక్రమాలను నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటారని మంత్రి పేర్కొన్నారు. అలాంటి కుటుంబాలకు మహాప్రస్థానం ప్రాంగణంలో వసతి కల్పించడం ద్వారా కమిటీ ఎంతో గొప్ప సేవ చేస్తోందన్నారు.ఒకేసారి ఐదారు కుటుంబాలు ఇక్కడ ప్రశాంతంగా ఉండి తమ సంప్రదాయ కార్యక్రమాలను పూర్తి చేసుకునేలా సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. తెనాలిలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి సౌకర్యాలను ఏర్పాటు చేసే దిశగా మున్సిపాలిటీ తరఫున ఆలోచిస్తున్నామని తెలిపారు.అలాగే పాపయ్య చౌదరి కోసం సుమారు రూ.15 లక్షలతో కొత్త వాహనాన్ని ఏర్పాటు చేస్తున్న మహాప్రస్థానం కమిటీకి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్న మహాప్రస్థానం కమిటీ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని మంత్రి ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా కమిటీకి అవసరమైన సహకారాన్ని తెనాలి మున్సిపల్ కార్పొరేషన్ తరఫున అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహాప్రస్థానం కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో వినుకొండను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం : చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ, ఆగస్ట్22,ప్రభాతవార్త:** స్వచ్ఛతలో వినుకొండను రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డు ఓబయ్య కాలనీలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి జీ.వీ పాల్గొన్నారు. కూటమి నాయకులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,స్థానికులు



కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ స్వచ్ఛతలో వినుకొండ ప్రస్తుతం రాష్ట్రంలో టాప్5లో నిలవడం సంతోషకరమని రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ర్యాంకు సాధించేలా మున్సిపల్ యంత్రాంగం,ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళ్తామన్నారు. గతంలో స్వచ్ఛత విషయంలో వెనుకబడిన వినుకొండను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక దృష్టితో అగ్రస్థానాల వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం అమలులో వినుకొండను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు,వ్యాపారులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్వచ్ఛ వినుకొండ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం పర్యావరణ పరిరక్షణకు అత్యంత అవసరమని జీవీ పేర్కొన్నారు. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ప్రజలు వినియోగించకుండా స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. వ్యాపారులు కూడా నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల విక్రయాన్ని నిలిపివేసి స్వచ్ఛ వినుకొండ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయించే వారిపై అధికారులు చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో చెత్త నిర్వహణ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసి పట్టణాలు,గ్రామాల్లో పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోయే పరిస్థితి తీసుకొచ్చారని జీవీ విమర్శించారు. ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేసినా చెత్తను సక్రమంగా తొలగించలేకపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడంతో పాటు శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తడి చెత్త,పొడి చెత్తను మూలస్థాయిలోనే వేరు చేయడం ద్వారా వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టవచ్చని చెప్పారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి,సేంద్రియ ఎరువుల తయారీ వంటి విధానాలతో వ్యర్థాలను ఉపయోగకరమైన వనరులుగా మార్చే కార్యక్రమాలను ప్రభుత్వ ప్రోత్సహిస్తోందన్నారు. వినుకొండలోనూ తడి-పొడి చెత్త వేరు చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వచ్ఛాంధ్రతో పాటు ఆరోగ్యాంధ్ర,సంతోషాంధ్ర లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అని జీవీ పేర్కొన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వం లేదా మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని,ప్రతి కుటుంబం,ప్రతి వ్యాపారి,ప్రతి పౌరుడు భాగస్వామి అయినప్పుడే స్వచ్ఛ వినుకొండ లక్ష్యం సాకారమవుతుందన్నారు. ఇంటి నుంచే తడి-పొడి చెత్తను వేరు చేయడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని జీ.వీ పిలుపునిచ్చారు.

# మంగళగిరి నియోజకవర్గ తెదేపా కార్యాలయం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**మంగళగిరి, ఆగష్టు 22, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి టీడీపీ నాయకులు శంకుస్థాపన కార్యక్రమాన్ని శనివారం మంగళగిరి గౌతమ బుద్ధా రోడ్డు, రహదారి బంగ్లా వద్ద నిర్వహించారు.మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ చొరవతో సర్వే నంబర్ 791/4లోని 50 సెంట్ల స్థలంలో జి+1 అంతస్తులతో నూతన టీడీపీ కార్యాలయాన్ని నిర్మించనున్నారు.నూతన కార్యాలయంలో సుమారు 250 మంది కూర్చునే విధంగా ప్రత్యేక హాలు, పలు ఛాంబర్లు, కాన్ఫరెన్స్ రూమ్‌తో పాటు మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ కోసం ప్రత్యేక ఛాంబర్‌ను ఏర్పాటు చేయనున్నారు. పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు, సమీక్షలు నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలతో కార్యాలయాన్ని ఆధునికంగా నిర్మించనున్నారు.అలాగే కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ రావు, సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, ఆకురాతి నాగేంద్రం, జొన్నాదుల బాలకృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీలకు నైపుణ్యాలను పెంపొందించడమే జ్ఞానజ్యోతి శిక్షణ లక్ష్యం : ఎంఈఓ-2 నిర్మల

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు 22, ప్రభాతవార్త :** అంగన్వాడి కార్యకర్తలకు నైపుణ్యాలను పెంపొందించడమే జ్ఞానజ్యోతి శిక్షణ లక్ష్య ్యమని మండల విద్యాశాఖ అధికారి 2 నిర్మల పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



అంగనవాడి కార్యకర్తలకు రెండవ విడత జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ 2 నిర్మల హాజరై మాట్లాడుతూ.. చిన్నారుల తొలి విద్యభ్యాస దశ ఎంతో కీలకమని, ఈ దశలో వారికి అందించే బోధన భవిష్యత్తులో వారి అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని తెలియజేశారు. అందువల్ల అంగన్వాడీ కార్యకర్తలు ఆధునిక బోధనా పద్ధతులను అవగాహన చేసుకుని పిల్లలకు ఆసక్తికరమైన రీతిలో విద్యను అందించాలని సూచించారు. అంగన్వాడీల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందజేసే సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, కార్యకర్తలకు నైపుణ్యాలను పెంపొందించడమే ఈ శిక్షణ ఉద్దేశ్యమన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు వివిధ సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, చిన్నారుల అభివృద్ధి, ప్రీస్కూల్ విద్య, పిల్లలలో అభ్యసన సామర్థ్యాల పెంపుదల, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలను వివరించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసుగల చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించాలని సూచించారు.డిఆర్పీలు మల్లేశ్వరి, సిహెచ్. నాగిరెడ్డి, టి.శివప్రసాద్ మాట్లాడుతూ..అంగన్‌వాడీ కార్యకర్తలకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులతో ప్రేమపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి ఆటలు, పాటలు, కథలు తదితర కార్యక్రమాల ద్వారా విద్యను అందించాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధిని నిరంతరం పర్యవేక్షి స్తూ, తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన, నైపుణ్యమైన సేవలకు కృషి ఉందని మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో నిపుణుల మార్గదర్శకత్వంలో వివిధ అంశాల ప్రాక్టికల్ అవగాహన కల్పించడంతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎదురయ్యే సమస్యలను చర్చించి వాటి పరిష్కార మార్గాలను వివరించారు. వట్టిచెరుకూరు, గుంటూరు రూరల్ మండల పరిధిలో మొత్తం 72 అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులు ఈ మూడు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని,శిక్షణ ద్వారా తమ విధులు, బాధ్యతలపై మరింత అవగాహన పెంచుతామని చెప్పారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కె. చిన్నమ్మాయి పి.మాధవి, ఎంవి. రత్నం, అంగనవాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మలినేనిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ పై అవగాహన

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుల్లడిగుంట గ్రామం వద్దనున్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రామ్ 7వ రోజు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీమ మరియు అహల్య నిర్మాణ వ్యవస్థాపకులు శివ మకుటం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శివ మకుటం మాట్లాడుతూ.. విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు నూతన సాంకేతికతలను ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు తమ విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్‌లో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులు, వాటి వినియోగం, విద్యార్థులకు అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించారు. విద్యార్థులు ఆసక్తితో కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై అవగాహన పొందారు. కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతికతపై ఆసక్తిని పెంపొందించే విధంగా విజయవంతంగా కొనసాగింది.కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, వివిధ శాఖల హెచ్‌ఓడిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# హరిచంద్రపురం నుండి నకరికల్లు కుడి కాలువ వరకు ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

**నకరికల్లు,ఆగస్టు 22 ప్రభాతవార్త :** హరిచంద్రపురం నుండి నకరికల్లు కుడి కాలువ వరకు ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. స్థానిసిపిఐ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ శాసన సభ స్పీకర్ కోడెల శివప్రసాద్ శంకుస్థాపన చేసిన హరిచంద్రపురం నకరికల్లు ఎత్తిపోతల పథకాన్ని పల్నాడు ప్రజల రైతాంగ జీవనాడని అలాంటి పథకాన్ని పాలకులు నిరక్ష్యం చేయటం తగదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా పల్నాడు జిల్లా, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలో త్రాగు, సాగునీరు పుష్కలంగా లభిస్తుందన్నారు. అలాగే డెల్టా ప్రాంతం లాగా ఇక్కడ భూములు సాగు చేసుకోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టును ప్రారంభించిన టిడిపి ప్రభుత్వం పథకాన్ని పూర్తి చేయడానికి సరైన ప్రణాళిక రూపొందించి నిధులు కేటాయించాలని సిపిఐ పార్టీ కోరుతుందన్నారు.పల్నాడు జిల్లా కరువు కోరల్లో కొట్టుమిట్టాడుతుందని ఎక్కడో మహారాష్ట్రలో ప్రాజెక్టులు నిండి నాగార్జునసాగర్ కు నీరు వస్తే తప్ప ఈ పల్నాడు, ఉమ్మడి గుంటూరు బాపట్ల ప్రకాశం జిల్లాలో త్రాగునీరు సాగునీరు పశువులకు నీరు అందలేని పరిస్థితిలో రైతాంగం, ప్రజలు ఉన్నారని, నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టుకు ప్రత్యాయమే హరిచంద్రపురం నకరికల్లు ఎత్తిపోతల పథకం అని ఎల్ ని నోవా ప్రభావం వల్ల పల్నాడు జిల్లా భూములు బీడు భూములుగా మారాయన్నారు. రాష్ట్రంలోని పల్నాడు జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులన్ని ఎత్తిపోతల పథకాలు అన్నిటిని తక్షణమే పూర్తి చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కు చట్టబద్ధత చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ రాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

23-08pg10exHMNWJQE:23-08pg10exHMNWJQE.qxd 22/Aug/26 10:39 PM Page 1



### బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్..

## ట్రీసా-గాయత్రికి రెండో డబుల్స్ పతకం




**న్యూఢిల్లీ:** భారత మహిళల డబుల్స్ స్టార్లు ట్రీసా జాలీ, గాయత్రి గోపీచంద్‌ల అద్భుత ప్రస్థానం శనివారం బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్స్‌లో ముగిసింది. ప్రపంచ నంబర్ 1 ఆటగాళ్ళైన చైనాకు చెందిన లియు షెంగ్ షు-టాన్ నింగ్‌లతో జరిగిన పోరులో ఈ జంట మూడు గేమ్‌లలో 21-18, 13-21, 8-21 తేడాతో పోరాడి ఓడిపోయి, చారిత్రాత్మక కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ట్రీసా-గాయత్రి చైనా ద్వయాన్ని ఇబ్బంది పెట్టారు. ముఖ్యంగా ట్రీసా నెట్ వద్ద అద్భుతంగా రాణించడంతో, తొలి గేమ్‌లో 7-2 ఆధిక్యాన్ని సాధించారు. అయితే చైనా జోడి ఎదురుదాడి చేసి ఒత్తిడి పెంచుతూ తిరిగి ఆధిక్యాన్ని చేజిక్కించుకుంది. భారత బ్యాక్‌కోర్ట్‌లో పదేపదే ఖాళీలను కనుగొంటూ, వారు వరుసగా 10 పాయింట్లు సాధించి 12-7తో తొలిసారి ఆధిక్యంలోకి వచ్చారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీ, చివరి దశకు చేరుకునే సమయానికి చైనా 18-16 స్వల్ప ఆధిక్యంలో ఉంది. అయితే, భారత్ జంట జోరు పెంచి, తర్వాతి 5 పాయింట్లు గెలుచుకుని తొలి గేమ్‌ను కైవసం చేసుకున్నారు. రెండవ గేమ్‌లో భారత్ ద్వయం కొన్ని అనవసర తప్పిదాలతో చైనా ఆరంభంలోనే ఆధిక్యం సాధించింది. ట్రీసా-గాయత్రి కోలుకుని 11-10తో స్వల్ప ఆధిక్యంలోకి వచ్చారు. అయితే, విరామం తర్వాత ఆట గమనం ఒక్కసారిగా మారిపోయింది. ట్రీసా-గాయత్రి అనవసర తప్పిదాలు చోటుచేసుకోవడంతో, వారు తర్వాతి 13 పాయింట్లలో కేవలం రెండింటిని మాత్రమే గెలుచుకోగలిగారు. దీంతో చైనా జట్టు మ్యాచ్‌ను సమం చేసి, నిర్ణయాత్మక గేమ్‌కు దారితీసింది. మూడవ గేమ్‌లో, భారత జోడీ ఇబ్బంది పడింది. చైనా బౌలింగ్ దాడితో వారు క్రమంగా తడబడటంతో, వారి ఆటలో వరుసగా బలహీనమైన షాట్లు చోటుచేసుకున్నాయి. లియు-టాన్ ఆటపై పట్టు సాధించి, చివరికి మ్యాచ్‌ను ముగించారు.

## నేడే శ్రీలంకతో కీలక రెండో టెస్ట్







**కొలంబో:** శ్రీలంకపై టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్ చేసేందుకు టీమిండియా రెడీ అవుతోంది. తొలి టెస్టులో 165 పరుగుల భారీ తేడాతో గెలిచిన భారత్, ఇప్పటికే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. కొలంబోలోని ఎస్ఎస్‌సీ స్టేడియం వేదికగా ఈ నెల 23 నుంచి రెండో టెస్ట్ ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు మరింత మెరుగుపరుచుకోవాలని గిల్ సేన చూస్తోంది. మరోవైపు సిరీస్ సమం చేయాలంటే ఆతిథ్య శ్రీలంక తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో టెస్టులో భారత బౌలింగ్ విభాగంలో ఒక మార్పు చోటుచేసుకోనుంది. తొలి మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, మానవ్ సుతార్ స్పిన్ మాయాజాలంతో లంకను దెబ్బకొట్టగా, కుల్దీప్ యాదవ్ మాత్రం లయ అందుకోలేకపోయాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం ఒకే వికెట్ తీశాడు. కుల్దీప్‌ను గిల్ కేవలం మూడో స్పిన్నర్‌గా చూస్తున్నట్లు అర్థమవుతోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కుల్దీప్‌కు సపోర్ట్‌గా ఉన్నా ఇప్పటికే సిరీస్‌లో ఆధిక్యం ఉండటంతో అతనికి విశ్రాంతినిచ్చి ఆల్‌రౌండర్ సారాంశ్ జైన్‌ను తుది జట్టులోకి తీసుకోనేందుకు సిద్ధమవుతోంది. జైన్ జట్టులోకి వస్తే బ్యాటింగ్ ఆర్డర్ మరింత బలోపేతం అవుతుంది. మరోవైపు శ్రీలంక జట్టును గాయాల సమస్య వేధిస్తోంది. సీనియర్ ఆటగాళ్లు కుశాల్ మెండిస్, దినేష్ చండిమాల్ గాయాల కారణంగా ఈ టెస్టుకు అందుబాటులో లేకపోవడం ఆ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. వారి స్థానంలో యువ ఆటగాళ్లను రంగంలోకి దించాల్సి వస్తోంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ 53.33 పాయింట్ల శాతంతో ఐదో స్థానంలో ఉండగా, శ్రీలంక 33.33 శాతంతో ఆరో స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో ఇరు జట్లకు ఈ మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది. భారత్ తుది జట్టు అంచనాకు వస్తే కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, దేవదత్ పడిక్కల్, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, మానవ్ సుతార్, కుల్దీప్ యాదవ్/సారాంశ్ జైన్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ. అలాగే శ్రీలంక జట్టులో లహిరు ఉదార, కమిల్ మిశార, పసిందు సూర్యబండార, కమిందు మెండిస్, ధనంజయ డిసిల్వా, నిరోషన్ డిక్వెల్లా, సోనాల్ దినూష, కేశర నువాంత, ప్రభాత్ జయసూర్య, అసిథ ఫెర్నాండో, లహిరు కుమార ఉన్నారు.

### డబ్ల్యూటిసి ఫైనల్స్ నుంచి 4 జట్లు ఔట్

# టీమిండియాకు కఠిన పరీక్షే

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నాలుగో సైకిల్ తుది దశకు చేరుకుంటున్న వేళ పాయింట్ల పట్టిక సమీకరణాలు ఉత్కంఠ రేపుతున్నాయి. డబ్ల్యూటీసీ ఫైనల్ 2027 పోరు కోసం ప్రధాన జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇప్పటికే కొన్ని జట్లు రేసు నుంచి పూర్తిగా తప్పుకోగా, అగ్రస్థానం కోసం కీలక జట్ల మధ్య అసలైన సమరం మొదలైంది. మొత్తం తొమ్మిది జట్లలో వెస్టిండీస్ అధికారికంగా నిష్క్రమించగా, ఇంగ్లండ్, పాకిస్తాన్, శ్రీలంకలకు దారులు మూసుకుపోయినట్లే కనిపిస్తున్నాయి. సాధారణంగా ఫైనల్ చేరాలంటే కనీసం 65 శాతం పాయింట్ల శాతం (పిసిటి) సాధించడం తప్పనిసరి. ప్రస్తుతం పాయింట్ల




పట్టికలో అగ్రస్థానంలో ఆస్ట్రేలియా (77.78), రెండో స్థానంలో దక్షిణాఫ్రికా (75.00), మూడో స్థానంలో న్యూజిలాండ్ (72.22) ఉన్నాయి. మరో 13 టెస్టులు ఆడాల్సిన ఆసీస్‌తో పాటు, చేతిలో పది టెస్టుల చొప్పున ఉన్న సఫారీలు, కివీస్ జట్లు ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకునేందుకు గట్టి పోటీనిస్తున్నాయి. ఈ లీగ్ దశలో వెస్టిండీస్ ప్రయాణం దాదాపు ముగిసింది. ఆడిన 12 టెస్టుల్లో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచి 20.83 శాతంతో 9వ స్థానానికి పడిపోయిన కరేబియన్ జట్టుకు మిగిలిన 2 మ్యాచ్‌ల్లో గెలిచినా ముందంజ వేసే అవకాశం లేదు. మరోవైపు పాకిస్తాన్, ఇంగ్లండ్, శ్రీలంక జట్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఎనిమిదో స్థానంలో ఉన్న పాకిస్తాన్ పాయింట్ల ఖాతాలో 22.22 శాతం మాత్రమే ఉంది. ఆ జట్టు ఫైనల్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే మిగిలిన 7 టెస్టుల్లో దాదాపు అన్నింట్లోనూ విజయం సాధించాల్సిందే. 13 మ్యాచ్‌లాడి 24.36 శాతంతో ఉన్న ఇంగ్లండ్‌కు మిగిలిన 8 టెస్టులు గెలిచినా అగ్రస్థానాలకు చేరుకోవడం కష్టమే. భారత్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్ ఆడుతున్న శ్రీలంక 33.33 శాతంతో నిలిచి, మిగిలిన 7 టెస్టులను తప్పక గెలవాల్సిన ఒత్తిడిలో పడింది. ఇక అనూహ్యంగా పుంజుకున్న బంగ్లాదేశ్ ప్రత్యర్థి ఆస్ట్రేలియాపై చారిత్రక విజయం సాధించి 66.67 శాతంతో నాలుగో స్థానానికి చేరుకుంది. చేతిలో మరో ఏడు టెస్టులు ఉండటం వారికి కలిసొచ్చే అంశం. ఇక టీమిండియాకు కఠిన పరీక్షే. ఇప్పటివరకు ఆడిన 10 టెస్టుల్లో 5 విజయాలు సాధించి 53.33 శాతంతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. మొత్తం 18 టెస్టుల షెడ్యూల్‌లో మిగిలిన ఎనిమిది మ్యాచ్‌ల్లో నిలకడగా రాణిస్తేనే భారత జట్టు వరుసగా మరోసారి ఫైనల్ చేరే అవకాశాలు సజీవంగా ఉంటాయి.




### వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్..

## భారత్ ఖాతాలో మూడు పతకాలు

### మాన్సీ రజతం, తన్వి, కోమల్ కాంస్యం

**స్లోవేకియా:** అండర్ 20, ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లర్లు మాన్సీ లాథర్ రజతం గెలుచుకోగా, తన్వి గుండేష్ మగ్దుమ్, కోమల్ కాంస్యం కైవసం చేసుకున్నారు. స్లోవేకియాలో శనివారం జరిగిన ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల రెజ్లింగ్ బృందం తమ ఖాతాలో ఒకే రోజు మరో మూడు పతకాలను చేర్చుకుంది. చైనాకు చెందిన చెన్లింగ్ సాంగ్‌తో హోరాహోరీగా జరిగిన ఫైనల్‌లో ఓడిపోవడంతో, 68 కేజీల విభాగంలో మాన్సీ స్వర్ణ పతకాన్ని త్రుటిలో కోల్పోయింది. ఈ రక్షణాత్మక పోరులో 1-2 తేడాతో ఓడిపోయిన ఈ భారత రెజ్లర్ రజత పతకంతో సరిపెట్టుకుంది. ఇక ప్లేఆఫ్‌లలో విజయాల ద్వారా భారత్ రెండు కాంస్య పతకాలను జోడించింది. 57 కేజీల విభాగంలో తన్వి గుండేష్ మగ్దుమ్, కెనడాకు చెందిన ఆగ్నియా క్రాకోవ్స్కాను 10-4 తేడాతో ఓడించి కాంస్యం కైవసం చేసుకుంది. ఆ తర్వాత 59 కేజీల విభాగంలో కోమల్, హంగేరీకి చెందిన ఎడా బాలాజ్‌పై 5-2 తేడాతో విజయం సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది.








## రెండో టెస్ట్‌లో 64 రన్స్‌కే కుప్పకూలిన బంగ్లా

### 101 రన్స్ ఆధిక్యంలో ఆస్ట్రేలియా

**క్వీన్స్‌లాండ్:** ఆస్ట్రేలియాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో సంచలన విజయంతో తొలి టెస్ట్‌లో శుభారంభం చేసిన బంగ్లాదేశ్ రెండో టెస్ట్‌లో ఆ జోరును కొనసాగించలేకపోయింది. తొలి టెస్ట్ పరాజయంతో పూర్తిగా పేస్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌ను ఆస్ట్రేలియా సిద్ధం చేయడంతోనే బంగ్లా బ్యాటర్లు తేలిపోయారనే వాదన తెరముందుకొచ్చింది. 41.5 ఓవర్లలోనే 13 బాంగ్లా వికెట్లు పడ్డాయంటేనే పిచ్ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మెకాయ్ వేదికగా శనివారం ప్రారంభమైన రెండో టెస్ట్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 34 ఓవర్లలో 64 పరుగులకే కుప్పకూలింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ (6/12) ఆరు వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించాడు. ప్యాట్ కమిన్స్ (3/25) మూడు వికెట్లు తీయగా, జోష్ హేజిల్ వుడ్ ఒక వికెట్ పడగొట్టాడు. తొలి టెస్ట్ సెంచరీ హీరో తాంజిద్ హసన్(0), షాద్‌మన్ ఇస్లాం(0) డకౌట్‌గా వెనుదిరిగారు. మెహ్‌దీ హసన్ మీరాజ్(11), హసన్ మహ్మూద్(10), తైజుల్ ఇస్లామ్(11 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌లో మొత్తం నలుగురు బ్యాటర్లు డకౌటయ్యారు. షోరిఫుల్ ఇస్లామ్(14), తైజుల్ ఇస్లామ్ ఆఖరి వికెట్‌కు 25 పరుగులు జోడించి జట్టుస్కోర్‌ను 64కు చేర్చారు. లేదంటే ఆ జట్టు చెత్త రికార్డ్‌ను మూటగట్టుకునేది. అనంతరం ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో తొలి రోజు ఆట ముగిసే సరికి 8 వికెటున కోల్పోయి 165 పరుగులు చేసింది. 41 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. మ్యాట్ రేన్ షా(8), మార్నల్ లబుషేన్(4), అలెక్సీ క్యారీ (5), వెబ్‌స్టర్ (0), పాట్ కమిన్స్ (0), మిచెల్ స్టార్క్ (1) తీవ్ర నిరాశపర్చారు. అయితే కామెరూన్ గ్రీన్ (51 నాటౌట్) అర్ధ సెంచరీ చేయగా, స్టీవ్ స్మిత్ (42) ట్రావిస్ హెడ్(22) రాణింగా, నాదన్‌లేన్ (10 నాటౌట్)తో క్రీజులో ఉన్నాడు. దీంతో తొలి రోజు ఆట ముగిసే సరికి ఆస్ట్రేలియా 8 వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేసి బంగ్లాదేశ్ కంటే 101 పరుగుల ఆధిక్యంలో ఉంది.

## రూ.3828 కోట్లకు టిక్‌టాక్ అమెరికాతో ఒప్పందం..!




**వాషింగ్టన్, ఆగస్టు 22:** చైనా సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్, దాని మాతృసంస్థ బైట్‌డ్యాన్స్ అమెరికాలో ఓ కీలక వివాదానికి ముగింపు పలికేందుకు సిద్ధమయ్యాయి. పిల్లల ఆన్‌లైన్ ప్రైవసీ ప్రొటెక్షన్ యాక్ట్ (సీఓపీపీఏ)ను ఉల్లంఘించి, వారి డేటాను అక్రమంగా సేకరించాయన్న ఆరోపణలపై యూఎస్ న్యాయ శాఖ దాఖలు చేసిన దావాను పరిష్కరించుకునేందుకు 400 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ. 3,828 కోట్లు చెల్లించడానికి అంగీకరించాయి. ఈ ఒప్పందం ప్రకారం టిక్‌టాక్ ముందుగా 300 మిలియన్ డాలర్లు చెల్లిస్తుంది. గతంలో టిక్‌టాక్ యాప్ అయిన మ్యూజికల్లీకి సంబంధించిన కోర్టు ఉత్తర్వులను రద్దు చేసిన తర్వాత అదనంగా మరో 100 మిలియన్ డాలర్లు చెల్లించనుంది. ఈ ఒప్పందానికి కోర్టు ఆమోదం లభించాల్సి ఉంది. పిల్లల గోప్యతకు సంబంధించిన కేసుల్లో ఇది అతిపెద్ద సెటిల్‌మెంట్లలో ఒకటని యూఎస్ న్యాయ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ సెటిల్‌మెంట్ అమెరికన్ పిల్లలకు, వారి తల్లిదండ్రులకు లభించిన గొప్ప విజయం. ఆన్‌లైన్‌లో పిల్లలకు రక్షణ కల్పించడం, వారి వ్యక్తిగత సమాచారాన్ని తీసుకునే కంపెనీలు చట్టపరమైన బాధ్యతలను నెరవేర్చేలా చూడటమే మా ప్రాధాన్యతని అసోసియేట్ అటార్నీ జనరల్ స్టాన్లీ వుడ్‌వార్డ్ తెలిపారు. ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టీసీ) తరఫున యూఎస్ న్యాయ శాఖ 2024లో టిక్‌టాక్‌పై దావా వేసింది. 13 ఏళ్లలోపు వయసున్న లక్షలాది మంది పిల్లలను తల్లిదండ్రుల అనుమతి లేకుండా ఖాతాలు తెరిచేందుకు అనుమతించిందని ఆరోపించింది. దీనివల్ల ఆ ఖాతాలను తొలగించమని అభ్యర్థించడం తల్లిదండ్రులకు కష్టతరంగా మారిందని న్యాయ శాఖ వాదించింది. గత కొన్నేళ్లుగా జాతీయ భద్రతా కారణాలతో టిక్‌టాక్ అమెరికాలో తీవ్రమైన నియంత్రణ సవాళ్లను ఎదుర్కొంది. అమెరికన్ వినియోగదారుల డేటాను చైనా ప్రభుత్వం దుర్వినియోగం చేయవచ్చని, చైనా కమ్యూనిస్ట్ పార్టీ ప్రచారానికి యాప్‌ను వాడుకోవచ్చని ఆందోళనలు వ్యక్తమయ్యాయి.



## ఆర్బీఐ ఫారెక్స్ స్వాప్‌తో 72.85 బిలియన్ డాలర్లు రాక

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రవేశపెట్టిన ప్రత్యేక డాలర్‌రూపాయి ఫారెక్స్ స్వాప్ సదుపాయం వల్ల ఈనెల 21వ తేదీనాటికి మొత్తం 72.85 బిలియన్ డాలర్ల విదేశీ కరెన్సీ నిధులు వచ్చినట్లు తేలింది. శనివారం ఆర్‌బీఐ విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. ఈ సదుపాయాన్ని ఆర్‌బీఐ గత జూన్8వ తేదీ ప్రారంభించింది. దేశంలోకి విదేశీ కరెన్సీ నిధుల రాకను పెంచేందుకు మూడు మార్గాలను ఇందులో చేర్చింది. అవి ఫారిన్ కరెన్సీ నాన్ రెసిడెంట్ (బ్యాంక్) లేదా ఎఫ్‌సిఎన్ఆర్ డిపాజిట్లు, ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్ ఈసీబీస్, ఓవర్సీస్ ఫారిన్ కరెన్సీ బారోయింగ్స్ వోఎఫ్‌సిబీ, ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్లదే సింహభాగం. మొత్తం విదేశీ కరెన్సీ ప్రవాహాల్లో ఎఫ్‌సిఎన్ఆర్‌బి డిపాజిట్లు 65.40 బిలియన్ డాలర్లతో సింహభాగాన్ని ఆక్రమించాయి. మొత్తం ప్రవాహాల్లో ఇవి దాదాపు 90 శాతంగా ఉన్నాయి. ఇక వోఎఫ్‌సిబి ద్వారా 4.86 బిలియన్ డాలర్లు, ఈసీబిలద్వారా 2.59 బిలియన్ డాలర్లు విదేశీ కరెన్సీ దేశంలోకి వచ్చినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఎఫ్‌సీఎన్ఆర్ విండోకు ఆగస్టు 31తో ముగింపు ఎఫ్‌సిఎన్ఆర్-బి డిపాజిట్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విండో ఆగస్టు 31, 2026తో ముగియనుంది. అయితే ఈసీబీలు, ఓఎఫ్‌సిబిలకు సంబంధించిన సదుపాయం ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు కొనసాగనుంది.

## 80వేల డాలర్లకు చేరువగా బిట్‌కాయిన్



**న్యూయార్కు, ఆగస్టు 22:** క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ భారీగా పుంజుకుంది. శనివారం ఉదయం 9.10 గంటలకు 78,588 డాలర్ల వద్ద ట్రేడైంది. గత 24 గంటల్లో గరిష్ఠంగా 4.8 శాతం పెరిగింది. గత వారం రోజుల్లో 24.5 శాతం లాభపడింది. 2023 మార్చి తర్వాత ఇదే అత్యంత బలమైన వారపు ర్యాలీగా నిలిచింది. అమెరికా ట్రెజరీ దీర్ఘకాలిక బాండ్ల బైబ్యాక్‌లను రెట్టింపు చేయనున్నట్లు ప్రకటించడం బిట్‌కాయిన్ జోరుకు ప్రధాన కారణాల్లో ఒకటిగా మార్కెట్ నిపుణుల అంచనా. ఈ ప్రకటనతో దీర్ఘకాలిక బాండ్ రాబడులు తగ్గాయి. మార్కెట్లలో రిస్క్ తీసుకునే ఆసక్తి పెరిగింది. బిట్‌కాయిన్ ధర పెరగడంతో పతనాన్ని అంచనా వేసి తీసుకున్న భారీ షార్ట్ పొజిషన్లు లిక్విడేట్ అయ్యాయి. దీంతో క్రిప్టో ధర మరింత వేగంగా పెరిగింది. మరోవైపు బంగారం ధర కూడా మే తర్వాత గరిష్ఠ స్థాయికి చేరింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిప్టో సంస్థల ప్రతినిధులతో సమావేశం కావడం కూడా మార్కెట్‌కు సానుకూల సంకేతంగా మారింది. అమెరికాలో నమోదైన స్పాట్ బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌ల్లోకి సంస్థాగత పెట్టుబడులు మళ్లీ పెరిగాయి. 13 ఈటీఎఫ్‌ల్లోకి ఈ వారం ఇప్పటివరకు బిలియన్ డాలర్లకు పైగా నిధులు వచ్చాయి. 2025 అక్టోబర్‌లో బిట్‌కాయిన్ దాదాపు 1.26 లక్షల డాలర్ల గరిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత భారీ పతనం నమోదైంది. 2026 జూన్ చివర్లో 58,642 డాలర్లకు పడిపోయింది. ప్రస్తుతం 80 వేల డాలర్లకు చేరువగా దూసుకెళుతోంది.

## వారానికి రూ.3.9 కోట్ల రాబడి నష్టం!

### రతన్‌టాటా ట్రస్ట్, ట్రస్టీల వివాదంపై మరో ఫిర్యాదు

**ముంబయి, ఆగస్టు 22:** టాటా సన్స్ వార్షిక సాధారణ సమావేశం కోరం లేక వాయిదా పడిన నేపథ్యంలో సర్ రతన్ టాటా ట్రస్ట్ ట్రస్టీలు తమ చట్టబద్ధ, విశ్వసనీయ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారా అనే అంశంపై మహారాష్ట్ర ఛారిటీ కమిషనర్‌కు ముంబైకి చెందిన అడ్వకేట్, సొలిసిటర్ కిరణ్ డోయిఫోడ్ ఫిర్యాదును అందచేసారు. ఫిర్యాదు ప్రకారం, టాటా సన్స్ బోర్డు సుమారు రూ.4,479 కోట్ల డివిడెండ్‌ను సిఫారసు చేసింది. ఇందులో దాదాపు రూ.2,900 కోట్లు టాటా ట్రస్టులకేచెందుతాయి. టాటా సన్స్‌లో టాటా ట్రస్టులకు కలిపి దాదాపు 66 శాతం వాటా ఉంది. రూ.2,900 కోట్ల మొత్తానికి ఏడాదికి 7 శాతం పెట్టుబడి రాబడి లభిస్తుందని అంచనా వేస్తే, ఒక్క రోజుకు సుమారు రూ.55.6 లక్షలు, వారానికి దాదాపు రూ.3.9 కోట్ల పెట్టుబడి ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని డోయిఫోడ్ పేర్కొన్నారు. 60 రోజుల జాప్యం జరిగితే సుమారు రూ.33.4 కోట్ల అవకాశ వ్యయం ఏర్పడవచ్చని ఫిర్యాదులో వివరించారు. ఈ నిధులు సాధారణంగా దాతృత్వ కార్యక్రమాలకు ఉపయోగించాల్సి నవని తెలిపారు. ఈ నిధులను వ్యక్తిగత ట్రస్టీలకు చెందిన ప్రైవేటు వాణిజ్య ఆస్తిగా పరిగణించరాదని, అవి ప్రజా ప్రయోజనాల కోసం నిర్వహిస్తున్న చారిటబుల్ సంస్థల వనరులని ఫిర్యాదు స్పష్టం చేసింది. ట్రస్టీలు ఆ నిధులకు సంరక్షకులుగా వ్యవహరించాల్సి ఉంటుందని, వ్యక్తిగత అభిప్రాయ భేదాలు లేదా అంతర్గత విభేదాల కారణంగా లబ్ధిదారులకు ఆర్థిక నష్టం కలగకుండా చూడాల్సి న బాధ్యత వారిపై ఉందని పేర్కొంది.



అలాగే సర్‌రతన్‌టాటా ట్రస్టీల మధ్య ఉన్న విభేదాలు, వ్యక్తిగత ప్రయోజనాలు లేదా ప్రయోజనాల సంఘర్షణలు ట్రస్ట్ సమావేశాలు కొనసాగకపోవడానికి కారణమయ్యాయా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ధార్మిక ట్రస్ట్ ట్రస్టీలు సంస్థ, లబ్ధిదారుల ప్రయోజనాలను చురుకుగా, బాధ్యతాయుతంగా పరిరక్షించాల్సి న బాధ్యత కలిగి ఉంటారని డోయిఫోడ్ పేర్కొన్నారు.



వాణిజ్యం

## టెస్లా సహా భద్రతా లోపాలతో 40 లక్షల కార్ల రీకాల్

**బీజింగ్, ఆగస్టు 22:** భద్రతా లోపాల కారణంగా టెస్లా సహా పలు చైనా కార్ల తయారీ సంస్థలు భారీ సంఖ్యలో వాహనాలను వెనక్కి పిలుస్తున్నాయి. ప్రధానంగా కార్ల డోర్ హ్యాండిల్స్‌కు సంబంధించిన సమస్యలే ఇందుకు కారణం. మొత్తంగా 40 లక్షలకు పైగా వాహనాలపై రీకాల్ ప్రభావం పడుతోంది. చైనా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఫర్ మార్కెట్ రెగ్యులేషన్ ప్రకారం టెస్లా చైనాలో తయారు చేసినవి, దిగుమతి చేసుకున్నవి కలిపి సుమారు 29.8 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలను రీకాల్ చేస్తోంది. ఇందులో మోడల్ 3, మోడల్ వై, మోడల్ ఎక్స్, మోడల్‌ఎస్ ఉన్నాయి. తీవ్రమైన ప్రమాదం జరిగి విద్యుత్ వ్యవస్థ పనిచేయకపోతే డోర్‌హ్యాండిల్స్ సరిగా స్పందించకపోవచ్చని చైనా నియంత్రణ సంస్థ తెలిపింది. దీంతో కారులో ఉన్నవారు త్వరగా బయటకు రావడం కష్టమవుతుందని పేర్కొంది. వచ్చే ఏడాది నుంచి కొత్త వాహనాల్లో ఇలాంటి హ్యాండిల్స్‌ను నిషేధించనున్నట్లు ఫిబ్రవరిలో ప్రకటించింది. టెస్లాతో పాటు షియోమీ 3.9 లక్షలకు పైగా వాహనాలను వెనక్కి పిలుస్తోంది. లీప్‌మోటార్ 3.7 లక్షలకు పైగా కార్లను రీకాల్ చేస్తోంది. గీలీ, ఎక్స్‌పెంగ్ సహా మరికొన్ని చైనా సంస్థలు కూడా వాహనాలను వెనక్కి పిలుస్తున్నాయి. రీకాల్ అనేది ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమ ఎదుగుదలలో సహజమైన దశ అని చైనా ప్యాసింజర్ కార్ అసోసియేషన్ అధిపతి కుయ్ డోంగ్‌షు పేర్కొన్నారు. డిజైన్ కంటే భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సి న అవసరం ఉందన్నారు.




## రిటైల్ క్రెడిట్‌లో పసిడి రుణాలే టాప్!

**ముంబయి, ఆగస్టు 22:** భారత్‌లో గోల్డ్ లోన్లు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న రిటైల్ రుణ విభాగంగా మారుతున్నాయని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జేపీ మోర్గాన్ పేర్కొంది. రానున్న ఐదేళ్లలో మొత్తం వ్యవస్థాగత రుణాల్లో గోల్డ్ లోన్ల వాటా ప్రస్తుత 5 శాతం నుంచి సుమారు 10 శాతానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. 2024లో ఈ వాటా కేవలం 2 శాతంగా ఉండేది. బంగారం ఇక కేవలం కుటుంబ వారసత్వ ఆభరణంగా కాకుండా అవసరమైనప్పుడు నగదుగా మార్చుకోగల ఆస్తిగా మారుతున్న నేపథ్యంలో గోల్డ్ లోన్లకు దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలు ఉన్నాయని జేపీ మోర్గాన్ తన నివేదిక ఇచ్చింది. తక్కువ వడ్డీతో రుణాలుగోల్డ్ లోన్లు భద్రత కలిగిన రిటైల్ రుణాలుగా ఉండటంతో పాటు బలమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయని జేపీ మోర్గాన్ తెలిపింది. ఈ విభాగం తదుపరి దశలో చక్రీయ పరిణామాలపై కాకుండా నిర్మాణాత్మక వృద్ధిపై ఆధారపడుతుందని పేర్కొంది. వ్యక్తిగత రుణాలు వంటి అరక్షిత రుణాలతో పోలిస్తే గోల్డ్ లోన్లపై వడ్డీ రేట్లు 3-6 శాతం పాయింట్లు తక్కువగా ఉండటం రుణగ్రహీతలకు ప్రయోజనం కలిగిస్తోందని తెలిపింది. అదే సమయంలో రుణదాతలకు తక్కువ రిస్క్‌తో కూడిన సెక్యూర్డ్ లోన్ బుక్‌ను పెంచుకునే అవకాశం లభిస్తోందని వివరించింది. దేశంలోని దిగువ 60 శాతం ఆదాయ వర్గాల కుటుంబాల వద్ద ఉన్న బంగారంలో ప్రస్తుతం కేవలం 11 శాతం మాత్రమే రుణాల కోసం తాకట్టు పెట్టినట్లు జేపీ మోర్గాన్ అంచనా వేసింది. ఇందులో ఎన్‌బీఎఫ్‌సీల ద్వారా తాకట్టు పెట్టిన బంగారం వాటా కేవలం 3 శాతం మాత్రమేనని తెలిపింది. దక్షిణ భారతదేశంలో దేశంలోని కుటుంబాల వద్ద ఉన్న బంగారంలో దాదాపు 40 శాతం ఉన్నప్పటికీ, ఈ ప్రాంతంలో గోల్డ్ లోన్ మార్కెట్ సంతృప్త స్థాయికి చేరిందన్న అభిప్రాయాన్ని జేపీ మోర్గాన్ తోసిపుచ్చింది. ఇతర ప్రాంతాలతో పోలిస్తే దక్షిణ భారతదేశంలోనూ గోల్డ్ లోన్ వినియోగం దాదాపు సమానంగానే ఉందని, అందువల్ల ఇంకా విస్తరణకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. పర్సనల్, చిన్న వ్యాపార రుణాలకు ప్రత్యామ్నాయంకుటుంబాలు, చిన్న వ్యాపారాలు వ్యక్తిగత రుణాలు, బిజినెస్ రుణాలకు బదులుగా గోల్డ్ లోన్లను ఎంచుకోవడం పెరుగుతోందని జేపీ మోర్గాన్ తెలిపింది. రిటైల్ క్రెడిట్ డిస్బర్స్‌మెంట్లలో గోల్డ్ లోన్ల వాటా 2023లో 18 శాతం నుంచి 2026లో 41 శాతానికి పెరిగింది. ఇదే సమయంలో అరక్షిత వ్యక్తిగత, చిన్న వ్యాపార రుణాల వాటా 55 శాతం నుంచి 41 శాతానికి తగ్గింది. తక్కువ వడ్డీ రేట్లు, పెరుగుతున్న ఆర్థిక అవగాహన ఈ మార్పుకు ప్రధాన కారణాలని బ్రోకరేజ్ తెలిపింది. విద్య, వైద్య అత్యవసరాలు, ప్రయాణాలు వంటి స్వల్పకాలిక అవసరాలకు కుటుంబాలు తమ వద్ద ఖాళీగా ఉన్న బంగారు ఆభరణాలను నగదుగా మార్చుకోవడానికి సిద్ధమవుతున్నాయని పేర్కొంది. చిన్న వ్యాపారాలు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు కూడా గోల్డ్ లోన్లను వినియోగిస్తున్నాయని తెలిపింది. ముఖ్యంగా తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్న సబ్ ప్రైమ్ రుణగ్రహీతల్లో ఈ మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తోందని జేపీ మోర్గాన్ పేర్కొంది. గోల్డ్ లోన్లలో మొండి బకాయిలు తక్కురిటైల్ క్రెడిట్ విభాగాల్లో గోల్డ్ లోన్లకు అత్యల్ప బ్యాడ్ లోన్ నిష్పత్తి ఉందని జేపీ మోర్గాన్ తెలిపింది. ఇది సుమారు 0.2 శాతంగా ఉండగా, గృహ, వాహన రుణాల్లో 0.5-0.6 శాతం, అరక్షిత రుణాల్లో 1 శాతానికి పైగా ఉంది. సాధారణంగా 55-65 శాతం లోన్‌టువాల్యూ వద్ద రుణాలు ఇవ్వడం వల్ల రుణదాతలకు తగిన భద్రత ఉంటుందని వివరించింది. 2026 ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ద్వారా బంగారం తాకట్టుపై రుణాలకు సంబంధించిన గరిష్ఠ విలువకు తగ్గరుణం ఎల్టీవీ పరిమితులను వివిధ స్థాయిల్లో పెంచడంతో పాటు, తాకట్టు బంగారం విలువ నిర్ధారణ విధానాన్ని కఠినతరం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14